REGD No. H 18

ఏడిప్రతి 0-25 పై.

2-9-66 శుక్రవారం

ఆంధ్రరాజకీయాలు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 35

అఖిలభారత 'మార్కెట్'లో ఆంధ్రరాజకీయాలు!

ఆంధ్రకాంగ్రెస్ చీలికలకు మూలం హైదరాబాదులో లేదు; ఢిల్లీలో!

మన రాష్ట్ర కాంగ్రెస్‌లోని ప్రస్తుత చీలికలకు నూర్జలకు మూలం హైదరాబాదులోకాక ఢిల్లీలోనే వుండని నాకు మొదటినుంచీ అనుమానం.

ఇటీవల ఢిల్లీనుంచి నమ్మకంగా వస్తున్న వార్తలు, అక్కడ అధికారం హస్తగతం కోసం తీవ్రంగా సంఘర్షణ జరుగుతున్నదని, సూచిస్తున్నాయి. ప్రధాన పత్రికా వ్యాఖ్యాతలు ఈ విషయమై వంతలు వంతలు ప్రస్తావిస్తున్నారుకూడా. కనుక ఇందులో రహస్యమేమీలేదు.

కొంతకాలంగా, ఇప్పటికికూడా మీదిదే దాలకనలు కారణమేమిటని, బ్రహ్మానంద రెడ్డిని అడిగినా, సంజీవరెడ్డిని అడిగినా, ఏమోతెలీదే అంటారు. అంతే, పి.సి.సి.ని సూకలను తనకు వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారని బ్రహ్మానందరెడ్డి ఆరోపించడం, ఈమంత్రులిద్దరి అనుచరుల్లో అనవసర వ్యవహరించి తానుకూడా నాయకాగుల్లో చేరిపోదామనుకునే బ్రహ్మానందరెడ్డి, ఇలా చీటికీమాటికి, ఒకరిని మాటలని, మళ్ళీ అని పించుకొనవలసిన అవసరంలేదు.

మా హైదరాబాదు వీలేఖరి

అసలు బ్రహ్మానందరెడ్డికీ, సంజీవరెడ్డికి రెండు సంవత్సరాలకితం నుంచే పడడం లేదని ఇప్పుడందరూ చెబుతున్నారు. అంతే లాల్ బహదూర్‌శాస్త్రి ప్రధాన మంత్రిగా నున్న రోజుల్లోనే ఈ విభేదాలు ప్రేళ్ళు నాటుకున్నాయన్నమాట. ఆరోజుల్లోకూడా ప్రధాన మంత్రికి కాంగ్రెస్ అధ్యక్షునికీ సంబంధాలు సంతృప్తికరంగాలేవు. దివరి రోజుల్లో అవి క్షీణించాయికూడా. పాకిస్తాన్‌తో యుద్ధానంతరం లాల్ బహదూర్ దేశాయకుడుగా ఇంకాస్థిరపడిపోయారు. మృత్యువాత పడకపోయినట్లయితే, అయన్నెదిరించడం ఎవరికీ శక్యమయ్యేదికాదు. ఆరోజుల్లోకూడా ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి, శాస్త్రికి నన్నిహితులవుతున్నారని, అయారని చెప్పేవారు. జాతీయ భాషపై జరిగిన వివాదంలో మిగతా దక్షిణాది రాష్ట్రాలకంటే విన్నమైన వైఖరిని బ్రహ్మానందరెడ్డి అవలంబించి ప్రధాన మంత్రికి రాజకీయంగా చాలా బలాన్ని చేకూర్చారు.

అప్పటికేసిండికేట్ (కామరాజ్, పాటిల్, అతుల్యఘోష్, విజువట్నాయక్, సంజీవ రెడ్డి, నిజలింగప్ప) రాజకీయంగా అవ తిష్టపాలు కాకొల్పింది.

లాల్ బహదూర్ నిర్యాణానంతరం, రాజకీయంగాను మానసికంగాను బలసంపన్నమైన మరొక నాయకుడుకాక, ఇందిరాగాంధీలాంటి ''జూనియర్''ను





ఆంధ్రరాజకీయాలు వీరి రాజకీయాలలో ముడివడి వున్నాయా?

గురుతర బాధ్యతగల ప్రధానమంత్రి పదవి నలంకరింపజేయడంలో కామరాజ్ ఉద్దేశం నున్నట్టమే. ఇందువల్ల 1967ఎన్నికలు జరిగిపోయేవరకు దేశనాయకత్వం ఎవరు వహించవలసిందీ నిర్ణయంకాకుండా వుండిపోతుంది. అతరువాత చూను తో వచ్చునని అయన భావించివుంటారు. అందుకే నానారకాలవారిని వర్గాలను చేరదీసి మొరార్జీకి వ్యతిరేకంగా ఇందిరా గాంధీని బలవరచేట్టు ఆయన చేశారు.

ఇది జరిగి పీడాదికూడా నిండకముందే, పరిస్థితి మారనారంభించింది. స్వతహాగా శ్రీమతి గాంధీ, స్వతంత్రాలోచన, దీమత కలిగినవ్యక్తి. ప్రభుత్వ విధానాల నిర్ణయంలో ఎవరినీ సంప్రదించకుండా తనే నిర్ణయాలు తీసుకొనడం, వగైరా లాంటి చర్యలేకాక, స్వంతంగా తనను బలవరచేవారిని చేరదీసి పార్లమెంటులోను ఇతర రాష్ట్రాల్లోను అలాంటివారిని ప్రోత్సహించి, కూడగట్టుకొనడంకూడా భవిష్యత్తు గూర్చి అమె ఆలోచనలెలా వున్నాయో సూచిస్తున్నాయి.

విజ్ఞుడు, అరిశేరిన రాజకీయవేత్తఅయిన బ్రహ్మానందరెడ్డిగారికీ విషయాలు తెలియకపోవు. ఇందిరాగాంధీకి, కామరాజ్‌కి నన్ని హితుడైన సంజీవరెడ్డివట్ల అశోకమెహతా, చవాణ్, సుబ్రహ్మణ్యంపట్ల నున్నటువంటి భావమే ఎలా వుంటుంది? అనుభవజ్ఞుడు, సూక్ష్మగ్రాహి అయిన కామరాజ్‌గారికి కూడా అంధ్రముఖ్యమంత్రి పదవి, ప్రాముఖ్యత తెలియనిదికాదు- ముఖ్యంగా అఖిలభారత రాజకీయపు చదరంగంలో. కనుకనే సంజీవరెడ్డిని సంజీవయ్యతోకలిసి పొమ్మని సలహానిచ్చారు. వి. సి. సుబ్బారెడ్డి తనగోడు చెప్పుకొనడానికి ఎన్నిసార్లు వచ్చినా, సంజీవరెడ్డి సంజీవయ్యను నన్ని హితం చేయమని, పికంచేయమని సలహానిచ్చారు. దీనితో బ్రహ్మానందరెడ్డి స్వరాష్ట్రంలో బలంగా తిష్టవేసి కూర్చొనడానికి పిలుంచదని ఆయన భావించినా ఆశ్చర్యముండదు.

రాజీ చేసుకోవాలని సంజీవరెడ్డిగారు, తా నన్ననర్థాలకు అతితుడైన నాయకుడై నట్టు హితోపదేశం చేయడం, రాజీచేసుకొనడం మంచిది కాదా అని కామరాజ్ ముఖ్యమంత్రికి సలహాయివ్వడంలోనున్న గూడార్థం అవగాహనం కాకపోదు.

పిమైనానేశే తన బలాధిక్యతను ప్రద

—కొరవ 7 వ పేజీలో

ఈరోజు విశేషాలు

రాజు రాజీనామా- జె.వి.సభ్యత్వం రద్దయ్యే ప్రశ్నే లేదు!



2 తేది ఉదయం మా హైదరాబాదు విలేఖరినుండి తెలిసిన విశేషాలివి-

- రోడ్డు రవాణాసంస్థ చేర్మెన్ పదవికి శ్రీ వి. వి. రాజుగారిచ్చిన రాజీనామా ఆమోదించబడినట్లు 1 తేది ప్రభుత్వం ప్రకటించింది. రాజుగారు జూలైలోనే రాజీనామాపత్రం సమర్పించారని, అది ఇప్పుడు ఆమోదించబడిందని అ వర్గాలనుండి తెలుస్తున్నది. రాజుగారి పి. సి. సి. సభ్యత్వానికి ఆర్. బి. సి. చేర్మెన్‌పదవి అటంకమనుకుంటే, అది ఇప్పుడు తొలగిపోతుందని అ వర్గంవారి భావంగా వుండవచ్చు.
- జె. వి. నరసింగరావుగారు ఎక్స్ అఫిషియో సభ్యుడు. అంటే ఎన్నికైన సభ్యుడుకాదు; ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగావున్నె కారణంగా వారు పిసిసి సభ్యులవుతారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ నీలం సంజీవరెడ్డి గారలుకూడా ఎక్స్ అఫిషియో సభ్యులే. అందువల్ల జె. వి. పి.సి.సి. సభ్యత్వం రద్దయ్యేప్రశ్నే లేదని తెలుస్తున్నది.
- ఎలక్షన్ కమిటీ సభ్యురాలైన శ్రీమతి వి. రుక్మిణమ్మ కోవ్వు చేసుకోబడిన సభ్యురాలని, అందువల్ల ఎలక్షన్ కమిటీ సభ్యత్వానికి అమెకు అర్హత లేదని అధికార వర్గంవారి ఆక్షేపణ. అమె అనంతపురం నుండి ఎన్నికైనదని, రికార్డుకూడా వున్నదని నయోధ్య వర్గం వారంటున్నట్లు తెలుస్తున్నది. అదెట్లాసాధ్యం?
- వి. వి. రాజు, డాక్టరు చెన్నారెడ్డి, సిద్దారెడ్డిగారలు నిన్నఢిల్లీకిపోయారు. ఏ. సి. సుబ్బారెడ్డిగారు ఈరోజు పోతున్నారు. తిమ్మా రెడ్డి గారు ఢిల్లీలోనే వున్నారు.
- సంజీవరెడ్డిగారు ఈరోజు హైదరాబాదు రావడంలేదు. పార్లమెంటు పని ఒత్తిడివల్ల రావడం మానుకున్నారట. అందువల్లనే ఏ. సి. ఈరోజు పోతున్నారు.
- ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారుమాత్రం ఢిల్లీపోవడంలేదు. 3 తేది కామరాజ్‌గారు ఢిల్లీకివచ్చి, తాను పోవలసిన అవసరం కలిగితే అప్పుడు పోవచ్చు ముఖ్యమంత్రి.
- ఎలక్షన్ కమిటీఎన్నికను ఎన్నికలం ఎంపికను సమావేశానికి ముందే జరి

—కొరవ 12 వ పేజీలో



విచిత్రమైన సంగతి:

అన్నిటిధరలూ పెరిగిపోతుంటే - మాధర తగ్గిపోయింది!

ఇదివరకు మా కాల్‌గ్యాస్ రూ. 20-49.

ఇప్పుడు CALGAS రూ. 18-49

నిజంగా విచిత్రమైన సంగతికదా? వ్యతి ఒక్కరూ ధరలు పెంచుతుంటే మేము పెద్దమనసు చేసికొని, మీ వంటఖర్చులు తగ్గించ మనినామంపే, మీ రందరు మమ్ముల అభినందించగలరని ఆశించుచున్నాము.

రెడ్డి & రెడ్డి

(కాల్‌గ్యాస్ ఏజంట్లు)

ట్రంకురోడ్డు (ఫోన్ : 264) నెల్లూరు

చంద్రభవన్
నెల్లూరు

31 సం॥ములుగా నెల్లూరులో అందరి మన్నన పొందుతూ యున్న నిలకడగల కాఫీ భోజన హోటల్

WANTED TYPIST

Wanted a qualified Typist- apply immediately to

VENKATESWARA INDUSTRIES INDUSTRIAL ESTATE
NELLORE.

In the Court of Subordinate Judge, Adoni.

O. S. No. 8 of 1966.

The State Trading Corporation of India Ltd., Madras —Plaintiff.

The Adoni Ginning Factory & Oil Mills by T. G. Vasant Gupta —Defendant.

Notice to Defendant.

Please take notice that the plaintiff has filed the suit for the recovery of Rs. 4,45,959 from you and the samo is posted to 10-9-66 for your appearance. If you do not appear on that day at 11 A. M. the suit will be disposed of ex-parte.

—M. Gurnswmi Iyer,
Advocate for Plantiff.

నందలూరు డి॥ ము॥ కోర్టులో

Madras: Sc. No. 1910 of 65.

E. P. No. 143 of 66.

యస్. మునెమ్మాళ్, సాకిన్, నె. 39 రు, మైలప్ప గ్రామణివీధి - అయినవరం, మదరాసు-23 .... —వాది.

బుద్ది సుబ్బరామిరెడ్డి, సాకిన్, అనంతరాజు పేట మజరా, తంబళ్ళవారిపల్లె, రాజంపేట తాలూకా —ప్రతివాది.

యీ నెంబరులో వాది ప్రతివాది తా॥ స్థావరాస్తి ఈ కోర్టుయెదుట యాలమునకు తేబడి సదరు యాలం 3-10-66 తేదిన పై కోర్టుయెదుట జరుగును.

షె. డ్యూలు:-

కడప డిస్ట్రిక్టు పుల్లంపేట సబు డి॥ లో చేరిన గంగరాజపురంపొలంలోని ప్రతివాది తా॥ జమీనులకు నెంబరువారి వివరం:-

(1) ఇనాం పుంజ డి. నె. 53 (2) రు ఎ. య 0-34 ట్లు, తరం రు 0-37 పై. ఇందులో పుల్సునిమ్మవగైరాచెట్లతోనహా

(2) డిటో డి. నె. 53 (3) రు ఎ. 0-85 సెంట్లు, తరం రు. 0-89 ట్లు. ఇందులో పులుసునిమ్మ వగైరా చెట్లతోనహా.

(3) డిటో డి. నె. 53 (5) రు ఎ. 0-98 సెంట్లులో పైకి యు 0-50 ట్లు, తరం రు. 0-55 పైసలు.

ఈ 3 అయిటములకు డి నె. 53 (7)లోని రాతికట్టుం గుండుకొత్తబావిలో, బావిలో కాల్వలలో ½ భాగం రాశిహక్కు. ఇందుకు చెక్కుబందీలు - అస్తివెలలు పై కోర్టులో చూచుకోవచ్చును. ఈ అస్తి ఈ కోర్టుఫైల్ O. S. నె. 35/66 లోని ఆయకం డిక్రీ మొత్తం రూ. 3230-05 లకు లోబడి యాలం వేయవలయును.

—యం. రాఘవరెడ్డి. అడ్వకేటు.

★ జమీన్‌రైతు ★

శ్రీ పరాభవ నిజ శ్రావణ బహుళ విదియ ★ శుక్రవారం 2-9-1966

బొంబయి రాజీనామాలు

బొంబయి నగరంనుండి ఎన్నికైన 21 మంది కాంగ్రెస్ శాసన సభ్యులలో 18 మంది – ఇరువురు మంత్రులతోనహా – రాజీనామా యివ్వడం దేశంలో కొంత సంచలనాన్నే కల్గించింది.

వీరి రాజీనామా మామూలు వర్గ, వ్యక్తిగత విభేదాలతోనో, మరే కారణంతోనో జరగలేదు; అగస్టు 24, 25 తేదులలో ప్రతిపక్షాలునిర్వహించిన 'బంద్'ల సందర్భంగా శాంతి భద్రతల రక్షణలో ప్రభుత్వం పూర్తిగావిఫలమైందని, దానికి నిరసనగా తాము రాజీనామా ఇస్తున్నామని వీరు ప్రకటించారు. రాజీనామా ఇచ్చిన వారిలో బొంబాయినగర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒకరు కావడం, ఈరాజీనామాలను ఆ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘమే కాకుండ, కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ బహిరంగంగా సమర్థించడం- దీనికి దేశవ్యాప్తమైన ప్రాధాన్యతను కల్గించింది.

మైసూర్-మహారాష్ట్ర సరిహద్దు వివాదానికి సంబంధించి శాసనసభ ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని అమలుజరపనందుకు 24 తేది సెక్రెటేరియట్ దిగ్బంధనానికి; అధికధరలకు నిరసనగా 25 తేది సామూహిక సమ్మెకు ప్రతిపక్షంవారు పూనుకున్నారు. ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభింపజేసినందువల్ల సరిహద్దు సమస్య ముందుగా పరిష్కారమయ్యేదేమీలేదు. హైకోర్టులు, తదితర కోర్టులను సైతం పనిచేయకుండా చేసినందువల్ల సరిహద్దు విషయంలో ప్రత్యేకంగాజరిగే న్యాయమేమీలేదు. ఆ విషయంలో ఉభయ రాష్ట్రప్రభుత్వాలమధ్య సంప్రదింపులు జరుగుతున్నవి, చర్చలు సాగుతున్నవి; ఈరోజు కాకుంటే రేపు పరిష్కారం సాధ్యం కాకుండాపోదు. అలాంటప్పుడు ఈ సెక్రెటేరియట్ దిగ్బంధనోద్యమంఎందుకు? దౌర్జన్యంతో ఆఫీసులకు పోయేవారిని అడ్డగించడమెందుకు? అధికధరల సమస్యపై ఇదివరకొక 'బంద్' జరిగింది. నగరంలో అరాజకం పాలనజేసింది. ఇంతలో మళ్లీ ఇంకొక 'బంద్' ఎందుకు? ఈకారణాలు కేవలం సాకులుమాత్రమే; పరిపాలనను స్తంభింపజేసి, కాంగ్రెస్‌ను అప్రతిష్ఠపాలు గావించి, రేపటి ఎన్నికలలో ఆ లాభాన్ని పొందాలనేది ప్రతిపక్షాల అంతరంగిక దురుద్దేశ్యం. దీనికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా పోలీస్‌శాఖ, పూర్తిగా సహకరించాయనేది రాజీనామా యిచ్చినవారి ఆరోపణ.

ఈ ఆరోపణవిషయంలో అభిప్రాయభేదాలున్నాయి. ఇందులో ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్‌వాదుల ముఠా రాజకీయాలుకూడా చోటుచేసుకున్నట్లున్నాయి. ముఖ్యమంత్రి, మహారాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీ, మహారాష్ట్ర పార్లమెంటుసభ్యులు ఈ వుద్యమాల సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శించిన సహనాన్ని, దాకచక్యాన్ని ప్రశంసిస్తున్నారు; రాజీనామాచేసినవారివైఖరిని నిరసిస్తున్నారు. రాజీనామాయిచ్చినవారిచర్యను సమర్థించేవారు కాంగ్రెస్‌లోనేకాక, ఇతరత్రా కూడా లేకపోలేదు. ఆరాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య వ్యాపార సంఘాలవారు చేసిన ప్రకటనసుబట్టి ఆ రెండురోజుల్లో సమ్మెలో, బంద్‌లో పాల్గొనడం ఇష్టంలేని అత్యధికసంఖ్యాకులకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించలేకపోయిందని ఆరోపిస్తున్నారు. స్వతంత్ర పార్టీవారుకూడా రాజీనామాలు సమంజసమేనంటున్నారు.

ఎవ్వరు ఎక్కడ సమ్మె జరిగినా, హర్తాళ్ళు జరిగినా, బంద్‌లు జరిగినా వాటిలో పాల్గొనేవారు, వాటిపట్ల సానుభూతి చూపేవారు చాల తక్కువ. వారి దౌర్జన్యచర్యలకు, హింసాచర్యలకు భయపడి తమ నిజోద్దేశ్యాలకు, అభీష్టాలకు, ఆత్మాభిమానాలకు విరుద్ధంగా అందులో భాగస్వాములయ్యేవారి సంఖ్యే అత్యధికంగా వుంటుంది. కొద్దిమంది దౌర్జన్యవాదుల కొసం, ఎక్కువమంది నోరు మెదపలేని దౌర్భాగ్యస్థితి కలుగుతున్నది. అల్పసంఖ్యాకుల నిర్బంధ దౌర్జన్య చర్యలకు ప్రజాస్వామ్యం నిరుపయోగమైపోతున్నది. ఇలాంటి సందర్భాలలో ప్రభుత్వాలు నిస్సహాయమవుతున్నవి. కఠినంగా వ్యవహరిస్తే పరిస్థితి విషమరూపం పొందుతున్నది; సౌమ్యంగా వుంటే అది బలహీనత క్రింద జమకట్టబడుతున్నది. ఈ సమస్య ఒక్క రాష్ట్రానిది కాదు; అన్ని రాష్ట్రాలలో ఈవిధంగానేవున్నది. అందువల్ల ఈవిషయంలో ఒక్క మహారాష్ట్ర మంత్రివర్గాన్ని నిందించడం వుచితం కాదేమోనని మా అభిప్రాయం.

శాంతి భద్రతల రక్షణకు మహారాష్ట్ర హోం మంత్రి చేయతగినంత చేయలేదనే అభిప్రాయం రాజీనామా యిచ్చినవారిలో కలిగివుండవచ్చు. హోంమంత్రి ప్రతిపక్షీయులపట్ల వుద్దేశ్యపూర్వకంగా సానుభూతి వైఖరిని అవలంబించాడనే అనుమానం వీరిలో ఏర్పడి వుండవచ్చు. రాబోవు ఎన్నికలలో తమను బలహీనపరచుటకు హోంమంత్రి వైఖరి దోహదమివ్వగలదనే అపోహ వీరిలో కలిగివుండవచ్చు. తమ అసంతృప్తిని, ఆందోళనను వ్యక్తం చేయుటకు వీరు అనుసరించవలసినమార్గం యిది కాదు. సమష్టిబాధ్యతతో వ్యవహరించవలసిన తాము తీసుకోవలసినవైఖరి యిదికాదు. ప్రదేశ్ కాంగ్రెస్‌లో చర్చకు తీసుకరావచ్చు; పార్టీలో ప్రస్తావించవచ్చు; ముఖ్యమంత్రికి చెప్పవచ్చు; హైకమాండుకు నివేదించుకోవచ్చు. ఈ మార్గాలేమీ అనుసరించకుండా, రాజీనామాలివ్వడం; అది పార్టీనాయకునికి, ముఖ్యమంత్రికి చేరకముందే పత్రికలకు చెప్పడం వుచితమూ కాదు, సమర్థనీయమూకాదు. వీరి ఈ తొందరపాటువల్ల వీరి రాజీనామాలకుకారణం శాంతి భద్రతలరక్షణలో ప్రభుత్వ విఫలత కాదని; ఆ అవకాశాన్ని తమ ముఠా రాజకీయాలకు వినియోగించుకోవడమే వీరి వుద్దేశ్యమనే అభిప్రాయం ప్రజలలో ఏర్పడుతున్నది. ఈ విధంగా అయితే ఏ మంత్రివర్గమూ సమష్టి బాధ్యతతో పనిచేయలేదు; ఏ ముఖ్యమంత్రీ సమర్థంగా పరిపాలన నిర్వహించలేడు. ఇలాంటి తిరుగుబాటుతత్వాలను, అల్లరిస్వభావాలను ప్రోత్సహించడం ప్రమాదకరం.

అయితే ఈ రాజీనామాలు వుత్పన్నం చేస్తున్న సమస్య చాలా ముఖ్యమైనది. కొద్దిమంది అహంయిత్వాలకు, అత్యాచారలకు అధికసంఖ్యాకులు దాసోహం అనవలసిందేనా? దేశం, జాతి కష్టనష్టాలకు గురికావలసిందేనా? పదుగురిమాట పాటిగావలసిన ప్రజాస్వామ్యంలో కొద్దిమంది నిరంకుశత్వం చెల్లవలసిందేనా? శోచనీయమైన ఈపరిస్థితినుండి దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుటకు మార్గం లేదా? కాంగ్రెస్ కార్యవర్గంగాని, కేంద్ర ప్రభుత్వంగాని బొంబయి రాజీనామాల కంటేముందు పరిశీలించవలసిన ముఖ్యమైనసమస్యయిదిఅనిమనవిజేస్తున్నాము.

—

ఈ వారం విశేషాలు



23750 కోట్ల మంత్రి
శ్రీ అశోకమహత

రక్షణమంత్రి "పులి, పులి" అని ప్రజలను మభ్యపరుస్తున్నాడని రాజాజీగారు శలవిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వంమీద గుడ్డిద్వేషంతో రాజాజీవంటి వారికి కళ్లు మూసుకొనిపోతే పోవచ్చుగాని, నల్లద్దాలు లేనివారైనా సత్యాన్ని ఎట్లాచూడలేకుండా పోతారు?

ఈ వారంలో కొందరు పత్రికా విలేఖరులు పంజాబు-పాకిస్థాన్ సరిహద్దువెంట పర్యటించి వెల్లడించిన విషయాలనుబట్టి ఇండియా-పాకిస్థాన్ యుద్ధం ప్రథమ వార్షికోత్సవానికి మళ్ళీ యుద్ధం తప్పకపోవచ్చునని పిస్తున్నది. పాకిస్థాన్ చేస్తున్న విపుల సమరసన్నాహాలుఅంతతీవ్రంగావున్నాయి.

తాష్కెంట్ ఒడంబడికతో మనమేమో అస్త్రసన్యాసంచేసి, చెప్పినమాట ప్రకారం పదిమైళ్ళు యివతలకొచ్చి కూర్చున్నాము కాని; పాకిస్థాన్‌మాత్రం ఆ ఒడంబడికను గంగలోకలిపి, రక్షణశ్రేణిని బలంగా నిర్మించుకుంటూ, యుద్ధప్రయత్నంలోనిమగ్నమైవుంది. విలేఖరులు సరిహద్దు గ్రామ ప్రజల కథనాలు వినడమేకాదు, స్వంత చెవులతో పాకిస్థాన్ విమాన, ట్యాంకు దళాల సన్నాహధ్వనులనుకూడావిన్నారు. గతపర్యాయంఅనుభవంతో ఈసారి పాకిస్థాన్ గట్టి ఏర్పాట్లు చేసుకుంటున్నదట.

పాకిస్థాన్‌వారి ఈ యుద్ధప్రయత్నం చూచి సేద్యపు పనులకు కూలీలెవ్వరూ రావడంలేదట; సరిహద్దు వెంబడివున్న మన పంటపొలాలు బీడుపెట్టుకోవలసి వస్తున్నదట. సరిహద్దు పట్టణాలలో, గ్రామాలలో వున్న స్త్రీలు, పిల్లలు ఖాళీచేసి దూరప్రదేశాలకు వెళ్ళిపోవడం జరిగిందట. పురుషులుమాత్రం ఇళ్లు కనిపెట్టుకొని వున్నారు. భారతసైన్యం తమరక్షణకు వెంటనే తరలిరావాలని వారు కోరుతున్నారట.

పరిస్థితి ఈవిధంగా వుంటే రాజాజీ వంటి వయోవృద్ధుల వృద్ధులు పరిహాసంగా చూడడం, ప్రజలను పెడమార్గాన పెట్ట ప్రయత్నించడం వుచితంకాదు. ఈసారి యుద్ధమంటూ తటస్థిస్తే అది ఒక్కరితో కాదు, ఒక్క రంగంలోమాత్రం కాదు; ఇద్దరితో రెండురంగాలలో వుండబోతుందనేది ధృవపడుతున్నది. అయితే మనం అధైర్యం చెందవలసిన అవసరంమాత్రం లేదు.

' ' '

23,750 కోట్ల రూపాయల నాల్గవ ప్రణాళిక ముసాయిదాను ప్రణాళికా మంత్రి శ్రీ అశోక మెహతా 29తేది పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

ఇందులో ఆంధ్ర ప్రణాళిక మొత్తం 775 కోట్లట. రాష్ట్రప్రభుత్వం సమకూర్చుకోవలసిన నిధులలోకి 20 కోట్ల మేరకు కొత్త పన్నులు విధించబడతాయని ఆర్థిక మంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారు హెచ్చరిస్తున్నారు. అంటే సంవత్సరానికి 5 కోట్లు రాష్ట్రప్రజలు అదనంగా భరించవలసి వుంటుందన్నమాట. ముందున్నది ముసళ్ల పండుగ!

' ' '

పార్లమెంటులో నిత్యం ఏదొ ఒక హక్కుల తీర్మానం చర్చకు రావలసినదే వున్నది. లేకుంటే స్వారస్యంలేదు. అది వారిహక్కు!

తెవాలిలో సమావేశమైన అతివాద కమ్యూనిస్టులు విధ్వంసక చర్యలకు ఒక పథకాన్ని వేసుకున్నారని, ఈవిషయం హోంమంత్రిత్వశాఖనుండి తమకు తెలిసిందని ఢిల్లీనుండి వెలువడే దినపత్రిక 'స్టేట్స్‌మన్' ప్రకటించిందట దానిమీద హోంమంత్రి నందామీద, ఆపత్రికమీద హక్కుల తీర్మానాలొచ్చాయి. నందాగారు మాత్రం ఆవర్తమానం తామివ్వలేదనిచెప్పి తప్పించుకున్నారు. నందాగారు అబద్ధం చెప్తున్నారని మళ్ళీవ్రాసిన ఆపత్రికమీద మాత్రం హక్కులతీర్మానం పరిశీలనకు ఆ కమిటీకి పంపబడింది.

రాజకీయనాయకులు తప్పించుకునేంత సులభంగా పత్రికలు తప్పించుకోలేవుగదా!

' ' '

గుట్టుచప్పుడుగా వుంటుండిన కాశ్మీర్ గవర్నర్ శ్రీ కరణ్‌సింగ్ రచ్చకెక్కాడు. కాశ్మీర్‌లోని జమ్మూభాగాన్ని హిమాచల్ ప్రదేశ్‌లో కలిపివేస్తే పోతుందని కరణ్‌సింగ్ ఒక విదేశీ పత్రికాప్రతినిధికి చెప్పాడట. అంటే కాశ్మీర్ విభాగాన్ని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేయాలనేది వారిఅభిప్రాయం. ఈకాశ్మీర్ విభజన సమస్య చాలామంది ఆలోచనలలో చాలాకాలం నుండివుంటున్నదే. కాని ప్రభుత్వప్రతినిధి అయిన ఒక గవర్నరు ఈవిధంగా వెలిబుచ్చడం తప్పేకాదు, తప్పున్నరకూడా! అందువల్లే పార్లమెంటులో సభ్యులు కరణ్‌సింగు 'అధిక్రపసంగాన్ని' దుమ్ముదులిపి వదిలారు.

చెప్పతగనిది చెప్పేసిన తర్వాత చెంపలేసుకుంటేమాత్రం లాభమేముంది?

' ' '

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్ అటు రాజకీయాలూవదలడు, ఇటు వ్యాపారాన్ని మానుకోడు. పట్నాయక్ ఒక పెద్ద రాజకీయవ్యాపారి అయిపొయ్యాడు!

పట్నాయక్ పేరు పార్లమెంటుసభ్యులకు రామస్మరణఅయింది! ఈవారంలోకూడా రాజ్యసభలో ఒక ప్రస్తావన. రూర్కేలా ఉక్కు ఫ్యాక్టరీవాళ్ళు టెండర్లు గిండర్లు పిలవకుండా ఇనుపరాయి సరఫరా కాంట్రాక్టు పట్నాయక్ కంపెనీకి యిచ్చివేశారట. ఇదేమిఅక్రమంఅంటే, అక్రమమేమి అని మంత్రి ఒప్పుకున్నాడు. దానికి తప్పు దణ్ణంతో సరి అన్నారుగదా!

పట్నాయక్‌కు ఇటు రాజకీయాలో, అటు వ్యాపారమో ఏదో ఒకటి తేల్చుకోవలసిందిగా కాంగ్రెస్‌కార్యవర్గం నోటీసు ఎందుకు ఇవ్వకూడదా?

' ' '

మనప్రభుత్వం రూపాయివిలువనేకాదు, నోట్ల సైజునుకూడా తగ్గించివేస్తున్నది!

నోట్లకాగితాన్ని దిగుమతిచేసుకోడంలో విదేశీమారకద్రవ్యాన్ని పొదుపుచేసేటానికి 100, 10, 5 రూపాయలనోట్లను కొత్త చిన్నవి చేస్తుందట. రూపాయికాగితాలు చిన్నవైపోయి చాలరోజులైంది!

' ' '

పార్లమెంటు, రాజ్యసభ ప్రస్తుత సమావేశాలు వచ్చేనగా 7, 9 తేదీలవరకు జరుగుతాయి.

— —

లోకసంచారి

జపాన్-

దాని ఆకారమెంత? విస్తీర్ణమెంత? జనాభా ఎంత? కాని దాని ప్రభావమెంతో చూడండి!

అలీనవిధానంలో మనకు రావలసిన మహోన్నతస్థితి జపాన్‌కుదక్కింది!

Be wicked but be strong- అన్నాడు స్వామి వివేకానంద. అంటే? "దుర్మార్గుడవైనా పరవాలేదు, బలవంతుడివి కావలెను."

బలవంతుడైనవాడు దుర్మార్గాన్ని విసర్జించి, తనకూ లోకానికీ శ్రేయంకలిగేటట్లు ప్రవర్తించగలడు. బలహీనుడైన సజ్జనుడు బలవంతుల ఒత్తిడికి తాళజాలడు.

ఈ ప్రబోధాన్ని జపాన్ స్వీకరించి, వర్ధిల్లినది. బలం సంపాదించింది; దుర్మార్గ వర్తనలో పేరుమోసింది; అధఃపాతాళానికి పోయింది; మళ్ళీ తలయెత్తింది; యివ్వాడు తన పొరుగునవున్న రెండగ్రరాజ్యాలతో, ఖండాంతరమందుగల మాజీ విజేతతో సమానస్కంధంగా వ్యవహరిస్తున్నది.

జపాన్ ఆకారమెంత? విస్తీర్ణమెంత? దాని జనాభాఎంత? కాని దాని ప్రభావమెంతో గమనించండి.

1905-6 ప్రాంతాలలో ఆనాటి 'రష్యా భల్లూకాన్ని' పోర్ట్ ఆర్థర్ లో దెబ్బతీసి, ప్రాగ్దిశా జ్యోతియై వెల్గి, మన 'వందేమాతరం' ఉద్యమానికి ప్రోత్సాహాన్ని కల్పించింది జపాన్.

ఈనాడు మళ్ళీ రాజనీతిలో మనకు ఆదర్శప్రాయంగా వుంటున్నది. శ్రద్ధతో దాని పోకడను మనం గమనించవలెను.

యుద్ధానంతరం అమెరికా రక్షణను సంపూర్ణంగా పొంది, వ్యాపారంలో-పరిశ్రమలో అమెరికా భాగస్వామియై, భాగ్యవంతమైనది. అమెరికా జపాన్ అండన యెందుకు నిల్చింది? తనకోసం నిల్చింది. అటు రష్యా, ఇటు చైనా కలిసి జపాన్ సీమను కబళించివేస్తే ఇక ఆప్రాంతంలో తనకు దిక్కెవరు? అందువలన అమెరికా అటంబాంబు విసిరి ఆ సీమను పాదాక్రాంతం చేసుకొని పెర్ల్‌హార్బర్ పగతీర్చుకున్న తర్వాత, జనరల్ మెకార్థర్ హయాంలో కారుణ్యంతో ఆ సీమను అన్ని విధాలా పైకిలేవదీసింది. మార్షల్ ప్లాన్‌లో పుంజుకున్న పశ్చిమ యూరప్‌వలె మెకార్థర్ ప్లాన్‌లో జపాన్ శక్తివంతమైనది. విజేతల పెత్తనం తొలగిన తరువాత, శక్తి సరివచే భాగ్యాన్ని పొందినది.

అంతట, దీని పరిస్థితి అర్థంచేసుకుని, అమెరికా తొత్తు అని కాలాలు మిరియాలు నూరడం మానుకుని, చైనా వ్యాపారం సాగించి, రాజకీయంగాకూడా దీనితో వైరుధ్యం మానుకున్నది.

చైనా అటంబాంబుల ప్రేలుడుదాకా వచ్చేసరికి, తన అత్యంత వైరుధ్యాన్నివీడి, జపాన్ కొత్తఎత్తు ఎత్తవలెనని ఆలోచించే సరికి, చైనా-రష్యాలవైరం కలిసివచ్చింది. రష్యా జపాన్-అమెరికాల రక్షణనందిని విస్మరించింది; స్నేహపాత్రమై, జపాన్ విశ్వాసపాత్రం కావడానికి ప్రయత్నిస్తున్నది. జపాన్ రొట్టెవిరిగి నేతిలోపడింది.

రష్యాలో సైబీరియా ప్రాంతం వృద్ధిలోకివచ్చే సందర్భంలో ఆస్ట్రేలియా-రష్యాల పరస్పర వాణిజ్యం, అవిరోధం పెరుగుతున్నవైనం పాఠకులెరుగుదురు.

ఆ ప్రాంతపు అభివృద్ధిలో జాపాన్ Collaboration కలిసిరాకడను రష్యా కాంక్షించి, జపాన్ సమ్మతించగా, అందుకు తగినచర్యలు ఆరంభమైనవి.

మనమీద ఒత్తిడి చేసినట్లు వియత్నాం విషయంలో జపాన్‌మీద ఒత్తిడి చేయడం లేదు. జపాన్‌దారి ఆ విషయంలో వేరైనా, ఆ ప్రసక్తి లేకుండా, జపాన్‌తో స్నేహపూర్వకంగా వ్యవహరించడానికి రష్యా పూనుకున్నది.

సఖలిన్ దీవులను తిరిగి యివ్వలేదనే

—కొరవ 12వ పేజీలో

పాలెం.. పాలెం...

ఠేకభ్రమ్మరి

జయప్రకాష్ - అబ్దుల్లా చర్చలు ప్రభుత్వ తికమక సమాధానాలు

మన రాజకీయాలు ఎంత విచిత్రంగా వున్నాయోచూడండి. అసమర్థులు పరిపాలనకు తగుదురా? అనేవరకు ఇట్లా చేస్తూనేవుంటారా?

జయప్రకాశ్‌నారాయణ సామాన్యుడు గాడు. షేక్‌అబ్దుల్లా అష్టావక్రమహాముని మాదిరివంటివాళ్ళగా, విశ్రాంతికల్పించవలసి వచ్చింది. వీరిరువురికీ పోలికలేదు. జ. అకుంఠితమైన దేశభక్తిగలవాడు. షే. అహంకారి, అధికారదాహంగల రాజ్యకాంక్షి. జ. శాంతివిద్యావద్దినవాడు. షే. తాంత్రికచక్రవర్తి. ఐనప్పటికీ ఉభయులకూ ఎట్లనో ఎందుకో మనసులుకలిసినవి.

వీరిలో ఒకరికి ప్రస్తుతం కాశ్మీర్ విషయంలో అభిప్రాయంమారిందని ప్రభువులకుతెలిసింది. ఏమిటామార్పు? పూర్వం జ. అభిప్రాయంలో స్వతంత్రకాశ్మీర్‌వాదం ఎన్నికలలో నెగ్గితే, అబ్దుల్లా దానికి సారధియై, పాక్-భారత రాజ్యాలకు వంతెన వేసేటట్లుండెను. ఇప్పుడా అభిప్రాయం వారికిలేదు. పాక్ దురాక్రమణ వలన, స్వతంత్రకాశ్మీర్‌వాదం చెల్లదనీ, కాశ్మీర్ భారతరాజ్యంలో భాగమైపోయిందిగనక దానిని ఎంతమాత్రం ప్రశ్నించరాదనీ జ. ప్రకటించాడు. ఇది ప్రభువులకెరుక.

ఆ అభిప్రాయానికి షేక్‌సాహెబును త్రిప్పగల్గితే మంచిదనే వుద్దేశ్యంతో ప్రభువులు జ. గారిని కొడైకెనాల్ పంపివుంటారు.

పార్లమెంటులో ఇందువిషయమై అడిగినప్పుడు, అవిధంగా సమాధానంచెబితే సరిపోయేది. ఈలోగా కాశ్మీర్ ముఖ్యమంత్రికి ఈవైనంతెలియజేస్తే బాగావుండేది.

అప్పుడు ప్రభువులు తికమక సమాధానాలియ్యవలసినవసరం లేకుండేది.

ప్రభుత్వసంకల్పానికి, జ-షే సంవాదానికి అసంబద్ధమైనతేడా వుండేట్లుంటే, అట్టిచర్యలకు అనుమతియివ్వడమెందుకు, పైగా దానికంత ప్రాముఖ్యం పత్రికలద్వారా కలగడానికి అవకాశం యివ్వడమెందుకు?

తేడా లేకుంటే, అనుమతి సమర్థనీయమేగదా!

అటువంటప్పుడు జ. గారి వ్యవహారంతో ప్రభుత్వానికి సంబంధంలేదని,

—కొరవ 12 వ పేజీలో

జిమ్మావారి లివర్‌క్యూర్

పిల్లల లివర్. స్ప్లీన్ వ్యాధులకు



మా డాక్టరు ప్రతినెలా వచ్చెదరు

ప్రదేశం:	తేది:	సమయం; పగలు:	అడ్రసు:
అనంతపురం	2	9 నుండి 12 వరకు	గ్రాండ్ రిటైరింగ్ రూమ్సు, బస్టాండు ఎదురు, బళ్ళారిరోడ్డు, (వివరములకు భవాని మందులషాపు).
నెల్లూరు	6	9 నుండి 12 వరకు	అజంతా హోటల్, ట్రంకురోడ్డు.
చీరాల	13	9 నుండి 12 వరకు	రాజమహల్‌లాడ్జి, రైల్వేస్టేషన్ వద్ద.
గుంటూరు	14	9 నుండి 12 వరకు	మెడికల్‌స్టోర్సు - కొత్తపేట.
తెనాలి	14	2-30 నుండి సా॥ 5 వరకు	కన్యకాపరమేశ్వరీ సత్రము.
విజయవాడ	15	9 నుండి 12 వరకు 2 నుండి 4½ వరకు	మాడరన్ కేఫ్ - లాడ్జింగు సెక్షన్ గాంధీనగర్.
రాజమండ్రి	16	9 నుండి 12 వరకు 2 నుండి 4½ వరకు	ఈశ్వరదాస్ అండ్ కంపెనీ, ఇన్నీస్‌పేట.

జిమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు

వివేకనగర్ - ముషీరాబాద్ పోస్టు,

చిక్కడపల్లి - హైదరాబాద్-20. (ఆం. ప్ర.) ఫోన్ : 34061.



అందచందాలకు, ఆరోగ్య పారిశుధ్యాలకు పేరుపొందిన నెల్లూరుపట్టణంలో ఒక దృశ్యం.

వరాహాల విహారానికి పూర్వం విజయవాడ- నేడు నెల్లూరు!

నెల్లూరు నగరం అందచందాలకు, ఆరోగ్య పారిశుధ్యాలకు పేరు. మంచి బియ్యము, మంచినీళ్ళకుకూడా ప్రసిద్ధికెక్కింది! అలాంటినెల్లూరు ఇటీవల ఎన్నో విధాల అభివృద్ధిచెందుతున్నదిగాని, పారిశుధ్యం విషయంలో దిగజారిపోతున్నదా అనిపిస్తుంది.

ఏ. సి. సుబ్బారెడ్డిగారు నెల్లూరు పట్టణానికి విశేషమైన సేవచేశారు మంత్రిగాక ముందు తనకున్న పలుకుబడినంతా శ్రీ ఏ. సి. నెల్లూరుపట్టణాభివృద్ధికే వినియోగ పెట్టాడు. రోడ్లు గీడ్లు వగైరాలవిషయంలో వారిహయాంలో మంచిఅభివృద్ధి జరిగింది. మంత్రిగా టవున్‌లోనికాల్వలను మూసివేయడంలో వారివుద్దేశ్యంఏదైనా, అది పట్టణఅందానికి, సౌకర్యానికి అత్యంతంగా వుపకరించింది. అయితే ఆరోడ్లు లెవల్‌కు తేజేది యెవ్వరో, అందంగా తీర్చిదిద్దబడేదియెవ్వరో తెలియదనుకోండి. రాజకీయ కార్యకలాపాలవల్ల ఏ సి. తన కాలాన్ని మునిసిపల్ పాలనావ్యవహారాలకు పూర్తిగా వినియోగించలేకపోయినా, అదుపువుండేది. అటువంటి స్థితిలో, పాకీ

—కొరవ 7 వ పేజీలో



పందులేకాదు—పశువులుకూడా!

(ఫోటోలు : ఎఠగాల్)

కాళహస్తి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No. 224 of 56 Tirupati. E. P. No. 13 of 66.

శ్రీ జ్ఞానప్రసన్న వరదరాజస్వామి దేవస్థానం - కాళహస్తి - Represented by its Chairman శ్రీ కె. శ్రీనివాసయ్య .... —వాది.

పాలూరు శ్రీనివాసులురెడ్డి .... —ప్రతివాది.

విక్రయపు ప్రకటన:- బ్యాంసువర్ వాదికి చేరవలసిన డిక్రీబాకీకిగాను ప్రతివాదికి బాధ్యపడిన షెడ్యూలు దాఖలా సొత్తులను పై కోర్టువారియెదుట 12-9-66 తేదిన యాలము వేయబడును. కావలసినవారు కొనవచ్చును.

షెడ్యూలు:- చిత్తూరు డిస్ట్రిక్టు కాళహస్తి సబ్ డిస్ట్రిక్టుకు చేరిన కాళహస్తి తాలూకా, పెళ్ళకూరు గ్రామంలో ప్రతివాదికి బాధ్యపడి ప్రతివాది అనుభవములో యుండు నంజ నేలల వివరం:- నెం. 159 రు పట్టా దాఖలా.

(1) నం॥ నంజ సర్వే నెం. 88/11 రు ఎ. యు 0-18 కు క్రయం రు. 450/-
(2) డిటో సర్వే నెం. 94/ 4 రు ఎ. యు 0-15 కు క్రయం రు. 375/-
(3) డిటో సర్వే నెం. 94/12 రు ఎ. యు 0-87 కు క్రయం రు. 2175/-
(4) డిటో సర్వే నెం. 97/ 7 రు ఎ. యు 0-13 కు క్రయం రు. 325/-
(5) డిటో సర్వే నెం. 99/ 5 రు ఎ. యు 0-37 కు క్రయం రు. 925/-
(6) డిటో సర్వే నెం. 120/ 2 రు ఎ. యు 1-11 కు క్రయం రు. 2775/-

E. C. from 1-1-54 to 28-2-66 at S. R. O Kalahasti.

(1) Nil. Nil

— కె. నారాయణస్వామినాయుడు - వాదివకీలు.

జనవాణి

దయార్ద్రహృదయులు లేరా?

అన్నివిధాల వెనుకబడిన ఉదయగిరి తాలూకాలో, వెలిగొండల సమీపంలో, 2 వేల జనాభాతోవున్న గ్రామంమాది-కంపసముద్రం. 1914లో ఒక్క టీచరుతో ప్రారంభమైన పాఠశాల హయ్యర్ ఎలిమెంటరీస్కూలు దశవరకు పెరిగి, 15 గ్రామాలకు 8 వ తరగతివరకు విద్యాభిక్ష పెడుతూ, అంతటితో ఆగిపోయింది. 20 మైళ్ళలోగా హైస్కూలులేని కారణంగా, పేదరికంవల్ల ఇతర చోట్లకుపోయి చదువలేక, మా పిల్లలు వున్నతవిద్యకు దూరమై పోతున్నారు.

1965 లో శ్రీ యుతులు బెజవాడ గోపాలరెడ్డి, ఆనం సంజీవరెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి గార్లు మాగ్రామం విచ్చేసినప్పుడు హైస్కూలు ఆవశ్యకతనుగూర్చి, విరాళం చెల్లించలేని మా దీనస్థితిగూర్చి విన్నవించుకున్నాము. హైస్కూలుకు 5 వేల రూపాయలు చెల్లించవలసివున్నదని; హైస్కూలు సెంక్షనుకాకపోతే వున్న 8 వ తరగతికూడా పోతుందని; కావున శక్తివున్నంతవరకు చెల్లిస్తే ముందు స్కూలు పెడతామని, కొరవ తర్వాత వాయిదాలలో చెల్లించుకోవచ్చునని చెప్పారు. ఆ ప్రకారం రూ 1250 లు చెల్లించుకున్నాము. అవసరాన్ని, ఆవేదనను, మా దైన్యస్థితిని అవగాహన చేసుకున్న గోపాలరెడ్డిగారు రూ 1116 లు ఇస్తూ మాపై అభిమానముచూపిరి. అందుపై జి. వ. ఛైర్మెన్‌గారిని చూడగా పదివేలు చెల్లించనిదే హైస్కూలు స్థాపించుటకు సాధ్యంకాదని చెప్పారు. అది మాకింద పిడుగుపడ్డట్టయినది. అంతమొత్తం చెల్లించలేము, ఈ జన్మలో హైస్కూలు పొందలేమని నిర్వీర్యులమై పోయాము.

చిన్నచెరుకూరు హైస్కూలు ప్రారంభోత్సవంలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ పదివేల రూపాయలుకూడా కట్టలేక, విద్యపట్ల ఆసక్తి గల కంపసముద్రంవంటి గ్రామాలు జిల్లాలో అనేకం వున్నవని; అలాంటి గ్రామాలలో విరాళాలతో నిమిత్తంలేకుండా జిల్లాపరిషత్తు హైస్కూళ్ళు పెట్టడం ధర్మమని; ఉదారులైన దాతలైనా ముందుకువచ్చి వెనుకబడిన ఇలాంటి గ్రామాలకు వున్నత విద్యాభిక్ష పెట్టాలని విజ్ఞప్తి చేసినట్లు 'జమీన్‌రైతు'లో చదివి, ఎంతో సంతోషించాము. గోపాలరెడ్డిగారికి వున్నంతమాత్రం దయ, సానుభూతి ఇతర వదాన్యులకు వుంటే, మావంటి గ్రామాలకు కొరత వుండదు. ఉన్నవాళ్లకు వున్నవాళ్లు పెట్టడం, లేనివాళ్లూ వున్నవాళ్లు పెట్టడం కాకుండా; దయార్ద్రహృదయులు, ఔదార్య

—కొరవ 10 వ పేజీలో

1966 మా వజ్రోత్సవ సంవత్సరము

ది కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్

లిమిటెడ్,

రిజిస్టర్డు ఆఫీసు:- ఉడిపి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు:- మంగళూరు (స్థా॥ 1906)

మా నెల్లూరు బ్రాంచి ఆఫీసు ప్రస్తుతపు అడ్రసు

16/526, కాకికాల అగ్రహారం,

లాల్ బంగళా, పొగతోట - నెల్లూరు, ఫోన్ నె. 203.

టరం డిపాజిట్లు:- మా ప్రస్తుతపు రేట్లు (1-1-66 నుండి)

15 రోజుల నుండి	45 రోజుల వరకు	1½%
46 రోజుల నుండి	90 రోజుల వరకు	3%
91 రోజుల నుండి	6 మాసముల లోపల	5¼%
6 మాసముల నుండి	1 సంవత్సరము లోపల	5¾%
1 సంవత్సరము నుండి	2 సంవత్సరముల లోపల	6¼%
2 సంవత్సరముల నుండి	3 సంవత్సరముల లోపల	6½%
3 సంవత్సరముల నుండి	5 సంవత్సరముల లోపల	6¾%
5 సంవత్సరముల నుండి	7 సంవత్సరముల లోపల	7¼%
7 సంవత్సరముల నుండి	9 సంవత్సరముల లోపల	7½%
9 సంవత్సరములు అంతకు పైబడి		7¾%
సేవింగ్సు బ్యాంక్ డిపాజిట్లు		4 %

—: క్యూములేటివ్ డిపాజిట్లు :—

వడ్డీ రేట్లు 7.54% వరకు.

ప్రతిమాసము క్రమముగ చెల్లించు ధనము	అంత్యమున తిరిగి యివ్వబడు ధనము. 1 సం॥ డిపాజిట్లుకు	2 సం॥ల డిపాజిట్లుకు	3 సం॥ల డిపాజిట్లుకు	4 సం॥ల డిపాజిట్లుకు	5 సం॥ల డిపాజిట్లుకు
10/-	123-50	255-00	395-00	545-00	715-00
25/-	308-75	637-50	987-50	1362-50	1787-50
50/-	617-50	1275-00	1975-00	2725-00	3575-00
100/-	1235-00	2550-00	3950-00	5450-00	7150-00
200/-	2470-00	5100-00	7900-00	10900-00	14300-00

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాలు రాష్ట్రములలో స్థాపితమైన మా యితర కార్యాలయము లందు యెచ్చటనైననూ మీకు కావలసిన యితర విషయములను తెలుసుకొనవచ్చును.

—K. Ramadas Nayak,
GENERAL MANAGER.

వేట-వినోదం

ఇంకొన్ని అడవి జంతువులు

ప్రధానమైన వన్య మృగాలనుగూర్చి, వాటి గుణస్వభావాలనుగూర్చి, వేటనుగూర్చి గతంలో కొన్నివ్యాసాలలో చదివారు. ఇంక కొన్ని అడవిజంతువులను గూర్చి ఈ వ్యాసంలో చదువుతారు-

అడవిదున్న
(Wild Buffalo)

ఇవి దట్టమయిన అడవుల్లో వర్షపాతం యెక్కువగావుండే ప్రదేశాలలో వుంటాయి. ఇవి మన మర్రా ఇర్రె అంత పైజులో వుండి సాధుజంతువులలా అవుపడుతుంటాయి. మన అడవుల్లోగాని, ఆఫ్రికా అడవుల్లోగాని అమితప్రమాదమైన జంతువుగా వర్ణించారు ప్రఖ్యాత వేటగాళ్లందరూ. అమిత తెలివితేటలుగలది. పగబట్టి కసి దీర్చుకోవాలని చూస్తుంది. ఊత్తులమారి, పొగరుబోతు. మోటుగా దున్నపోతులా వున్నా, చురుగ్గా కదలగలదు. దెబ్బతిన్న తరువాత వేటగానిజాడ తెలిసిందా వెంటనే మీదబడుతుంది. లేక దాపులో యేదయినా పొదవుంటే అందులో దాక్కొంటుంది. వేటగాణ్ణి తనను దాటిపోనిచ్చి వెనుకనుండి మీదబడుతుంది. ఇది తరిమినప్పుడు వేటగాళ్లు చెట్టెక్కి ప్రాణాలు కాపాడుకోవాలంటే పెద్దచెట్టే ఎక్కాలి. చిన్నచెట్టయితే పడదోయాలని ప్రయత్నిస్తుంది. సాధ్యం కాకపోతే ఆ చెట్టునంటిపెట్టుకొని పగలూ రాత్రిళ్లు కనిపెట్టుకునేవుంటుంది. వేటగాడు విసిగి వేసారేంతవరకు ఎన్నిరోజులయినా అక్కడేవుంటుంది. ఇవి మన అడవుల్లో శేవు-బస్తర్, జయపూర్ అడవుల్లోను, అస్సాం అడవుల్లోను కొద్దిగా మిగిలాయి.

వ్యక్తిగతంగా అడవిదున్నను నేను చూడలేదు. అయినా వీటినిగురించి ఏ పుస్తకంలో చదివినా వళ్లు జలదరించే సంఘటనలే.

హారీ సెల్బీ అనే వేటగాడు ఆఫ్రికా అడవుల్లో ఓ మారు తనపై దూకుతున్న అడవిదున్నను 18-శక్తివంతమయిన రైఫిల్‌గుళ్లు వళ్లోంచి దూసుకుపోయేట్టు కాల్చినా దాని దూకుడును ఆపలేకపోయాడు. చివరకు దాపుకు రానిచ్చి ఒక కంట్లో గురిచూచి కాల్చాడు. ఆదెబ్బ చురుకుకు నిలబడి మెడను యింకోవైపుకు తిప్పింది. వెంటనే అదనులో ఆకంట్లో యింకోవేటువేసి గుడ్డిదాన్ని చేసిగాని చంపలేకపోయాడట. (Horn of the Hunter by Rober C. Rank అనే పుస్తకంలోనుంచి సంగ్రహించింది).

బైసన్-ఎనుబోతు
(Bison or Gour)

ఆకారంలో ఇది అడవిదున్నను పోలి వుండినా యిది ఎద్దుజాతికి చెందినది. గిట్టల నుండి మోకాళ్ళవరకు తెల్లగా మేజోళ్లు తొడిగినట్లుంటాయి దానికాళ్ళు. ఇవి అడవిదున్నలంత ప్రమాదమయినవికావు. మందలుగా మేస్తుంటూ మనుషుల అలికిడికి పారిపోతాయి. దీనికొమ్ములు అర్ధవర్తులాకారంలో తలపైగా వుంటాయి. ఒక్కొక్కటి మందనుండి విడిపోయి ఒంటరిగా తిరుగుతుంటాయి.


ఒకమారు నేనూ రాజాసాహెబ్ మాగుడి వద్ద ఒకదాన్ని వేటాడాము. ఆనాడు రాత్రి రెండుగంటలయివుంటుంది. ఎముకలను కొరుక్కుతినే చలి. లైట్లలో రెండు కళ్ళు కన్పించాయి. విజంతువైందీ నికరంగా చెప్పేదానికి యేపుగా పెరిగిన వరిచేను మధ్యలో దూరంలోవుంది. ఎనుబోతని నేను, కాదు కణితని రాజాసాహెబ్ అన్నాడు. Take a chance అని రాజాసాహెబ్ 500 ఎక్స్‌ప్రెస్ జోడుగుళ్ల రైఫిల్ చేతికిచ్చాడు. ఇస్తూ''బైసనయితే రెండవగుండు తొందరపడి కాల్చవద్దు. బాగా దాపుకు రానిచ్చి చావుదెబ్బ కొట్టమని'' సలహా యిచ్చాడు (Shot to kill) It is a big target and no chance for rising. కాల్చాను నిదానంగా బాగాగురిచూచి. బా!!! ఊ....ఊష్ మంటూ ఆచేల మధ్యనుండి మావైపుకు రాసాగింది. అదృష్టవశాత్తు చేల్లో నీరుండుటవలన బురదలో జోరుగా రాలేకపోయింది. అయినా సమీపిస్తూనేవుంది. రాజాసాహెబ్ తన 366 రైఫిల్‌తో కాల్చాడు. గుండు వంట్లోంచి దూసుకు

డాక్టరు
పి. సీతారామరావు

25 మందిదాకా ప్రోగయారు. అదృష్టవశాత్తు ఆ భాగామంతు అందులోలేదు.

అడవుల్లో ఏ వార్తయినా ఇట్టే ప్రాకిపోతుంది. అది పగలు కానీయండి రాత్రి కానీయండి ఎలా తెలుస్తుందో చెప్పలేం. ఎవరో ఒకరు వినుంటారు ఈ అలజడిని ఏ వైర్‌లెస్‌ద్వారా పంపుతారో వార్తను? ఆతని బంధువులు స్నేహితులు అంతా చేరిపోతారు. దాన్నే Bush telegram అంటారు.

మాంసంకోసం అద్భుతప్రణ పిసని సయినాసరే చేసిపెడ్తారు. గలగలా రాజాసాహెబ్ ఇద్దరిచేతికి కత్తులనిచ్చి, పెద తలను కోసి జీపులో వేసి; మిగతా మాంసాన్ని వాళ్లను తీసుకోమన్నాడు. అంతే ఒకగంట వ్యవధిలో మా విజయ చిహ్నం మా జీపులో చేరటమేకాదు అంత



అడవి దున్న

పోయింది. కాని అది నిలబడలేదు. పడలేదు. వస్తూనే వుంది. బాగా దాపుకు రానిచ్చి, చెరిఒక తోటా కాల్చాము. ఒక గుండు దానిముందరికాలికితగిలి ముందుకు పడిపోయింది. నా చేతిలోని రైఫిల్ లాక్కొని దానిలో గుళ్ళునింపి గబగబా దుస్తులు తీసివేసి ఆ చేనిలోకి గెంతి సగం ముంగాలువరకు దిగబడుతున్న బురదలో దాన్ని సమీపించి తలమీద ఆఖరువేటు వేశాడు. Coupe-De-grace.

పిపుగావండిన ఎకరావంటను పాడుచేసింది పడ్డతరువాత. తరువాత అయోమయంలో బడ్డాము. ఒరిస్సా అడవుల్లో జంతువూ ఏమయిపోయిందో ఆయిపోయింది. మర్నాడు మా తిరుగుప్రయాణంలో అపరిసరం ఏం జరగనట్టే వుండింది.

నీల్ గై
(Nilgai or blue Bull)

నీల్ అంటే నీలంగా గై అంటే ఎద్దు అని అర్థం. పైరెంటి జాతికి చెందిందే ఇది. దీని వర్ణం అంతనలుపూలేక వలక వర్ణంలా వుంటుంది. కాని ఇది అరుదుగా అవుపడ్తుంటుంది. పైరెంటికన్నా చిన్నది. కొమ్ములా చిన్నవేను. ఊత్తులమారి-తెలివయినది. ఒకమారు దీన్ని కాల్చడానికి



నీల్‌గై బృందం

బైసన్‌వేట ప్రత్యేకానుమతి ఉంటేనేగాని నిషేధం. పైగా తెల్లవారితే భూకామందు వంటకు పరిహారమిమ్మంటాడు. జంతువా చిన్నదిచితుకుది కాకపోయె; ఇంచుమించు వేయి పౌన్లుంటుంది. అప్పటి చలా ఎముకల్ను కొరుక్కుతింటుంది. మంచు దట్టంగా పడటం ప్రారంభించింది. పైన మంచు గడ్డకట్టిన మోకాటిలోతు నీళ్లలో జంతువుగది.

ఇంతలో - ఒకరూ ఇద్దరూ - ముగ్గురూ ఆదివాసీలు రాసాగారు. చివరకందరూచేరి రైఫిలెత్తి గురిచూచి కాల్చబోతుంటే అది మన పూరగదెంతి అంటూ చేతిని కదిపేశాడు నాసహచరుడు. గుండు గురికి మూరెడెడముగా పోయింది. ఆనలివి అరుదుగా అవుపడే జీవాలు, అంటువంటిది దొరికినపుడు వేటాడనీయకుండా చేసిన నా మిత్రునిమీద ఎంతో కోపం, వినుకు వచ్చింది. నానామాటలాడాను ఆకోపంలో.

మర్నాడు మా రాజాసాహెబుకు ఈ ఉదంతం చెబితే వేటలో ఇట్లాంటి అవాంత

—కొరవ 8 వ పేజీలో



- సూళ్లూరుపేటలో జింజర్ సీసాల విహారం: ప్రొహిబిషన్‌శాఖ అప్రమత్తత
- మీజాగారుధాన్యంఎందుకుపట్టుకున్నట్టు
- పొదిలిలో స్టేట్‌బ్యాంకి బ్రాంచి
- తూపిలిచెరువు రాజకీయాలు- బూడిదలవాగు సభలో వివరణలు
- కోటసమితి కార్యాలయాలకు భూదానం: శ్యామసుందరరెడ్డి ఔదార్యం
- కలిచేడులో మంచినీటి కటివు

సూళ్లూరుపేట వార్తలు

త్రాగుడు, వ్యభిచారం సూళ్లూరుపేటను పీడిస్తున్నసమస్యలలో ముఖ్యమైనవి. సరిహద్దువట్టణంకావడంవల్ల దొంగరవాణాకు కేంద్రం అయిపోయింది. అందువల్ల నిత్యం బ్లాక్ దాడులు జరుగుతూనేవుంటాయి; తిండరుసీసాలు దొరుకుతూనే వుంటాయి; దానికి సంబంధించినవ్యక్తులు అరెస్టవుతూనే వుంటారు; శిక్షలు పడుతూనేవుంటాయి. అట్లనే వ్యభిచారగృహాలుకూడా. సూళ్లూరుపేట పోలీసుకు శాంతిభద్రతల కార్యక్రమాలకంటే, ఈ త్రాగుడు - వ్యభిచార నిరోధకార్యక్రమమే ఎక్కువసమయాన్ని తింటుంది. ఆ వార్తావళి కాన్త నివేదిస్తాను-

గత 11 తేది సబ్‌కలెక్టరు శ్రీ పార్థసారథిగారి సమక్షంలో అంకిరెడ్డి రమణారెడ్డిగారింట్లో పట్టుకోబడిన 10 మందిలో 5 మందిమీద కేసు బెట్టగా, వెంకటగిరి మునిసిపల్ మేజస్ట్రేటుగారు తలా రూ 50 లు జరిమానా విధించారు. 11 తేది రాత్రి రైల్వేస్టేషన్‌వద్ద అరెస్టుచేయబడిన ఇద్దరిలో ఒకరికి ఆరుమాసాలశిక్ష విధింపబడడం జరిగింది.

15 తేది ఉదయం ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టరు, వారి సిబ్బంది గోపాలరెడ్డి పాఠంవద్ద రైలు యెక్కబోతుండిన 10 మంది మద్రాసీయులను 235 తిండరుసీసాలతోను; 19 తేది గ్రద్దగుంటవద్ద 8 మందిని 56 తిండరుసీసాలతోను అరెస్టు చేశారు.

ఇవి త్రాగుడుకథలు. ఇక వ్యభిచార వృత్తాంతాలకు సంబంధించి, 20 తేది రాత్రి సూళ్లూరుపేట ఎస్. ఐ. శ్రీ అజీం ఖాజా మన్నారుపోలూరు వ్యభిచారగృహాల

—కొరవ 12 వ పేజీలో

ఆగస్టు 15- పల్లెపల్లెన స్వాతంత్ర్య దినోత్సవాలు

ఎన్నటివలెనే ఈ ఆగస్టు 15 తేదికూడా స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి. ఎన్నటివలెనే విద్యాసంస్థలే ముఖ్యంగా ఈ జాతీయ వండుగను జరుపుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవమంటే అది ప్రజల పర్వదినంగా వుండాలె. ఆ వుత్సాహం ప్రజలలోలేదు 17 తేది గుంటూరు గుండా పోతుంటే ఊళ్ళలో త్రివర్ణ పతాకాలు, రంగు కాగితాల తోరణాలు కళకళలాడుతుండినవి. దారి పొడవునాకూడా అక్కడక్కడ స్వాతంత్ర్య దినోత్సవపు వాతావరణం కొద్దిగానైనా కండ్లకుకట్టింది. నెల్లూరు బవుళ్లోకాని, జిల్లాలోని ఇతరచోట్లగాని అదేమి కనపడదే! ఇదేమి అన్యాయం!!

జిల్లా కాంగ్రెస్ సంఘమో, వుంటే పట్టణ కాంగ్రెస్ సంఘమో స్వాతంత్ర్య దినోత్సవాన్నైనా జరవలేకపోతే, అవి ఎందుకు? జిల్లావరిపత్తు గొడవలనుండి ఇటువంటి సందర్భాలలోనైనా కాస్త విడుదలై, ఈ జాతీయ వర్యదినాలను, స్వాతంత్ర్య వీరుల సంస్మరణాలను జరిపి, జిల్లా కాంగ్రెస్‌లో కొత్తదనాన్ని ప్రవేశపెట్టవలసిందిగా శ్రీ నల్లవరెడ్డి చంద్రశేఖరరెడ్డిని కోరుతున్నాము.

మామూలుగా స్వాతంత్ర్య దినోత్సవం నాడు కలెక్టరుగారు పతాక వందనం స్వీకరించి రిజర్వు-హోం గార్డుల దిన్యాసాలను తిలకించేవారు. శ్రీ ఎం. వి. రాజగోపాల్ రివల్డిక్ దినోత్సవాన్ని ఒకసారి కన్నుల వండువుగా జరిపారు; ఆనందమయం చేశారు; ఒక దినోత్స సాంప్రదాయాన్ని నెలకొల్పారు. ఈ సంవత్సరం ఆగస్టు 15 ను కలెక్టరు శ్రీ మురళీధరరావుగారు ప్రత్యేకంగా జరిపారు. అనాటి సాయంకాలం తన బంగళా ప్రాంగణంలో అల్పాహార విందు ఏర్పాటుచేసి, ముఖ్యుల నందరిని ఆహ్వానించి వండుగ చేశారు. అంతమట్టు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాము. కలెక్టరుగారి వలెనే, జిల్లా పరిషత్తు చైర్మెన్‌గూడా తన కార్యాలయంలో

—కొరవ 11 వ పేజీలో

గ్రామ్స్ : భారత్. * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

:: రెడ్డీస్ కాఫీపొడి

:: భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

—— విక్రేతలు ——

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెనీ

ట్రంకురోడ్డు—కావలి

అధిక దిగుబడినిచ్చే ధాన్యపు రకాలు: కావలి సదస్సు

నెల్లూరుజిల్లాకు అనువైన వరిరకం పరిశోధన



కావలి సదస్సులో ప్రసంగిస్తున్న కలెక్టరు శ్రీ మురళీధరరావు, కూర్చున్నవారు; జిల్లావ్యవసాయశాఖాధికారి శ్రీ ఐ. నరసారెడ్డి, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ నరసింహారావు.

ప్రాంక్లిన్ అనే ఆయన ఇలా అంటాడు: "ధన సంపాదనకు ఏదేశానికైనా మూడు మార్గాలున్నాయి—ఒకటి యుద్ధం, రెండవది వ్యాపారం, మూడవది వ్యవసాయం. ఇందులో నీతినమ్మతమైనమార్గం మూడవదొక్కటే. భూమిలోచల్లిన గింజలు శతసహస్రంగా పెరగడం మహోద్భుతం. మానవుని అమాయకవు జీవితానికి, ధర్మయుతమైన పరిశ్రమకు భగవత్ప్రసాదితవరం శ్రీ వ్యవసాయం"

ఇంకో అంగ్లకవయిత్రి అంటాడుగదా: "ఒకగింజ వండేచోట రెండుగింజలు; ఒక పోచ మొలిచేచోట రెండుపోచలు ఎవడైతే పండించగలుగుతాడో, మొలిపించగలుగుతాడో వాడు, రాజకీయవేత్త లందరికంటే మానవాళి కృతజ్ఞతకు అర్హుడవుతాడు. రాజకీయవాదులకంటే దేశానికి ఎక్కువ సేవజేసేవాడతడే."

వ్యవసాయపరిశ్రమ ఎంత వుత్కృష్టమైనదో, రైతు ఎంత ఉత్తముడో పై రచయితలభావాలే తెల్పుతాయి. కాని నేటినికి రైతు ఎంత అవసరమో, సంఘం అతణ్ణి అంత దిన్నచూపుచూస్తుంది. మానవాళిబ్రతుకుకు వ్యవసాయం ఎంత ప్రాణప్రదమో, అది అంత అప్రాధాన్యంగా పరిగణింపబడుతుంది. అంటే ఇప్పటిప్పుడు వ్యవసాయంప్రాముఖ్యత, అధికోత్పత్తి అవశ్యకత, రైతు శ్రేయస్సు కాస్తకాస్త గుర్తింపుకు వస్తున్నవి. రాజకీయాలకంటే, పరిశ్రమలకంటేకూడా వ్రధానం అధికోత్పత్తిఅనేది విడిగా ఒప్పుకోక తప్పదం శేదు. విడిగా తిండిపుంజేనే ప్రతిష్టఅనే అభిప్రాయంకూడా కలుగకపోలేదు. ఈ కారణాలతో అందరిదృష్టి వ్యవసాయం వైపు, అధికోత్పత్తివైపు మరలుతున్నది. ప్రభుత్వంకూడా చేతలలోచేయ వుద్దేశింది నంతగా సహాయపడలేకపోయినా; మాటలలో, సలహాలలో మంచిప్రోత్సాహాన్నే యిస్తున్నది. ఇదికూడా ఒకవిధంగా అధికోత్పత్తికి దోహదకారేగదా!

ఈ కోణంనుండి చూచినపుడు గత 21, 22, 23 తేదులలో కావలిలో జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ ఐ. నరసారెడ్డి గారి అధ్వర్యంలో, డివ్యూటీడైరెక్టరు శ్రీ నరసింహారావు పర్యవేక్షణలో జరిగిన ఎక్కువపంటనిచ్చే ధాన్యపు రకాలకు సంబంధించిన సదస్సు ముఖ్యమైనదేనని మా అభిప్రాయం.

ఈ సదస్సుకు కలెక్టరు శ్రీ ఎమ్. వి. మురళీధరరావుగారు ప్రారంభోత్సవం జరిపారు. గుంటూరునుండి డివ్యటీడైరెక్టరు శ్రీ నరసింహారావు, జిల్లా వుడ్‌కార్వింగ్ మేనేజరు శ్రీ హుసేన్, ప్రాంతీయ ఎంపోస్టు అధికారి, జిల్లా సస్యసంరక్షణాధికారి శ్రీ మాల కొండయ్య, నెల్లూరు అసిస్టెంటు రైస్ స్పెషలిస్టు, నల్లవ్లమేటర్ స్పెషలిస్టు శ్రీ గోపాలకృష్ణమూర్తి, వి. డి. ఓ. లు, నమితి ప్రెసిడెంట్లు; అభ్యుదయ కర్షక ప్రతినిధులుగా వెల్లానుండి శ్రీ అల్లూరు కోటారెడ్డి, మెట్ట ప్రాంతాలనుండి శ్రీ ఎమ్. శంకరయ్య ప్రభృతులునేకమంది ఈ సదస్సుకు

—కొరవ 11 వ పేజీలో

నెల్లూరు సబ్ కోర్టులో

O. S. No. 116 of 1963. E. P. No. 99 of 1965.

చెన్నూరు కామమ్మ — వాది. గూడూరు సుబ్రామరెడ్డి — ప్రతివాది.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా అస్తిని 19-9-66 తేదిన పై కోర్టు వారి యెదుట యీలము జరుపబడును.

(1) తోటపల్లిగూడూరు విల్లు II పాపిరెడ్డిపాళెం గ్రామంలో నె. 957/14 రు ఇనాం పట్టా దాఖలా మాగాణి సర్వే నె. 505/3-A రు, య 1-90 ట్లు, నెం. 509/1-A రు, య 4-10 సెంట్లు. కుల్లుః- య 6-00 సెంట్లులో నమిష్టిన య 0-16½ సెంట్లు. నర్కారుపాట రూ. 400/- లు.

(2) యినాం మెట్ట సర్వే నెం. 498-A రు, య 8-19 సెంట్లు; నెం. 497 రు, య 10-08 సెంట్లు. కుల్లుః- య 18-27 సెంట్లులో నమిష్టిన య 2-62½ సెంట్లుకుహద్దులుః- [తూ] మారంరెడ్డి వెంచురామిరెడ్డిభూమి [ద] గూడూరు కోటారెడ్డిభూమి [ప] వేమారెడ్డి గోపాలరెడ్డి; నన్నపరెడ్డి వెంకట్రామరెడ్డిగారల భూమి [వు] తూపిలి రమణారెడ్డి; ఇ. ఉద్యారెడ్డిగారలతోట. పై 2-62½ సెంట్లు భూమిలోని 5 అంకణముల గోడల పూరియిల్లు. రూ. 2000/- లు.

(3) న. నె. 496-A రు, య 8-63 ట్లలో నమిష్టిన య 0-30 ట్లు. రూ. 600/-.

(4) న. నెం. 493-A రు, య 5-42 సెంట్లులో య 1-23 సెంట్లు.
,, 508/1-A రు, య 1-76 సెంట్లు పూర్తి.
,, 506 రు, య 3-24 సెంట్లు పూర్తి.
,, 502/3-A రు, య 0-53 సెంట్లు పూర్తి.
,, 498/C రు, య 0-95 సెంట్లు పూర్తి.
,, 496/C రు, య 0-51 సెంట్లు పూర్తి.
,, 508/3-A రు, య 0-23 సెంట్లు పూర్తి. కుల్లుః- య 14-14 సెంట్లులో ఉత్తరం య 4-74 సెంట్లులో గూడూరు సుబ్బామరెడ్డి - అయన కుటుంబము పారీకత్తులు చేసుకొని విక్రయములు చేయగా మిగిలిన తన అనుభవంలో యున్న భూమి రు 0-78 సెంట్లుకు హద్దులుః- [తూ] రోడ్డు [ద] గంపవరం వీరారెడ్డి భూమి [ప-వు] నూకా మల్లెంకొండారెడ్డి భూమి. యీ హద్దులలోని ది య 0-78 సెంట్లు. నర్కారుపాట రూ. 800/- లు.

—మేనకూరు ఆదిశేషారెడ్డి - వాది అడ్వకేటు.

Municipal Office,
Nellore, Dd. 10—8—66.

Form No. 13

Notice of the Publication of Draft Scheme.

(Under Rule 43 of the Madras Town Planning Rules.)

* * *

It is hereby notified that the Draft Scheme prepared by the MunicipalCouncil for the area described in the Schedule below has been published on the Notice Board of the Municipal Office on 24-8-66

(2) The Scheme in full, together with all enclosures and Map may be inspected free of cost during office hours at the Municipal Office. Copies of the Scheme and of the Maps are also available at the Municipal Office for sale at the following prices.

SCHEME:-

Map No. 2 Rs. 10/-
Draft Scheme Rules & Schedules } Rs. 10/-

(3) Any person affected by the Draft Scheme may before 24—9—1966 communicate in writing to the Secretary and Special Officer, Nellore Municipality any objection or suggestion relating thereto.

SCHEDULE:-

North: Narukur Road.
East : Survepalli Channel.
South: Krishnapatnam Road.
West : Railway Lines.

—S. M. MURTUZA, B. A.
Secretary & Special Officer.

రాజమండ్రి ప్రిn మునసబు మెజస్ట్రేటువారి కోర్టులో

E. P. 43 of 66. Sc. 39 of 64.

యేళ్ళ లక్ష్మమ్మ —డిక్రీహోల్డరు.
బత్తుల వీరాజు —జెడ్జిమెంటుడెట్టరు.

పై నెంబరులో జె. డెట్టరు కాఁ యిస్తి హోరు దాఖలా రాజమండ్రి కాఁ గుమ్మళ్ళ దొడ్డి గ్రామం కాఁ తిరాయితి మెరక వల్లం రివిజ్ఞ నర్వే నెం. 466/1 రు వూరా య 4-36 డ్లులో కూర్పువైపు యి 1-45 సెంట్లు భూమి పై కోర్టులో 13-9-1966 తేదిన వేలము వేయబడును. 5-5-1959 తేదినరు. 1500/- లకు వాకచర్ల సుబ్బా రావుగారికి వ్రాసిన అస్వాధీనం తనఖా ఖన్నా, 16-7-62 తేది దానరి నుబ్బన్న పేర వ్రాసిన హోలోకి లోబర్చి-Upset Price Subject to Mortgage రు. 2000/- లు. ఇంకా వివరములు కావల సినవారు వాది అడ్వకేటుగారి ఆఫీసులో, కోర్టులోను అడిగి తెలుసుకోవచ్చును.

—ఎ. వి. రత్నాజిరావు, అడ్వకేటు.

గుడివాడ ప్రిn మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

O. S. 207 of 62 E. P. 85 of 66.

సుంకర రామమ్మ —డిక్రీహోల్డరు.
పెద్దిక వీరమ్మ —1-వ జె. డెటరు.
వసుమర్తి సూర్యనారాయణ-2-వ జె. డి.
రాయుడెడ్డి రంగారావు Alleged vendee

ఈ నెంబరు 1, 2 జె. డెట్టర్లుకున్నా alleged vendee కున్నా వేలంనోటీసు నిమిత్తం 14-9-66 తేదికి వాయిదా అయి వున్నది. సదరుతేది వగలు 10 గంటలకు పై కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలు వున్న తెల్పుకోవలెను. లేనియెడల వరోక్ష మందు తీర్మానించబడును.

—సి. వి. తిలక్,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

నెల్లూరు వలుచ్చటలు

విమర్శకుడు

బూర్గులరాక

ప్రాచీన భాషోద్ధారక సంహర్త్రబుధు డాక్టరు బూర్గుల రామకృష్ణరావు తదితర సభ్యులు గతశనివారం నెల్లూరుకు వచ్చి సంస్కృత భాషాభిమానులనుండి సౌఖ్యాలు సేకరించారు. శ్రీయుతులు కానుపేల రామారావు, తుండి విశ్వనాధం, పెనుబోలు రామశేషారెడ్డి (కొత్తపాళెం), పాలి చర్ల రామిరెడ్డి (నార్తురాజుపాళెం), దీపాల పిచ్చయ్యశాస్త్రి, పైడా సుబ్బరామయ్య, విశ్వనాధశౌతులు, గాజులపల్లి అదిశేష శర్మ, ఎఁ. ఎన్. కృష్ణమూర్తి ప్రభృతులు తమతమ అభిప్రాయాలు కవిబీకి వివరిం చారు. విరందరూ సంస్కృతాన్ని జాతీయ భాషగానేకాక, అధికారభాషగా చేయవల సిందిగా మూదించారు. ఇంకా అనేక సూచ నలు చేశారు.

ఆ సాయంకాలం జరిగిన బహిరంగ సభలో కవిబీ సభ్యులైన కూర్మాచార్యులు, బకావల్లభుల పురుషోత్తం, లక్ష్మణశాస్త్రి గారిలు వుపన్యసించారు. డాక్టరు రామ కృష్ణరావుగారు అధ్యక్షత వహించారు. మూడుభాషల బదులు సంస్కృతంతో కలిపి నాలుగుభాషల సూత్రాన్ని అమో దించాలని, రాజకీయపార్టీలు సంస్కృత భాషోద్ధరణను తమ ఎన్నికల ప్రణాళి కలో ఒక అంశంగా చేర్చాలని మున్నగు నలభోలు, సూచనలు వక్తలు చేశారు.

బూర్గుల సంమానికి సంస్కృత కళా శాల ఆశ్రయాన్ని, అతిధ్యాన్ని ఇచ్చింది. సంస్కృత భాషాభిమాని శ్రీ వేగూరు వెంకటవ్వయ్య, శ్రీ చతుర్వేదుల సత్య గోపాలకృష్ణమూర్తి గారలు శ్రద్ధాభక్తులతో ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లూ చేశారు.

శ్రీ బూర్గుల రామకృష్ణరావు ప్రభృతులు 31 తేది వాకాడునంస్థలను సందర్శించారు.

పత్రికలదే పొరపాటు

నెల్లూరు సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంటు అంతర్ధానమైనట్లు నహకారశాఖామంత్రి శాసనమండలిలో చెప్పినట్లు అమధ్య ఒక వార్తవచ్చింది. ఇదేమిటీఅన్యాయం అను కున్నాము. కందుగొండ న్యర్ణకారుల ప్రెసి డెంటు అంతులేడని మంత్రిచెబితే, పత్రి కలు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడని ప్రక టించి పరువుతీశాయి. ఇది పత్రికల పొర పాటని ఆంధ్రప్రభ, ఇండియన్ఎక్స్‌ప్రెస్ సవరణలనుబట్టి తెలిసింది.

ఇంతకూ ఆ కురుగొండ ప్రెసిడెం టేమో ఈనాటికీ అంతులేదు. అతను దొరకలేదా? పోలీస్ వెతకలేదా?

లయన్స్ క్లబ్

నెల్లూరులో కూడా లయన్స్‌క్లబ్ స్థాపించబడింది. అధ్యక్షుడు శెట్టన్ ఎన్. సుబ్బారెడ్డి. దీని ప్రారంభోత్సవం అది వారం సాయంత్రం శ్రీ దినమా జె. డి. ఇంజనీర్‌గారిచే ఆరుపబడుతుంది; శ్రీ కె. వి. గోపాలస్వామి అధ్యక్షతవహిస్తారు.

పేనా ఎవరిది?

1 శేది మా కార్యాలయంముందు ఒక పేనా దొరికింది. ఎవరిదో తీసుకపోవచ్చు.

జీవితఖైదు

పేకాట తగాదాలో నెల్లూరు నంజీ వయ్యను హత్యజేశారని పిడకాపోలూరు మజరా కలుజూక్రింద వడ్డిపాళెం వాసులు నెల్లూరు సత్రైయ్యకు జీవితఖైదు; వల్లె వెండయ్యకు 1 సంవత్సరం; నెల్లూరు రమ ణయ్య, వల్లేపి వెంకటయ్య, నెల్లూరు పోలయ్యలకు 1½ సంవత్సరం వంతున, జిల్లాజడ్జి శ్రీ బి. చంద్రశేఖరరెడ్డిగారు శిక్షలు విధించారు.

ప్రాసిక్యూషన్‌కు వ.ప్రా.శ్రీ సి. శ్రీని వాసులు; ముద్దయిలపక్షంగా ఎన్. రంగ నాధం, సి. సంజీవరావు వాదించారు.

5 ఏళ్ల శిక్ష

తన రెండవభార్యను హత్యజేశాడని నాయుడుపేటవాసి, బన్ద్రయివరు షేక్ బోపేసాహెబు మీరఫ్ అబ్దుల్ సత్తార్‌కు, అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జి శ్రీ ఎన్. వి. కృష్ణమూర్తిగారు 5 సంవత్సరాల కఠిన శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్‌కు అ.వ.ప్రా శ్రీ కొండా రామచంద్రారెడ్డి, ముద్దయికి శ్రీవై. రామా రావు (గూడూరు) వాదించారు.

జన్మదినోత్సవం

కళాతపస్వి శ్రీ అనందకుమారస్వామి 90 వ జన్మదినోత్సవం శ్రీ సి. రాధాకృష్ణ ఇంట్లో జరిగింది. అనందుల నభిమాని నందేశం వంపారు.

జన్మదినోత్సవం జరవడంకాదు; అనం దులనుగూర్చిన సాహిత్య నంవదను అందరూ చదివి భారతీయ తత్వమును అవగతం చేనుకోవడం ముఖ్యం. ప్రతి వీడూ అనందులను నంస్మరిస్తున్న ఎఁ. ఎన్. కృష్ణమూర్తి ప్రభృతులను అభినంది స్తున్నాము.

శుభాకాంక్షలు

నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో మొట్టమొదటగా ప్రారంభమై, సమర్థంగా లాభసాటిగా జరుగుతూ, విస్తరణకు ఎదురుచూస్తున్న శ్రీ వెంకటేశ్వర ఇండ



తమ విధి నిర్వహణలో ప్రాణాపాయాలనుసైతం లెక్కచేయక ప్రతిభా వంతంగా పనిజేసి, స్వతంత్ర దినోత్సవం రోజు రొక్కబహుమతులతో గౌరవింపబడిన నెల్లూరు అటవీశాఖోద్యోగులు.
ఎడమనుండి : డి. వెంకయ్య (పామూరు ఫారెస్టుసెక్షన్ ఆఫీసరు); అర్. డి. శంకరప్ప (కిపాకంరేంజి ఫారెస్టురేంజి ఆఫీసరు); సి. రామ కృష్ణారెడ్డి (రాపూరుఫారెస్టు రేంజి ఆఫీసరు).

నెల్లూరుజిల్లానుండి

ఎగుమతులు అపండి— ప్రజల భయం తీర్చండి!

ప్రభుత్వానికి జి. సి. కొండయ్య విజ్ఞప్తి

నెల్లూరు కాననసభ్యుడు శ్రీ జి. సి. కొండయ్యగారు ఈ క్రింది ప్రకటన చేస్తు న్నారు—

గతసంవత్సరం వర్షాభావంవల్ల జిల్లాలో అధికభాగమైన మెట్టకాలాకా లలో పైర్లు దెబ్బతిన్నాయి. దర్శి, పొదిలి కనిగిరి కాలాకాలను క్షామప్రాంతాలుగా ప్రకటించవలసివచ్చింది. జిల్లా వ్యాప్తంగా యిచ్చిన విత్తు రెయివళ్ళ శెక్కలుహామీనా; గ్రామసీమలలో నెలకొల్పండిన చౌకడిపోల సంఖ్యమాదినా గతసంవత్సరం వంటలు ఎంతగావూఖ్యమయ్యాయో అర్థమవుతుంది.

వరిస్థితి ఈ సంవత్సరం మరీ అంధో ళనకరంగావుంది. పెన్న డెల్టా క్రింద దినమో నాట్లు వడలేదు. ఇంతవరకు ఒక్క మందివర్షంకూడాలేదు. ముదురు మెట్టపైర్లు ఎక్కలేదు. గతసంవత్సరం వరిస్థితే యీ సంవత్సరమూ సంభవిస్తుందని, ఈ జ్ఞానాన్ని తట్టుకోవడం దుస్తరమనే భీతి మెట్టప్రాంత ప్రజల్లో శీఘ్రంగా వ్యాపించి వుంది. మున్ముందు వర్షాలు పడి, అల స్యంగా యేదైనా పైరుపెట్టుకొని రాబ్తో గొప్పో వండినా అది పిడ్రవరికిగాని చేతికి రాదు. అంతవరకు తగినంత ఆహార ధాన్యాలను నిలవచేయకుంటే, చేజేతులా జిల్లాను ఆహార సంక్షోభానికి గురిచేయడ మవుతుంది.

గత సంవత్సరం జిల్లాలో విద్యుత్తు అధికమని ప్రభుత్వంచెప్పగా, అప్పుడు 32వేలటన్నులుఎగుమతిచేయగా; పంటలుతక్కువైన ఈసంవత్సరం 41 వేల టన్నులు సేకరించడం జరిగింది. పోని ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చినా, దాన్ని జిల్లా అవసరాలకు నిల్వవుంచితే సంతోషమే. కాని అవన్ని ఇతరప్రాంతాలకు తరలించ బడి, ఇప్పుడు 8 వేల టన్నులుమాత్రం మిగిలివున్నాయి. ఇది జిల్లాఅవసరాలకు రెండునెలలకుకూడా సరిపోవు. జిల్లా ఆహార సలహాసంఘం ఎగుమతులను ఆపెయ్యమని తీర్మానించినా, వాస్తవ పరిస్థి తులను ప్రభుత్వదృష్టికితెచ్చినా, 2 వేల

—కొరవ 7 వ పేజీలో



శుభాకాంక్షలు

రోటరీ స్కూలర్ పివ్వుమీద వున్నత విద్యకై తన కుమారుడు కె. యస్. ప్రభాకరరావునాయుడు ఎం. ఎస్సీ. (అగ్రికల్చర్)అమెరికాకుపోతున్న సందర్భంలో; డాక్టరు కె. మోహనరావుగారు 24 తేది రాత్రి బ్యాంకి మిద్దెమీద విందు ఏర్పాటు చేశారు.

విందు అనంతరం కలెక్టరు శ్రీ ఎఁ. కె. మురళీధరరావు అధ్యక్షతన అభినం దన సభ జరిగింది. పాలిటెక్నిక్ ప్రిన్సి పాల్ శ్రీ సి. వి. గుప్త, పాదర్ విక్టోరీ ప్రభృతులు ప్రభాకరరావును అభినందిస్తూ ఆశీర్వదిస్తూ వుపన్యసించారు. ప్రభాకర రావు వుచితరీతి సమాధానం చెప్పారు. శ్రీ జె. వెంకటరామరెడ్డి వందనసమర్ప ణం చేశారు.

ప్రభాకరరావుఅభ్యున్నతినిఆకాంక్షిస్తూ; వారివున్నతి చేసోన్నతికిదోహదంకావాలని, వారి విదేశీ జీవితం క్షేమదాయకము, యోగదాయకమూ కావాలని కోరుతూ; మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

లక్ష్మీ బెక్‌స్టయిల్స్

Fancy Silk & Cloth Merchants

(Opp: Nirmala Coffee Works)

ట్రంకురోడ్డు — — నెల్లూరు.

2-9-66 నేడే - నూతన వస్త్రముల ప్రారంభోత్సవము

జరుగును. తామెల్లరు విచ్చేసి మమ్మాశీర్వదించి మా నూతన వ్యాపారమునకు చేయూతనిచ్చి మమ్ము ప్రోత్సహింప ప్రార్థన.

భవదీయులు,

లక్ష్మీ బెక్‌స్టయిల్స్

పెండ్లిండ్లు

బం. గో. రె. వివాహం

'ఎమ్మెల్యే రైతు' సహాయ సంపాదకుడు, నిశిత విమర్శకుడు, సిమ్మల్మవి హృదయుడు, స్నిగ్ధస్నేహవిద్వాన్ పాత్రుడు, బం. గో. రె.– లోకవిస్తు ఇత్యాదికలం నామధేయుడైన శ్రీ బండి గోపాలరెడ్డి ఇంత కాలానికి ఒక ఇంటివాడై తన వృద్ధ మాతాపితలైన శంకరరెడ్డి-శంకరమ్మ దంపతులకేగాదు, సోదరీ సోదరులకేగాదు, అనంఖ్యాకులైన తన స్నేహ శ్రేయోభిలాషులకు ఎంతోసంతోషాన్ని కూర్చాడు.

శ్రీ గోపాలరెడ్డికి (బి. కాం. అనర్స్); విద్యావినయ హవగుణసంపన్ను, మద్రాసు శ్రీ వి. రామనుబ్బారెడ్డిగారి పుత్రిక సౌభాగ్యవతి సుమిత్ర (బి. ఎస్సీ.) కి 25 తేది పగలు దిల్లివాకంలో వివాహమహోత్సవం శాస్త్రీయంగా జరిగింది. విద్యా కళారంగాలలో శ్రీ గోపాలరెడ్డి సంపాదించుకున్న స్నేహితులనేకమంది వివాహానికి హాజరై 'సువ్వుత్రప్రాప్తిరస్తు' అని మంగళాశ్వతలు చల్లారు. ప్రఖ్యాత చిత్రదర్శకుడు శ్రీ బి. ఎ. రెడ్డి, అమెరికా పీస్‌కోర్‌కు చెందిన మిత్రులుకూడా విచ్చేశారు.

అహూతులకు రామనుబ్బారెడ్డి, వారి పుత్రులు, కుటుంబికులు చక్కని మర్యాదలుచేశారు.

బంగోరెకు ఆనందమయమైన సుఖప్రదమైన దైవాహిక జీవితాన్ని అకాంక్షిస్తూ శేఖా-శంకుల సందేశాలు కుప్పతివ్వలుగా వచ్చాయి. శ్రీ ముదివర్తి కొండమాచార్యులు గోపాలరెడ్డి దంపతులను ఆశీర్వదిస్తూ పంపిన వద్యసుమాలు—

కానుకలు వద్దు వద్దని గగనమంట
కరణి ఘోషించినట్ల మా కవిని గాన;
ఇది సువర్ణమయంబు నాహృదయమనిట
మాశిషము బండి గోపాల! అందవేల?

ఏది శుభ దుఃఖముల నించుకేని వికృతి
గనక ప్రాయంబునట్ల వార్ధకమున గూడ
ఏకనరతిని తీపారు; ఇట్టిపేమ
మూటలాడుడు దంపతులార! మీరు.

సాహితిపేత్తవై విమర్శనమునందు
ప్రోడవై నీకు తగినట్టి జోడు గుదిరె;
తలఁపు లాయమ్మవిగ మేలివలుకుబల్కు
సియవిగ రమ్యరచనలు చేయుమయ్య!

శ్రీధర్–నాగేశ్వరి

రాజకీయ కార్టూనిస్టుగా 'ఎమ్మెల్యే రైతు' ద్వారాను; వ్యంగ్యచిత్ర భావుకుడుగా ఆంధ్ర నచిత్ర వారపత్రిక, యువ వగైరా పత్రికలద్వారాను ఆంధ్ర పాఠకలోకానికి సుపరిచితుడైన పుత్రమగుణ సంపన్నుడైన యువకుడు చిరంజీవి శ్రీధర్‌కు; కొడుకూరు, విడవలూరు శేషయ్య కుమార్తె సౌభాగ్యవతి నాగేశ్వరికి 25 తేది నెల్లూరు ఆర్యవైశ్య కళ్యాణనిలయంలో పరిణయం జరిగింది.

సుజాత–

డాక్టరు చంద్రశేఖరరెడ్డి

మైకా-రాజకీయరంగ సమ పాత్రధారి, జిల్లా స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు; అంచే జిల్లాబోర్డు అధ్యక్షుడుగాను, సహకారోద్యమ పెద్దగాను మరవరాని గౌరవస్థానాన్ని పొందిన స్వర్గీయ పెళ్లేటి వెంకటసుబ్బారెడ్డిగారి పుత్రుడు; అంచే మైకా కాగ్యకాలి స్వర్గీయ దువ్వూరు నారాయణరెడ్డిగారి అల్లుడు; నిత్యసహ్యాహి శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి తన తనయ సౌభాగ్యవతి సుజాతను; కావలి, శ్రీ కేతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి కుమారుడు ఆయుష్మంతుడు డాక్టరు చంద్రశేఖరరెడ్డి (బి. ఎస్సీ. ఆనర్స్, ఎం.ఎస్సీ., పి హెచ్.డి) కి ఇచ్చి 25 తేది నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో కళ్యాణమహోత్సవం–అపురూపమహోత్సవమే–జరిపారు.

వధువు కావు–
వరుడు క్రిశ్చియన్

మద్రాసులో ఎం ఎస్సీ. కాబోలు చదువుకుంటున్న ఒక వంటకావు కన్యను లెక్చరరుగా పనిజేస్తున్న ఒక జేసుక్రీస్తియన్‌ను ప్రేమించి, పెండ్లిజేసుకొని, విదేశాలకు ప్రయాణమై అ శుభవృత్తాంతాన్ని తన తండ్రికి తెలియజేయగా; వారు అ దంపతులను ప్రేమానురాగాలతో పిలిచి, బంధుమిత్రసమేతంగా విందుజేసి, వారి వివాహాన్ని అమోదించి ఆశీర్వదించివంపినట్లు తెలుస్తున్నది. వార్తాపాతదే!

వధువుతండ్రి నంవన్న కుటుంబీకుడే కాదు, ఒక సమితిరాజకీయా.

కాలంచారించి; శరవేగంతో ముందుకు పోతున్నది. దానితోపాటు మనమూ నడక సాగించక తప్పదు. ఇక్కడ, అణుయుగానికి చెందిన విద్యావతిఅయిన ఒక యువతి తన జీవిత భాగస్వామిని తానుగా ఎన్నుకోవడం వింతకాదు, విశేషంకాదు;పూర్వాచార సాంప్రదాయబద్ధమైన తరానికిచెంది, నూత్న పరిస్థితులకు పరిణామాలకు అనుగుణంగా నర్దుబాటైన ఆ తండ్రి దివేర ఔదార్య ఉదాత్తతలే వేనోళ్ల కొనియాడతగినది.

— —

వరాహాల విహారం

(3 వ పేజికొరవ)

నాళ్లచేత ముఖ్యమైనరోడ్లలో దుమ్మును దీపర్లతో వూడ్పించడంజరిగేది. ఎక్కడా చెత్తదిబ్బలు, మురికికూపాలు కనపడేవి కావు. ఇప్పుడు ఆ విషయంలో పరిస్థితి క్షీణించిందని చెప్పకతప్పదు.

ప్రస్తుతం కానిచోట అధ్వాన్నమై పోయింది. ఎక్కడబట్టినా చెత్తకుప్పలు, మురికిగుంటలు, దుర్గంధం. ఈకారణంగా పందులకు, వరాహాలకు నిలయమై పోయింది. పూర్వం వరాహాల విహారానికి విజయవాడ ప్రసిద్ధి. నెల్లూరువాళ్లంకూడా గర్వంగా అవహేళన చేసేవాళ్లం. ఇప్పుడు నెల్లూరులో పందుల స్వేచ్ఛావిహారంచూస్తే విజయవాడే మేలేమోననుకోవలసివస్తుంది; సిగ్గుతో తల వంచుకోవలసివస్తుంది. ఇది అతిశయంగా అరోపించడంకాదు; సత్యాన్ని దాటడమే. చిత్రాల ప్రత్యక్షసాక్ష్యంతో చెప్పడమే. కనీసం పెద్దరోడ్లలోనైనా, కనీసం ట్రంకురోడ్డువంటి ప్రధాన రహదారిలోనైనా ఈ దృశ్యాలు లేకుండా చూడడం అవసరం.

ఓవర్లలో యూరినల్స్ వున్నాయి. అవసరమైన ప్రదేశాలలో చాలినన్ని లేవనుకోండి. వున్నవికూడా సరైనస్థితిలో లేవు; శుభ్రంగాలేవు; నాసికా రంధ్రాలను సీలుచేసుకొనిపోవాలన్నా సాధ్యమయ్యేట్లుగాలేవు. అందువల్లనే ఆ యూరినల్స్ నిరుపయోగంగా తయారయ్యాయి. కావుననే ట్రంకురోడ్డు, బజారు ప్రక్కనున్న సందులు, గొందులు పబ్లిక్ యూరినల్స్‌గా వుపయోగపడుతున్నాయి. మీరు చూడాలనుకుంటే కాకర్లవారివీధి, మండపాల వీధి బజారులో కలిసేదోటు; ట్రంకురోడ్డులో ఖద్దరు అంగడి అనుకొని పదమరగాపోయే వీధులను ఒక్కసారి దర్శించండి. ఇలాంటి దృశ్యాలు ఓవర్లలో వందలంటాయంచే వూహించి చెప్పేమాటకాదు.

ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అంతమనేది వుండదు. అందువల్ల దీన్ని విమర్శగా కాకుండా, అజేవణగా కాకుండా, దుష్ప్రచారంగా కాకుండా, నిర్మాణాత్మక సూచనగా స్వీకరించి, పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాము. కొన్నివీధులలో రోడ్లు అధ్వాన్నంగా వున్నాయి; పోయిన వీధిదైట్లువునరుద్ధరింపబడడంలేదు; ఇంకా ఇలాంటినమస్యలు ఎన్నోవున్నాయి. వాటివిషయం మరొకసారి.

ఓవర్లలో కొన్ని విషయాల్లో మంచి అభివృద్ధి జరుగుతున్నది. కమిషనరు శ్రీ ముర్తుజా ప్రత్యేక శ్రద్ధాసక్తులతో పని జేస్తున్నారు. ఓవర్లలో తిరుగుతున్నారు. స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఏదైనా లోపం ఎత్తిచూపితే, తక్షణం చర్యలు తీసుకుంటున్నారు. ఈరోజుల్లో ప్రజాభిప్రాయానికి అమూల్యం విలువివ్వడంకూడా గొప్పవిషయమే.

స్టోవుపేటలోని బస్టాండు రూపాన్నే మార్చేస్తున్నారు శ్రీ మూర్తుజా. ఎత్తుజేశారు; విశాలంజేశారు. చాల అందంగా, సౌకర్యంగా రూపొందుతున్నది-దీనితోపాటు ఆ ప్యాసింజర్లషెడ్డు, అంగళ్లనుకూడాతీసి ట్రాఫిక్‌కు అడ్డంలేకుండా వెనుకకు జరిపేస్తే చాల బాగుంటుంది. ప్రయాణీకులకు ఇప్పుడు వసతి యేమాత్రం చాలదు. ఇప్పుడున్న షెడ్డు ప్రయాణీకులరద్దీకి ఒకమూలకు రాకపోవడమేకాదు; కాస్త చదువుకున్నవాడు, తెల్లని గుడ్డలు వేసుకున్నవాడు, ఆ షెడ్డులో అడుగుపెట్టుటకుకూడా అర్హంగా లేదు. అందువల్ల గంటలవర్యంతం బస్సుల రాకపోకలకు అడ్డంగా స్టాండులో నిలబడి వుండడం జరుగుతున్నది. ఓపెద్దషెడ్డుకు తోడు, కాస్త శుభ్రంగా వుండేట్లు వేరొక వసతి గృహం నిర్మించి, అందులో సెప్టిక్ ట్యాంకు లెట్రిన్లు, యూరినల్సు ఏర్పాటు జేసి; కూర్చోడానికి బెంచీలు, కుర్చీలు అమర్చి; క్రాగడానికి, ముఖం శుభ్రం చేసుకోడానికి వేసిజాలాంటిది ఒకటి పెడితే ఎంతబాగుంటుంది? రోజులు మారుతున్నాయి; నాగరికత ప్రజలుతున్నది; ప్రజలు ఎక్కువ సౌకర్యాలు కోరుతున్నారు; తరించలేక పోయినా వస్తులు అధికంగానే చెల్లిస్తున్నారు; అలాంటప్పుడు శూన్యమాత్రం సౌకర్యాలను వాంఛించడంలో తప్పేముంది? ఉన్నత అధికులుగల శ్రీ మూర్తుజా మా ఈ సూచనను వరిశీలించ వలసిందిగా కోరుతున్నాము; నిదులు వుంచే ఈ సౌకర్యాన్నికూడా కల్పించమని; అబన్‌స్టాండును అధునికమైనబస్టాండుగా రూపొందించమని విజ్ఞప్తి చెస్తున్నాము.

—మా. వి.

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీకొరవ)

ర్పించేటందుకు పి. సి. సి. సమావేశం జరగనివ్వాలని ముఖ్యమంత్రి పట్టుబట్టడం వల్ల, సమావేశాన్ని పిలిచేటందుకు కామరాజ్ అంగీకరించక తప్పలేదు. కాని సత్యత్వం బావిలాగార్చి వచ్చిన అత్యంత కాలను ముందు పరిశీలిందాలని, పి. ఐ సి. సి. కార్యదర్శి సాదిక్ అలీ ఈ వరిశీలన చేస్తారని చెప్పారు.

ఈ పరిశీలనను పిలయినంతగా బాగు చేయడం, పొడిగించడం, తిరుగుబాటు వర్గానికి అనుకూలం. పి. సి. సి. సభ్యుల పైన ముఖ్యమంత్రి వత్తిడి ఇందువల్ల తగ్గిపోవమ్మనని వారి అభిప్రాయం కావచ్చు. ఎంతో అంత మెజారిటి వస్తుందని నమ్మకమున్నా, మూడింట రెండు వంతుల మెజారిటీ వచ్చే అవకాశం శేనవ్వడు, పోటీ జరిగిమాత్రం ప్రయోజనమేమిటని ఆలోచనా కావచ్చు.

ప్రదేశ ఎన్నికల సంఘంలో ప్రస్తుత మున్న పదుగురు సభ్యుల్లో ఐదుగురొక వైపు, ఐదుగురొక వైపు వున్నారు. పద కొండవస్థానాన్ని ఎవరు గెలుచుకున్నా కలిగే పెద్దవ్యత్యాసమేమీలేదు. ఒకటిరు మెజారిటీవుండికనుక తన బాకీకానంతా యధాతథంగా అంగీకరించి వారినే కాంగ్రెస్‌అభ్యర్థులుగా నిర్ణయించాలని, నిర్ణయిస్తారని బ్రహ్మానంద రెడ్డిహూడా అశించడం లేదు. అభిప్రాయభేదముందీవని తెలిసిన తరువాత కేంద్రఎన్నికలసంఘం తన నిర్ణయం తానేచేస్తుంది. ఆంధ్రలోచేరిన వ్యక్తులంతా తమతమరాష్ట్రాల్లో అనుచర వర్గం బాగావున్నవారే. తమతమ వలుకు బడిని నుస్థిరంచేసుకొనడానికి, తమకను కూలమైనవారినే అభ్యర్థులుగా నిర్ణయించే



సౌభాగ్యవతి సుమిత్ర – బండి గోపాలరెడ్డి

టందుకు నర్వప్రయత్నాలు చేస్తారు. నైహావున్నరోజుల్లో, కడుబీలోకూర్చొని వలానివారిని ఎన్నుకొనండనిచెబితే కాదనే ధైర్యం ఎవరికీవుండేదికాదు. ఇప్పుడలాంటి వ్యక్తి యెవరూలేరు. కామరాజ్‌కుకూడా అలాంటి అఖిలభారతప్రతిష్ఠలేదు. కాగా, నభ్యులు తమ అభీష్టసిద్ధికోసం వరస్పరంగా అధారపడ్డారు. ఎస్. కె పాటిల్‌కు సంజీవరెడ్డిటకు ఎంతముఖ్యమో, సంజీవరెడ్డికి పాటిల్‌కు అంతేముఖ్యం. ఇది ఇప్పటిసే అదివస్తుంది.

ఇలాంటి హార్మెటులో బ్రహ్మానంద రెడ్డి విజయం పొందాలంచే, ప్రధాన మంత్రి, అమే సహచరులు తనసువూర్తిగా బలవరచాలి. వారలాచేయాలంచే, స్వరాష్ట్రంలో తనకున్న బలంచూపి తనకా యోగ్యత ఉన్నదని చూపాలి. అందుకే పి.సి.సి. సమావేశం జరగాలని బ్రహ్మానందరెడ్డి, జరగకూడదని ఎదుటివర్గం కోరుకునేది.ఇలా ఆంధ్రముఖ్యమంత్రిపదవి (1967 ఎన్నికల తరువాత) అఖిలభారత చదరంగంలో పావికగామారింది. ఇక్కడ కాంగ్రెస్‌లో నభ్యుల కనీసం తగ్గి. ఎన్నికలనాటికి ఐక్యతలాంటిది పీదైనా నెలకొనడం నెలకొనకపోవడం, ఢిల్లీలో వచ్చే కొద్దివారాల్లో జరిగే సంఘటనలపై అధారపడివుంది బ్రహ్మానందరెడ్డికి సంబంధించి సంతమటుకు వరిస్థితి తన చేయిజారిపోయి కాంగ్రెస్‌అధ్యక్షుని హస్తగతమైపోయింది.

— —

కొండయ్య విజ్ఞప్తి

(6 వ పేజి కొరవ)

ఉన్నులు చిత్తారుజిల్లారు ఎంతమతిచేయమని వుత్తరువువేయడం విడారకరం. ఈ వుత్తరువును కడ్డువరదమని, ఎగుమతులు అవమని అహోరనలహోనంపము, ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని మళ్ళీ కోరాయి.

లోటుప్రాంతాల అవసరాలు తీర్చవల సిందేకాని, మిగులుప్రాంతాలను తరుగు ప్రాంతాలుగామార్చడం విజ్ఞతగావుండదు. దావున ముఖ్యమంత్రి, ఆహారమంత్రి తక్షణం జోక్యంకర్గిచుకొని, జిల్లాపరిస్థితిని గమనించి, ఎగుమతులను నిషేధించి జిల్లాప్రజలలోవ్యాపిస్తున్న భీతిని పోగొట్టి వలసిందిగా విజ్ఞప్తిజేస్తున్నాను.

— —

నీటిమట్టం

నెల్లూరు అనకట్ట పైన	2.5	అ.
నంగం అనకట్ట పైన	2.20	,,
కనిగిరి రిజర్వాయరు	16.10	,,
సర్వేపల్లి ,,	3.6	,,
నెల్లూరు చెరువు	11.4	,,

ఈ వారంలో నెల్లూరులో 66 పెంట్ల (3పదును) వర్షం కురిసింది.

నెల్లూరు జిల్లాలో కావ్యలక్రింద కావ గ్రామాలలో ఇంకా నారుపోతలు కాలేదు. నంగం, నెల్లూరు అనకట్టలమీద 110 చెక్కుల వంతున వడిపోయాయట.

హోటల్ మంజు

ఫోన్ నెం. 522

జొన్నలగడ్డవారివీధి – నెల్లూరు.

★ ★ ★

కాలం గడచిపోతున్నది!

నిత్యనూతనంగా మిమ్ములను అలరించే హోటల్ మంజుకు

అప్పుడే మూడేళ్ళు గడిచాయి.

హోటల్ మంజు మూడోవార్షికోత్సవం
ఈ సెప్టంబరు 5 తేదినే.

ఈ శుభసమయాన మా ఆదరాభిమానులకు యివే మా

శుభాకాంక్షలు

★

మిద్దెమీద

మంజు అప్పర

★ ★ ★

— ఇట్లు —

కె. రామచంద్రారెడ్డి అండ్ సన్సు.

PLEASE SPEAK
TO
YOUR
*
PHOTO ETHIRAJ
Phone: 616
NELLORE.

నంద్యాల డి. ము. కోర్టులో

So. 150 of 63. E.P. 167 of 66.
బి. శాలీసాహెబు —వాది.
నద్యుము నూరుల్లాహుసేని —ప్రతివాది.

పైనెంబరు డిక్రీలోని ప్రతివాదితాలూకా షెడ్యూలుదాఖలా స్థిరాస్తి పైకోర్టువారివల్ల 5-10-66 తేదిన యాలంవేయబడును.

షెడ్యూలు:

కర్నూలు డిస్ట్రిక్టు నంద్యాల సబ్ డి. నంద్యాలతాలూకా నంద్యాలగ్రామంపేటలో 2వ నెంబరువీధిలో నెంబరులేని ప్రతివాది తాలూకు వైలుస్థలమునకు చెక్కుబంది వివరం:(తూ) పబ్లిక్‌రోడ్డు (ప) నూరుల్లాఉసేని బయలు - ఖాళి (వు) నూరుల్లా వుసేని బయలు, ఖాజుహోటలు (ద) షాలీసాహెబు బయలు, ఖాళి. ఈదిశలకు లోనైన (తూ-ప) 16 మూరలు (వు-ద) 12 మూరలుగల వైలుస్థలము.

—పి. నరసింగారావు
వాదివకీలు, నంద్యాల.

బనగానిపల్లి డి. ము. కోర్టులో

O. S. 79 of 65. E. P. 62 of 66.
రామిరెడ్డిగారి చిన్నవెంకటరెడ్డి —వాది.
పిర్వ వెంకటరెడ్డి
నందవరం-బనగానిపల్లి తా॥ } —ప్రతివాది.

ఈ నెంబరు డిక్రీ బాకీక్రింద ప్రతివాది తా॥ నందవరం గ్రామంలోని యిల్లు, భూములు పై కోర్టువారి యెదుట బహిరంగముగా 6-10-1966 తేదిన పగలు 11 గంటలకు యాలము వేయబడును. ఆస్తి వివరంలు వగైరాలు వాది అడ్వకేటుగారి ఆఫీసులో తెలుసుకొవచ్చును.

— కె. మద్దులేటిరెడ్డిగారు,
వాది అడ్వకేటు.

In the Court of the District Munsif, Tenali

O. S. 156/64 E. P. 211/66
The Tenali Municipal Council represented by its Special Officer and Secretary
—Decree Holder
Gunturu Venkata Subbamma
—Judgment Debtor.
శ్రీమతి గుంటూరు వెంకటసుబ్బమ్మ-జె. డి.

పైనెంబరున డిక్రీబాకీ వసూలు నిమిత్తం డిక్రీ షెడ్యూలుదాఖలా డిక్రీహోల్డరుకు వస్తుదార్లీగల ఆస్తిని వేలంవేయించమని కోరుచూ E.P. దాఖలుచేసినందున యీ విషయమై మీకు అక్షేపణలున్నయెడల 23-9-66 తేది పగలు 11 గం॥కు స్వయముగా గానీ వకీలుద్వారాగానీ పై కోర్టులో హాజరై పై కోర్టువారితో మనవిచేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమందు తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.

--ఎల్. వి. ఎస్. హనుమంతరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

పసిరికలు -
- కామెర్లు
భయపడవనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట—నెల్లూరు

ఇంకొన్ని అడవిజంతువులు

(4 వ పేజి కొరవ)

రాల్సి ఎన్నో అనుభవించవలసి వుంటుంది. కోపతాపాలకు, నైరాశ్యానికి అడవులలో అవకాశం వుండగూడదు. ఇక్కడ మనకు కావల్సిందిఓర్పు. ఆ జంతువుకు ఆయువు తీరలేదు. నువ్వు బలిగొననందుకు సంతోషించుమని తగలీతగలకుండా చెప్పాడు.

ఎలుగు

అన్ని అడవులలోను ఎలుగుబంట్లున్నాయి. ఒక అడవుల్లోనేకాదు అడవుల సమీపంలోవుండే వూరి వరినదాల్లోకూడా తరచుగా కన్పిస్తూ వుంటాయి. వీటికి ముక్కోపం. దృష్టి మాంద్యం. వినికిడి శక్తి తక్కువ. వాసనశక్తి కూడా తక్కువే. చపల చిత్తం. అంతలోనే పౌరుషం, అంతలోనే పిరికితనం ప్రదర్శిస్తుంటాయి. సర్కస్‌లో బఫూన్లు ప్రవర్తించినట్లే ఇవి అడవుల్లో ప్రవర్తిస్తాయి.

మీదకు దూకిందా ప్రత్యేకంగా ముఖాన్ని ఎన్నుకుంటుంది. వెనుకకాళ్ల మీద నిలబడి ముందరికాళ్లతో తన 4 అంగుళాల పదునైన కోరలతో మొహం ఎదురొమ్మును చీల్చాలని ప్రయత్నిస్తుంది. నోటితో మెడను కొరికేస్తుంది. దీనివాతబడి బ్రతికినవాళ్లను ఆత్మబంధువులుకూడా గుర్తించలేరు. ఎక్కువగా రాత్రిళ్లు, అపుడపుడూ ఉదయం, సాయంత్రంవేళ కన్పిస్తుంటాయి. మధ్యాహ్నం సాధారణంగా బయటకురావు. ముఖ్యంగా శాఖాహారి అయినా చదపురుగులు, ఉసుళ్లు, తేనె అంటే చాలా ప్రీతి. ఏ చదపుట్ట ఎక్కడుండేది, ఏ ఫలవృక్షమెక్కడ వున్నదీ గ్రహించగలదు. చదలును తింటున్నపుడు గడబిడచేస్తూ గుడగుడమంటూ పీలుస్తుంది. ఇవి తన పిల్లలకొరకు, తేనెపట్టు వెలగపండ్లు ఇంకా యితర పళ్లన్నింటినీ కలిపితిని కక్కి, ఆరనిచ్చి దాచుకుంటుంది. ఇవి ముఖ్యంగా శాఖాహారులయినా, చీడయిన జంతువు కళేబరం దొరికితే తింటాయి. ఆహారం తింటున్న పెద్దపులులను తరిమి ఆ కళేబరాలను ఎత్తుకుని వెళ్లిన ఉదంతాలున్నవి. మిగతా ఇతర జంతువులు ఎంత నిశ్శబ్దంగా సంచరిస్తవో ఇవి, అడివిపందులలా అంత గందరగోళం చేసుకుంటూ తిరుగుతాయి. అయినా అవసరం అయినపుడు నీడలా నడచి, పాములా జరిగిపోగలవు. పిల్లలను వీపుమీద ఎక్కించుకొని తిరుగుతుంటాయి.

దెబ్బతిన్న ఎలుగు ఎంతో జాలిగా విషాదంగా దీనంగా ఎందరో ఒకేమారు ఎలుగెత్తి ఏడుస్తున్నట్లు ఏడుస్తుంది. ఎలుగు కొవ్వు వాతపునొప్పులకు రుద్దుతారు. చర్మం కాళ్లల్లో కాళ్లవద్ద వేసుకునేదానికి బాగుంటుంది. అటవికులు మాంసాన్ని తింటారు.


తెల్లారకపు పట్టని ఎందుకు పేరు వచ్చిందోగాని ఎలుగెన్నడూ పట్టు పట్టనే పట్టదు. వెనుకకాళ్లమీద నిలబడి ముందరి కాళ్లను ఎత్తుతుంది. అపుడు దాని ఎదురు రొమ్ముమీదనుండి V ఆకారపుమచ్చ గురిచూచి కాల్చేదానికి మంచి అవకాశం. (Perfect target).

ఒకమారు గోపాలపురం నడివూళ్లో ఒక ఎలుగును కాల్చేదానికి అవకాశం దొరికింది.

గోపాలపురం అని తరచుగా నా వ్యాసాలలో రాస్తున్నా. అది నన్ను పెంచి పెద్ద చేసిన వూరు. రేవు గోపాలపురం.

చల్లగాలి రివటవంటికి సోకినపుడు, మిట్ట మధ్యాహ్నపుయెండలోకూడా ఆహ్లాదకరంగా ప్రకృతి కనిపించినపుడు, ఏ దేశంలో ఎక్కడయినా సర్వితోటలు కన్పించినపుడు నా స్మృతిపథంలో రేవు గోపాలపురం కదలక తప్పదు. ఒకచెంప సముద్రమూ, యింకోచెంప ఉప్పుటేరు, దానికావల చిన్నకొండలు, చుట్టూ సర్వితోటలతో ఆక్రమింపబడి, నిరంతరం జలోపరిభాగం మీదనుండి వచ్చే వాయు వీచికలచేత, ఊళ్ళోవుండే మనుష్యుల మనస్సుల్లాగే వూరుకూడా చల్లబడుతుంది. అదే ఆ ఊరి ప్రత్యేకత. గోపాలపురం ఒరిస్సారాష్ట్రం గంజాం జిల్లాలో మన సరిహద్దులలోనేవుంది. ఒకప్పుడు మనది. మనదేరా!! అని గొంతుక చించుకొని ప్రతి ఆంధ్రుడు అరచినా మనదికాకుండా పోయింది. అందుకే కాబోలు సముద్రం నిరంతరం ఘోషపెడుతునేవుంది. దాంతో పాటేపోయిన బరంపురానికి పదిమైళ్లలో వుంది.

సాయంవేళ చల్లగాలికి సముద్రతీరంలో తిరిగేవాళ్లకు బికినీ డ్రస్సులు వేసుకుని అలలతో పోటీపడుతూ నీటిమీద తేలియాడే పాశ్చాత్య సుందరీ లోకమూ, ఈత నేర్చుకోడానికి లైఫ్‌బెల్టులు బిగించుకొని పల్లెవాళ్ళసహాయంతో మునుగుతూ తేలియాడే దొరల పిల్లలగుంపూ దృష్టిపథంలో పడకమానరు. చేపలవేటలో ప్రార్థన



అడవి పంది

మానమూ నీళ్ళల్లో నానినాని వువ్వుబట్టి మెరుగుపెట్టిన ఇనుపకడ్డీలకుమల్లె నల్లని నిగారింపుగల శరీరాలతో ప్రత్యక్షమయ్యే పల్లెవాళ్లనుచూస్తూ దేశానికి, వరప్రసాదుల్లాంటి ఆత్మజీవులమీద ఆత్మీయత ఏర్పడక మానదు. వలలల్లుతూనూ, వాటిని ఆ ఉప్పునీళ్ళమీద వాడించి ఆరబెట్టుకుంటూనూ కనిపించే ప్రతిపల్లెవానికి తనలేమినిగురించి గాని, చుట్టూవున్న భాగ్యవంతుల అష్టైశ్వర్యాన్నిగురించిగాని ఆలోచించదానికికూడా వ్యవధిలేదేమోనని అనిపిస్తుంది. తమజీవితాన్ని ఆశల వలల్లో చిక్కించుకోక తమ నైలాన్ వలల్లో ఎంత ప్రాప్తమో అదే భాగ్యంగా అనుభవించేవాళ్ళ తృప్తికి సాటి అడవులలోని మూగజీవాలే.

నన్ను ఆలోచనాశీలినిగా, భావుకునిగా, ఇటువంటి కొత్తవ్యక్తిగా మార్చినశక్తి ఆవూరిలోవుందో లేక ఆచల్లగాలిలోవుందో మరి!

ఆ వూరిలోనే మొదట తుపాకిని చేత బట్టి మేటిగురిగాడ్ని అయింది. ఆవూరిలోనే ఈత మొదలుపెట్టి, గజఈతగాడ్ని అయింది. ఆ వూరిలోనే మొదట మోటారు సైకిల్ నడపటం నేర్చుకొని దాన్ని నడపటంలో సాటిలేరని అనిపించుకుంది. ఆ ఊరిలోనే గుఱ్ఱపుస్వారీ నేర్చుకుంది. వేటకు నాందికూడా ఆ ఊళ్లోనే. కడకు అక్కడ్నుండే వైద్యుడనయిందికూడాను. అంటే నా Famous first అన్నీఅక్కడే ప్రారంభం.

ఆ నేలు విషయానికి వద్దాం. ఒకరోజు వుదయాన్నే ఊళ్లోకి వచ్చింది ఒక ఎలుగుబంటి. ఊళ్లోవుంటే పరవాలేదు. అడ్డమొచ్చిన అందర్నీ చీల్చి చెండాడటం ప్రారంభించింది. ఒకరు యిద్దరూ చివరకు ఆరుగురయ్యారు. జనం తండోపతండాలుగా రాసాగారు దాన్ని కడతేర్చమని. మా బంధువుల ఒంటినాళం తుపాకి తీసుకుని రెండు ఎల్. జి. గుళ్ళ జేబిలో వేసుకొని, మా డ్రయివర్ సింహాచలంతో వాళ్ళమామ తుపాకిని తీసుకుని బయలుదేరాం. ఈసింహాచలం ఒక మేటిగురిగాడు. అతని ఆయుధం (కేట్‌బాల్) కేటాపల్ట్. Catapult దాన్ని ఎత్తితే ఒక జీవి ప్రాణం అంతమయినదన్నమాటే. అది ఆకాశాన్నంటే చెట్టయినాసరేను దానిమీద నుండే పచ్చపావురాన్ని వేటుకొకదాన్ని పడేయగల సామర్థ్యంకలవాడు. ఒకమారు ఇతను నేనూ సరుగుడు తోటల్లో గువ్వల షికారుకు వెళ్తున్నాం. మాకొక హైనా తటస్థపడింది. నాచేతిలోవుంది Air Rifle. అతనిచేతిలోవున్నది కేటాపుల్ట్. బాగా గురిచూచి దానికంట్లో కొట్టాడు. ఆ దెబ్బకది క్రిందపడి గిలగిలా తన్నుకుంటుంటే కర్రలతో చావమోదాం ఇద్దరం. అతనిగురి అంతగొప్పది. పాపం అడవుల్లో తిరిగి చలిజ్వరం సంపాయించుకొని చివరకు మెదడుకుసంబంధించిన మలేరియాతో చనిపోయాడు. చిన్నవయసులోనే నాకు కారు డ్రైవింగ్‌నేర్పిన గురువుకూడాయితనే. మా యిద్దరిదగ్గరావున్నది రెండు తోటాలే. ఇద్దరం చెరొకటి నింపుకుని ఎలుగును అనుసరిస్తూ వెళ్తున్నాము. అదృష్టవశాత్తు అది మేడిమివారి సరుగుడు తోటల వైపుకు దారితీసింది.

దానికి కొంతదూరంలో సరుగుడు చెట్లను చాటుచేసుకొని కొంచం ఎడం ఎడంగా సమీపిస్తున్నాం. ఇంతలో అది డ్రైవరును పసిగట్టింది. డ్రయివరు అచెట్టు ఈచెట్టు చాటుచేసుకుంటూ దాన్ని సమీపిస్తున్నాడు. అది అతన్ని గమనిస్తున్నందు వలన నాకు యింకొంచం త్వరగా సమీపించేదానికి అవకాశం చిక్కింది.

డ్రయివర్ తనకెదురుగా వస్తున్నదాన్ని గురిచూచి కాల్చాడు. ఏజంతువునయినా ప్రక్కనుంచి కొడితే తప్పక పడే అవకాశముంది (Broad side). కాని యితను మొహంమీద కాల్చినందున ఒకటో రెండో గుండ్లు రాసుకునిపోవటంతప్ప ఎలుగుకు అంతప్రమాదమయిన దెబ్బ తగులలేదు. రెచ్చిపోయి బాగా సమీపించి ముందరి కాళ్ళు నెత్తబోతున్న సమయంలో నా తుపాకీ మ్రోగింది. ఇంచుమించుపాయింట్ బ్లాంక్ రేంజనేచెప్పొచ్చు (Point Blank range) పరిణామం అడుగబనిలేదు. పడిపోయిన ఎలుగు, ఆలజడిచెందిన డ్రయివర్ ఆనందంతో నేనూ మిగిలాం. ఆ రోజున నేనొక హీరోనయాను. జనం బ్రహ్మరథం పట్టారంటే నమ్మండి.

అడవిపంది

wild boar

దీనిని స్పార్టన్ వారియర్ అన్నారు అందరు వేటగాళ్లు. చిన్నా పెద్దా అన్ని అడవుల్లోను కన్పిస్తుంటాయి. మందలు మందలుగా తిరుగుతూ అడవి పల్లె వరినదాల్లోకూడా అవుపడుతుంటాయి. ఇవి పంటభూములకు చాలా వినాశకారులు. పంటను మేయుటమేగాక భూమినంతా తొక్కి పాడుచేసేస్తాయి. ఒకమారు మాగుడివద్ద ఒక దృశ్యాన్ని చూచాము. వరి బాగాపండింది. రేపు కోతకనుకున్నారు. మర్నాడుకోతకు మనుషులువెళితే ఒక్క వడ్లగింజ లేదక్కడ. భూమంతా దున్నినట్లుగా వుంది. ఇదంతా అడవిపందుల పని. ఇవి అపుడపుడు ఒకదానిమీద ఒకటి పడుకుని చిన్న గుట్టలా కన్పిస్తుంది. అడవులలో రాదచేసుకుంటూ తిరుగుతాయి.

అపుడపుడు మందలోంచి మగపంది ఒకటి వేరుపడి ఒంటరిగా స్వైర విహారంచేస్తూ విచ్చలవిడిగా తిరుగుతుంటుంది. దీన్నే ఒంటరిపంది అంటారు. ప్రమాదమంతా దీనితోనే. అమితబలశాలి, ధైర్యశాలి-గుర్ గుర్ మంటూ చప్పుడు చేసుకుంటూ ఎవరాగగలరు నాకెదురన్నట్లుగా ఎప్పుడూ యుద్ధోన్మాదంలో వుంటుంది (Always on war path) దీని ప్రత్యేకత. కయ్యానికి దిగిందా విజయమో వీరస్వర్గమో! పారిపోవటమంటూలేదు. ఇక చావుదెబ్బతిన్నా ప్రత్యర్థిని ఆఖరుదెబ్బకొట్టి మరీ చావాలని చూస్తుంది.

సుమారు 400 పౌన్ల బరువుండి 3½ అడుగులఎత్తువుంటుంది చర్మంక్రింద 3-4 అంగుళాల మందం కొవ్వు వుంటుంది. ఆ కొవ్వుతో కలసిన చర్మాన్ని "వారు" అంటారు. ఎంతోరుచి. పులికి చిరుతకు కోరలు గోళ్లు ఆయుధాలైతే అడవిపందికి నోటికి ఇరువక్కలావుండే అరంగుళాల కోరలు, వాటిని ఉపయోగించేదానికి బలిష్టమయిన మెడకండరాలూవి, కోరలను ఉపయోగించేవిధం బాగా తెలుసు. దెబ్బ కొట్టిందా చీల్చుకుపోవలసిందే. ఒట్టి కత్తికోరు. ఏ యితరజంతువు పొడాగిట్టదు. ఏనుగయినాసరే దీనిజోలికిరాదు. కయ్యానికి దిగిందా ప్రళయం తాండవించినట్లేను. ఇంతకన్నా మారణయంత్రం వుండబోదు. పులయినా చిరుతయినా దెబ్బతిన్నతర్వాత తప్పించుపోవాలని చూస్తాయి. ఇదిమాత్రం మీదపడి పగతీర్చుకోవాలని చూస్తుంది. వేటగానివునికి పసిగట్టిందా చిత్రహింసేను. అదృష్టవశాత్తు ఇది ప్రత్యర్థి ఎదురుగా నిలబడితేనే ఇదీ నిలబడుతుంది. అందకుండా పోయాడో వెళ్లిపోతుందేగాని వెనక్కి రాదు.

పంచాంగం

వృష్టి

సెప్టెంబరు 1 తేది మొదలు 14 తేది లోగా వృష్టి యోగము.

పుబ్బకార్తె

అగస్టు 31 తేది సూర్యోదయానికి ముందు 5-43 గం. మొదలు సెప్టెంబరు 13 తేది రాత్రి 11-59 గం. వరకు పుబ్బ కార్తెవుండును. వర్షం కురవవలసినయోగ మున్నది.

ముహూర్తములు

సెప్టెంబరు 4,7,8 తేదులు ముహూర్త దినములు.

సెప్టెంబరు తిథులు

3	శని	తదియ	ఉ. 9-44	గం.వ
4	ఆది	చవితి	మ. 11-46	గం.వ
5	సోమ	పంచమి	మ. 12-30	గం.వ
6	మంగళ	షష్ఠి	మ. 1-22	గం.వ
7	బుధ	సప్తమి	మ. 1-48	గం.వ
8	గురు	అష్టమి	మ. 1-44	గం.వ
9	శుక్ర	నవమి	మ. 1-23	గం.వ


—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

కావలి సబ్ కోర్టులో

E. P. 90 of 66. S. C. 28 of 66.
బొమ్మిన వెంకటసుబ్బయ్య —వాది.
కూరపాటి శేషయ్యనాయుడు—ప్రతివాది

ఈ నెంబరు ప్రతివాదిని అరెస్టుచేయించమని వాది దరఖాస్తు పెట్టినందుకు ప్రతివాదికి నోటీసు నిమిత్తం 21-9-66 తేదికి వాయిదా వేయబడివున్నది. ఆరోజు పగలు 11 గంటలకు ప్రతివాది తనకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

—వి. వి. సుబ్రహ్మణ్యం—అడ్వకేటు.



★ ★ ★ మా మద్రాసు సినివిలేఖరి ★ ★ ★

★ తెలుగురంగానికి కొత్త రచయిత
★ ఆడంబరంగా ఖడ్గతిక్కన ప్రారంభోత్సవం-తొలిరోజే నిర్మాణం
★ 'మూగజీవులు' కొత్తదనం- శ్రీమతి జి. వరలక్ష్మి దర్శకత్వం
★ నడుస్తున్న చిత్రాల తీరుతెన్నులు

తెలుగు చిత్రపరిశ్రమకొక కొత్త రచయిత

శ్రీ వేటూరి సుందరరామమూర్తి చక్కని కథకుడు, నవలాకారుడు, పత్రికా రచయిత. ఈయన లోగడ ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి మొదలైన పత్రికలలో పనిచేస్తూ సినిమా కలలుకనేవారు. ఈనాడు వారికల నిజమైంది. 1966 లో తెలుగు పరిశ్రమ కొత్త నటీనటులను ఎలా పరిచయం చేసిందో, కొత్తరచయితలను అలాగే పరిచయం చేస్తున్నది. ఈ యువరచయితకు అవకాశం కల్పించిన డైరెక్టరు శ్రీ అమంచర్ల శేషగిరిరావు కొత్త తారలను పరిచయం చేయడంవల్ల ఆ ఫలానివారికి గౌరవం వెంటనే దక్కుతుంది. రచయితలను, టెక్నీషియన్లను పరిచయంచేస్తే, అవకాశాలు కల్పిస్తే, వారు కృతజ్ఞులే.

జయ ప్రొడక్షన్సువారి 'విజయరాముడు' చిత్రానికి శ్రీ వేటూరి సుందరరామమూర్తి, కథ, సంభాషణలు వ్రాస్తున్నారు. డాక్టరు ఇ. అప్పారావు నిర్మాత. కాంతారావు, రాజశ్రీ, రాజనాల, ముక్కామల, బాలకృష్ణ, హేమలత నటీనటులుగాసుక ఇది జానపదచిత్రమని వేరే చెప్పనవసరంలేదు. సంగీతం: శ్రీ తాతినేని చలపతిరావు, డైరెక్టరు: శ్రీ అమంచర్ల, నిర్మాత: శ్రీ ఇ. అప్పారావు.

శ్రీ కమలా ఫిలిమ్స్ ఖడ్గతిక్కన ప్రారంభం

హైదరాబాదు సారథి స్టుడియోలో ఆగస్టు 15న మహా ఆడంబరంగా 'ఖడ్గతిక్కన' ప్రారంభోత్సవం జరిగింది. అందుకు కారణం కథ, అచ్చం తెలుగువారి కథ, చరిత్రాత్మక కథ కావడం, నిర్మాణం హైదరాబాదు కావడం, పౌరోహిత్యానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ చెంచురామానాయుడు వగైరా పెద్దలు పూనుకోవడం.


ఖడ్గతిక్కనకథను లోగడ శ్రీ ఆరుద్ర నాటకంగావ్రాసి ఆడించారు. ఈ ప్రారంభోత్సవసందర్భంలో శ్రీ ఆరుద్ర ప్రసంగిస్తూ, ఖడ్గతిక్కన వైశిష్ట్యాన్ని వక్కాణించారు. ఇలాంటి చరిత్రాత్మకచిత్రనిర్మాణానికి ప్రభుత్వంసహకరించాలని ఒకసూచన చేశారు. ఒక దేశచరిత్ర సామాన్యప్రజలకు బాగా పట్టాలంటే, దాన్ని తెరకెక్కించడం అవసరమే శ్రీ ఆరుద్ర అన్నట్లు.

సాంకేతికబృందానికి, వచ్చినవారికి నిర్మాత పి. బాబా పూలమాలలువేసి సత్కరించారు. అప్పటికప్పుడే 250 మీటర్ల చిత్రాన్నిషూట్‌చేశారు డైరెక్టర్ శ్రీ రాజనీదు. ఆనాటి సెట్‌పనిలో శ్రీ నాగేశ్వరరావు, జగ్గయ్య, రేలంగి పాల్గొన్నారు.

శ్రీమతి జి. వరలక్ష్మి దర్శకత్వంలో 'మూగజీవులు'

జి. వరలక్ష్మి పేరుచెబితే ఒకనాటి దీక్ష, ద్రోహి మొదలైన చిత్రాలు కళ్లకు కనిపిస్తాయి. ఆమె సామర్థ్యం బహుకార్యసాధకం. నటనలో, జీవితంలోను చేవతేరి రాటుతేలిన నారి. చంద్రశేఖర ఫిలిమ్స్ వారి సాంఘిక చిత్రం 'మూగజీవులు'కు శ్రీమతి జి. వరలక్ష్మి దర్శకత్వం ఒక కొత్తదనం.

ఇందులో ప్రసన్నలక్ష్మి అనే నరి పాత కొత్త తారను, నరికొత్త పాతతారగా పరిచయం చేస్తుంది. ఈ ప్రసన్నలక్ష్మి లోగడ అనేక చిత్రాలలో రత్నగా తెలుగుప్రేక్షకులకు ప్రత్యక్షమైనదే. అందునా ఆమె జి. వరలక్ష్మి అక్కగారి సొంతకూతురు; లేదా స్వంత అక్క సుందరమ్మ కన్నకూతురు. ఆమె ప్రక్కన రాజకుమార్ ధైర్యంగానే నటించగలడని తెలుస్తున్నది.




'ఆస్తిపరులు' లో నాగేశ్వరరావు

నడుస్తున్న చిత్రాల తీరుతెన్నులు

విజయలక్ష్మి పిక్చర్సువారు 'జేమ్స్ బాండు'చిత్రాలను కాపీకొట్టి, లేదా ఆరుద్రగారిచేత కాపీ చేయించి, ఫక్తు ఇంగ్లీషు డిటెక్టివు చిత్రం స్టైలులో తెలుగులో నిర్మించిన 'గూఢచారి 116' అత్యద్భుతంగా విజయం పొందుతుందని కన్న కలలు, కలవరింతలే అయినాయి. డూండీ, సహాతాలవ్యవహారం 'మమ్ము ముట్టుకోకుహ మాలకాకి' అన్నట్టు ఉంటుంది. వారికి పత్రికలు అవసరంలేదు పత్రికల్లో ప్రచారం కావాలి. వారి బొమ్మలు పత్రికలలో అచ్చుకావాలి. ఆ పత్రికలకు వారి సహాయం ఉండదు. ఏ మహానటుడినుండి నేర్చుకున్నారో!

'వీర అభిమన్యు' తో కళ్ళు తెరుస్తారనుకున్న డూండీ, సహాతాలకు మరోగట్టి దెబ్బ తగిలింది. ఈ చిత్రంలో ఇలాంటి అందని, పొందని కథని తెరకెక్కిస్తే తెలుగు ప్రేక్షకులు సహించరు, భరించరు అని తెలిసే వచ్చింది. డబ్బుబాగా సంపాయించేసరికి ఇలాగేవుంటాయి ఊహలు.

—కొరవ 10 వ పేజీలో



పి. మేఘనాథ్ — మైపాడు

ప్ర: ప్రేమించినస్త్రీని మరువలేడు పురుషుడు. స్త్రీనిమరువలేనికారణం అతనిలోని బలహీనత అంటారు నిజమేనా?

జ: ప్రేమించి, మనసిచ్చిన మగవానిని మరువలేనిది మగవానిపిదైనా, బలహీనతకాదు-మమతానుబంధం.

> గమనిక
>
> ప్రశ్నలను
>
> ఈ క్రింది చిరునామాకు పంపండి:
>
> యామినీదేవి,
>
> C/o కార్యరి,
>
> 12 బి. సుబ్బారెడ్డి స్ట్రీటు,
>
> వెస్టు మాంబళం,
>
> మద్రాసు-33

వై. శేషయ్య — బుచ్చిరెడ్డిపాళెం

ప్ర: మీరుచూచిన చిత్రాలపై ప్రచురించే వివరణ విమర్శగానీ, సమీక్ష కాదన్నారు. సమీక్షకు, విమర్శకు తేడా ఏమిటి?

జ: అవగుణాలను సుగుణాలుగా వర్ణించడం పొగడ్త. చిత్రంలోని బాగోగుల్ని యధాతథంగాపరిశీలించి, భయపడకుండా ఖండించడం, ఏదో ఆశించి లొంగిపోకపోవడం విమర్శ. విమర్శించడానికి చిత్రనిర్మాణంలోని మెలకువలు, నటనతో పరిచయం, సాంకేతికపరిజ్ఞానం అవసరం. సమీక్ష కేవలం ఒకప్రేక్షకుడుగాచూచి అభినందించడం అవుతుంది.

పి. ఆంజనేయప్రభు — నెల్లూరు

ప్ర: ఇక తియబోయేచిత్రాలన్నిటిలో కొత్త వారినే తీసుకుంటుంటే?

జ: పౌరగానూ తీయవచ్చు, కొత్తదనమూ చూపవచ్చు. చూచినముఖాల్నే అన్ని థియేటర్లలోచూడడం విసుగుకాదా!

ఒక విద్యార్థిని — గూడూరు

ప్ర: మావూరి విద్యార్థినులను టీచర్లు, ఆడటీచర్లు మగపిల్లలను ప్రేమిస్తున్నారు. అయ్యవార్లు ఆడపిల్లల్ని మరదళ్లుగా చూస్తున్నారు. నాకూ అలాంటి వ్యవహారం....

జ: తగిలిందా! స్కూలు ఆవరణలో కాకుండా, ఇళ్లదగ్గర వ్యవహారంజరిపి పెద్దల అంగీకారంపొందితేసరి-'మనసేమందిరం'. విద్యాలయాలు ప్రేమాలయాలుకాదు.

సి. రాజేశ్వరరావు — కావలి

ప్ర: సాహిత్యాన్ని, సంఘాన్ని సాధిందాలని తృష్ణగావుంది-

జ: భేష్! మంచిముహూర్తంచూచి ప్రారంభించండి.

సి. రాజశ్రీ — కావలి

ప్ర: మరచిపోదామన్నా మరపు రావడంలేదు. ఎప్పటిదో ఈ పిడనిబంధం.... దీనిని ఏమని పిలవవచ్చు?

జ: దానినే పైత్యం అని పిలుస్తారు. ఇంకా హైస్కూలుదాటలేదు- ఇలాంటి పున్నాదము మంచిదికాదు. రాజశ్రీఅన్నా, రాజేశ్వరరావుఅన్నా ఒక్క రేగదా! ఇదొకపైత్యమా!

ఎస్. శాంత — నెల్లూరు

ప్ర: స్క్రీన్‌ప్లే అనగా ఏమిటి?

జ: ఒకసినిమాకథ, కథలో సన్నివేశాలు, సన్నివేశాలలో డైలాగులు పొదువుకుంటూ, ఏ వేషాలు ఎలా ఏ వాతావరణంలో, ఏ యాక్షన్లో, ఏవి హంగులతోక్రియాలో – అన్నివివరాలు ముందుగానే కాగితంపై వ్రాసుకోవడం. అంటే దర్శకుని మనోనేత్రంముందు కనిపించే ప్రతిదృశ్యంయొక్క పూర్తి వివరణ.

ఎస్. షీలా — నెల్లూరు

ప్ర: అవదలోకూడా ఆదుకోకుండా, ఉపకారానికి అపకారంతలపెట్టే మనుష్యులు ఎలాంటివారు?

జ: వారు యెవ్వరితైనా రాజకీయనాయకులో, సినిమావారో అవుతారు. ఐనా ఎప్పుడో ఆటదక లుగుతుందనీ, అప్పుడు ఆదుకుంటారనే ఆశతో నే సాయంచేశారా? చేసినప్పుడు లోకంలో విలువలు మారిపోవడంలేదా? అంత మందివారు లేరనికాదు.

రామరాజరత్నం — గూడూరు

ప్ర: 'సహనవతీరచ్చేద అపూర్వదింతామణి'

—కొరవ 10 వ పేజీలో

వేలం ప్రకటన

* * *

గుంటూరు సబ్ కోర్టులో

E. P. No. 346 of 1964.

O. S. No. 6 of 1966.
(విజయవాడ సబ్‌కోర్టు ఫైలు)

భగవానాదాస్ అత్మారిసింగు —డి. హో.
(1) వల్లూరు పూర్ణచంద్రరావు (2) పిడికిటి నారాయణమూర్తి —జె. డెటర్లు.

పై నెంబరు 2-వ ప్రతివాది పిడికిటి నారాయణమూర్తికి సంపూర్ణ హక్కు భుక్తములుగల యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారు 10-10-66 తేదిన బహిరంగముగా వేలమువేయుదురు.

యజాకంట్రెన్సు నర్టిఫికెట్టు దాఖలా అన్యాక్రాంతములు అన్ని తీరిపోయినవి.

షెడ్యూలు:-

గుంటూరు డిస్ట్రిక్టు మంగళగిరి సబు డిస్ట్రిక్టు ఇలాకా, గుండిమెడ గ్రామంలోని 2-వ ప్రతివాది ఆస్తివివరము:-

(1)	డి. నె.	235/2 రు,	య 0-67 ట్లు
(2)	,,	235/1-Aరు,	య 0-35 ట్లు
(3)	,,	235/3 రు,	య 0-60 ట్లు
(4)	,,	235/4 రు,	య 0-52 ట్లు
(5)	,,	236/3 రు,	య 0-53 ట్లు
(6)	,,	236/2 రు,	య 0-49 ట్లు
(7)	,,	236/1 రు,	య 0-45 ట్లు
(8)	,,	237/1 రు,	య 0-30 ట్లు
(9)	,,	237/2 రు,	య 0-72 ట్లు
(10)	,,	234/A-1రు	య 2-15 ట్లు

— వెరశి:- య 6-78 ట్లు

మింజామెరె య 4-54 సెంట్లు మాగాణి భూమికి హద్దులు:- [తూ] పిడికిటి సీతారామయ్య భూమి [ద] బొయి బుచ్చిరాల్వ తిరిగి [తూ] మోటబావి, బొయింటుదారి తిరిగి [ద] బొంక [ప] పచ్చి పుల్లాయ వగైరాల భూమి [ఉ] చెట్టి సుబ్బయ్య భూమి తిరిగి [ప] చెట్టి వెంకటేశ్వర్లు వగైరాల భూమి తిరిగి [ఉ] తురకా రామయ్య భూమి. యీ హద్దుల మధ్య య 4-54 సెంట్లు మాగాణిభూమి.

సర్కారుపాట రూ. 31,780/- లు.

—లక్కరాజు వెంకటహనుమంతరావు
డిక్రీహోల్డరు అడ్వకేటు.

కావలి సబు కోర్టులో

E. P. No. 230 of 1665.

S. C. No 46 of 1964.

వేముజాల శేషయ్య —వాది.
యజ్ఞావరపుల సుబ్బరాయుడు వగైరాలు — ప్రతివాదులు.

యీ క్రింద వుదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట 1-10-66 తేదిన బహిరంగమైన వేలం జరుగును. పాట పెట్టదలచినవారు పాడుకోవచ్చును. ఆఖరుపాటమీద పాట తెగగొట్టబడును.

ఆస్తి షెడ్యూలు:-

కోవూరు తాలూకా, పడుగుపాడు పంచాయతీ యేరియాలో చేరిన పడుగుపాడు గ్రామంలో ప్రతివాదులు తాలూకు యిండ్లు ఖాళీస్థలంకు హద్దులు:- [తూ] పారుదల కాల్వ [ద] కొమ్మలపూడి కృష్ణమ్మ ఖాళీస్థలం [ప] బ్యాంకురోడ్డు [ఉ] వి. కృష్ణమూర్తిగారి ఖాళీస్థలం. యీ హద్దులలోగల షుమారు 9 అంకణములు కట్టుబడిగలమిద్దెయిల్లున్నూ, వంటలు వగైరాలున్నూ, యింటికి అమర్చిన తలుపులు, ద్వారబంధనములు, కిటికీలు, ఇరమరలు, యింటి తాడుగుస్థలం, ఖాళీస్థలం షుమారు 20 అంకణములు.

డిక్రీహోల్డరు ధర రూ. 1000/- లు.
అమీనా ధర రూ. 3000/- లు.

— యం. కృష్ణమూర్తి.
వాది అడ్వకేటు - కావలి.

కావలి మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

Sc. No. 225 of 1966.

కొండపల్లి వెంకటకోటింగం — వాది.

(1) బుడంగుంట్ల కోటయ్య S/o కోటయ్య (2) బుడంగుంట్ల రామవులు S/o కోటయ్య - యిద్దరు సాకిణ - వేములపాడు, కనిగిరి తా॥ అనేవార్లకు —ప్రతివాదులు.

నోటీసు:- ఈ నెంబరున వాది దావా ప్రాంశరీనోటు బాలాకు అసలు ఫాయిదాలు రాబట్టుకొనుటకు మీ మీద దావాచేసి యున్నాడు. మీకు నోటీసునిమిత్తం 21-9-66 తేదికి వాయిదావేసినారు. వాయిదారోజున పై కోర్టుకు హాజరై మీకగల ఆక్షేపణలు తెలుపుకోవలయును.

— వై. జానకిరామయ్య. అడ్వకేటు.



కండల నొప్పులు పోగొట్టుకోండి ఇదిగో

అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. త్వరగా నమ్మకంగా నివారణ కలిగిస్తుంది. అతి కొంచెము వాడవలసి ఉంటటంచేత ఒకే సీసా నెలం పాటు వస్తుంది. 70 ఏళ్ళు పేరు గడించిన అమృతాంజన్ బెణుకులకు, తలనొప్పికి, గుండె జలుబుకు, ఇతర బాధలు, జలుబుకు మరియు నొప్పులకు అమోఘమైనది.

గాలిమార్పు, విశ్వతీవితంలో కావ్రశయాల నొప్పులను, జలుబులను ఇతర బాధలను కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా • అట్ట పెట్టెలో వస్తోంది. సీసా 'అయా'కావ్‌తో పెడ వేయబడి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్

మద్రాసు బొంబాయి . కలకత్తా . ఢిల్లీ

మీరు ప్రతి నిత్యమూ నమ్మకంగా వాడతగినది

నేషనల్ కాఫీపొడి వక్కపొడి

అన్నిషాపులలోను లభించును.

* * *

నేషనల్ కాఫీ వర్క్స్,

స్టోన్‌హౌస్‌పేట-నెల్లూరు

త్వరపడండి

రూ. 16/ లకే రూ. 290/- ల స్టీలుబీరువా పొందండి.

నెలకు రూ. 16/- లు - 20 నెలలు 'డ్రా' మొదలు 9-9-66 తేది.

రావు అండ్ గుప్తా

(నెం. 4 రు, వి. సి. బిల్డింగ్సు)

Phone :: 421.

ట్రంకురోడ్డు — నెల్లూరు

రేపల్లె డి॥ ము॥ కోర్టులో

మచిలీపట్నం సబ్‌కోర్టు ఫైలు

O. S. 6 of 65. E. P. 342 of 66.

మల్లాద సుందరమ్మ —వాది.

పెనుమత్స సర్పరాజు — ప్రతివాది.

వాదితరపు షెడ్యూలు:-

గుంటూరు డి॥ మం తెనవారి పాలెం సబ్ డి॥ యిలాకా, నిజాంపట్నం గ్రామం లోని యీ నెంబరు డిక్రీ బాకీక్రింద జప్తు అయినట్టి వేలం కావలసిన ఆస్తివివరం:-

(1) నె. 1058 రు పట్టా దాఖలా డి॥ నెం. 252 రు, యె 15-19 సెంట్లు మెట్ట మాగాణి సర్కారు కిస్తుతు రు. 15,000/- వేలము వాయిదా 12-9-1966 తేది. అన్యాక్రాంతములు లేవు.

—వేదాంతం లక్ష్మీపతి అడ్వకేటు

తెనాలి ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. P. No. 20 of 1966

అక్కల శంభులింగం — పిటీషనరు.

లేటు అక్కల కనకమ్మ తాలూకు గుంటూరు డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులోని సేవింగ్సు బ్యాంకు అకౌంటు నె. 2663 రు క్రింద రు. 516/- లున్నూ, Fixed deposits Tel. A. 002847 నెంబరు, తే 25-11-1964 ది క్రింద రూ. 2120/- లున్నూ రాబట్టు కొనుటకు తనకు సక్సెషన్ సర్టిఫికెట్టు ఇప్పించమని దాఖలుచేసిన ఈ పిటీషనుకు ఆక్షేపణలు వున్నవారు పై కోర్టులో 14-9-66 తేదిన పగలు 10 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనియెడల వారి పరోక్షమందు ఉత్తర్వు చేయబడును.

—చిత్రపు సుబ్బారావుపంతులు. పిటీషనరు అడ్వకేటు.

కుష్టు-బొల్లి

సర్వమేహవ్యాధులకు దివ్యౌషధము.

రెడ్డి అండ్ కో., (Regd)

H. O

గోపాలపురం - తూ. గో. జిల్లా.

బ్రాంచి:

ట్రంకురోడ్డు—నెల్లూరు.

వేలుమొదలియార్ వక్కపొడివక్కన

చిత్ర జగత్

(9 వ పేజి కొరవ)

'హంతకులొస్తున్నారు జాగర్త'

ఎన్ని ట్విస్టులు వెదికినా అదృష్టం వుండాలి. పేరులోనే పెన్నిధివుంది. ఈ 'లొస్తున్నారు, జాగర్త' అని టైటిల్ పేరునే ఖాసీచేసిన పింజల సుబ్బారావు, ఎస్. కె. లాల్ ద్వయం చిత్రాన్ని ఖాసీ చేశారు. డైరెక్షన్ బావుందని లాల్ అన్నా, నాది బాగా అడిందని సుబ్బారావు అన్నా, నాడబ్బు నా కొస్తుందని డిస్ట్రిబ్యూటర్ కాలర్ ఎత్తినా, కడకు ప్రేక్షకుల అసంతృప్తిని మాత్రం మూరగొన్నది. ఈచిత్రం పరమార్థం ఏమిటో అంటున్నారు జనం.

భక్తపోతన అట్టర్ ఫ్లాప్

జి. రామినీడు హస్తముద్రలలో తయారైన భక్తపోతన చక్కనిఫ్లాప్; నిర్మాణకాలంలో నిర్మాత శ్రీ విశ్వేశ్వరరావు ఎంత గర్వంగా వుండేవారో, విడుదలైనాక ఆయన తన ఆఫీసుకే రాక పోవడంవల్ల తెలుస్తున్నది. వారంరోజుల పాటైనా జనాన్ని ఆకట్టుకోలేని చిత్రం తీసిన దర్శకుడు రామినీడు, రచయిత సముద్రాల నిమ్మళే.

నవయుగ నీడలో సారథీస్టుడియో

విజయవాడలోని 'నవయుగ' డిస్ట్రిబ్యూటర్స్ పార్ట్నర్ శ్రీ శ్రీనివాసరావు అధ్యర్యంలోకివచ్చిన హైదరాబాదు సారథీ స్టూడియో కొత్తఅందాల్ని సంతరించుకుని విస్తరిస్తోంది. ప్రభుత్వంయిచ్చిన అప్పుతో మరోఫ్లోర్ ఏర్పాటుచేస్తున్నారు. ఈకొత్త ఫ్లోర్ నవంబరునాటికి పూర్తిఅవుతుంది. బిడ్డతిక్కన షూటింగ్ దానిలోనే ఎక్కువ భాగం జరుగుతుంది.

బిడ్డతిక్కనలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య, హరనాద్, ఎస్. వి. రంగారావు, రేలంగి, ప్రభాకరరెడ్డి, జమున, హేమలత, జయంతి, గీతాంజలి నటిస్తారు. డైరెక్టర్ శ్రీ రామినీడు. రచన ఆరుద్ర. సంగీతం పూర్ణచంద్రరావు. నిర్మాత పి. బాబా.

మధు పిక్చర్స్‌వారి మూడవచిత్రం

శ్రీ విశలాదార్య దర్శకత్వంలో మధు పిక్చర్స్‌వారి కొత్త చిత్రానికి గతవారం విజయ - వాహినీస్టుడియోలో ప్రారంభోత్సవం జరిగింది. తొలిరోజు సెట్‌లో డాక్టర్ శివరామకృష్ణయ్య, రావి కొండలరావు, విజయసారథి, రామదాస్, కొత్తతార పద్మాంజలి పాల్గొన్నారు.

జగపతిపిక్చర్స్ అధినేత శ్రీ రాజేంద్రప్రసాద్ స్విచ్ ఆన్ చేశారు. ప్రక్కనే మరో పిక్చర్లో నటిస్తున్న రమణారెడ్డి, సుకన్య మేకప్‌లో వద్దారు చుట్టపుచూపుగా. వీటూరి, సినారే పాటలకు కోదండపాణి సంగీతం కూరాయింపు-పి. సుశీల, ఘంటసాల గాత్రాలు-కాంతారావు, కృష్ణకుమారిపై చిత్రీకరణా. స్వల్పవ్యవధిలో దీన్ని పూర్తి చేయాలనీ, నవయుగద్వారా విడుదల చేయడానికి అప్పుడే ఏర్పాట్లు జరిగి పోయాయి.

నటవర్గం: కాంతారావు, కృష్ణకుమారి, సంధ్యారాణి, సుకన్య, కృష్ణ, ధూళిపాళ, రమణారెడ్డి, రావికొండలరావు, శివరామకృష్ణయ్య, విజయసారథి, సత్యనారాయణ, కొత్తతార పద్మాంజలి.

క్రెడిట్స్: డైరెక్టర్: విశలాదార్య; సంభాషణలు: వీటూరి; సంగీతం: కోదండపాణి; పాటలు: సి. నా. రె, వీటూరి; నిర్మాత: పి. మల్లికార్జునరావు.

ఫ్లాష్ వార్తలు

ఎ. వి. ఎం. వారు తమిళంలో నిర్మించిన 'రాము' చిత్రం తెలుగులో నిర్మిస్తారట. శ్రీ నరసరాజు సంభాషణలు వ్రాస్తున్నారు. దీనికిమూలం 'దూర్ గగన్‌కీ ఛాయాఁ మేఁ'.

ఎల్. వి. ప్రసాద్ స్టూడియోకు స్థలం

బంజారాహిల్స్ ప్రాంతంలో శ్రీ ఎల్. వి. ప్రసాద్ నిర్మించే స్టూడియోకు ఆంధ్రప్రభుత్వం పది ఎకరాల స్థలం మంజూరు చేసింది. దీనికి లోగడ ప్రభుత్వం అయిదు లక్షల ఋణం యిచ్చింది. హైదరాబాదును మూవీఫిలిం నిర్మాణకేంద్రంగా చేయడానికి ఆంధ్రప్రభుత్వం చేస్తున్నకృషి యిది.

జమున వైవాహిక తొలి వార్షికోత్సవము

సినిమావాళ్ళు వీధిచేసినా విడ్డూరంగానే వుంటుంది. నిరుడు తన పెళ్లి జరిగిన రోజును రవీంద్రభారతిలో ఈ ఏడాది వార్షికోత్సవం జరుపుకున్నది. దీనికి మంత్రులు హాజరైనారు. అందరిముందు కొత్త పెళ్లి కూతురులాగా జమునమ్మ సిగ్గులు, సిగ్గులు ఒలకబోసింది.

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజి కొరవ)

లో అమె నరికింది 999 తలలేగా. దానికి సహస్రశిరచ్ఛేద అని పేరు ఎందుకువచ్చింది?

జ: వేయవ శిరస్సుకూడా ఛేదించాలన్నదే సంకల్పంగదా! వేయి కాలేదుకనకనే అది. వేయిశిరస్సులఖండిస్తే లభించేది చింతామణిఅన్న పుక్కిటిగాథలు ఎందుకు నమ్ముతారు!

చంద్రసేన అన్నారెడ్డిపాళెం

ప్ర: ఏమండీ! నన్ను మీరు ఎప్పుడైనా చూడాలా?

జ: ఆఁ ఆఁ చూడాను. మీరు అంత తెలుపు నలుపు కాని రంగు; సన్నగా, పొడవుగా, అందంగానే వుంటారుగా! ఓ అబ్బాయిని ప్రేమించారు. పోనీ అనుకుంటున్నారు. అతడు అపార్థంచేసుకుంటున్నాడు. ఇంకా....

మహమ్మద్‌బాషా వాకాడు

ప్ర: పాత 'భక్తపోతన'కు, కొత్త 'భక్తపోతన'కు తేడాఏమిటి?

జ: పాతది భక్తితోతీసింది. అది కళాఖండం. కొత్తది 'పాత'దానిపేరుపై డబ్బుకోసం తీసింది. దీనిలోవున్నది శృంగార శ్రీనాథం, భక్తపోతనకాదు

జనవాణి

(4 వ పేజి కొరవ)

వంతులు, విద్యాభిమానులైన దాతలు కంపసముద్రంవంటి సేవ గ్రామాలమీద అభిమానంచూపి, వున్నత విద్యావకాశాన్ని కలుగజేయవలసిందిగా ప్రార్థిస్తున్నాము. మా ఈ విజ్ఞప్తి ఉదారులైన సంపన్నుల హృదయాలను తాకగలదనే విశ్వసిస్తున్నాము.

కంపసముద్రం -నారపరెడ్డి ఓబులరెడ్డి సర్‌పంచ్

రాష్ట్ర కాంగ్రెసులో ముసలం

కాంగ్రెస్ పాలన పాప పరిహారార్థమా అన్నట్లు రాష్ట్ర కాంగ్రెసులో పుట్టిన ముసలం దినదినాభి వృద్ధి చెందుతున్నది. ఈ ముసలానికి మూలకారణం 1967 ఎన్నికల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి. ఇది నిస్వార్థచింతకాదు; తేల్చవలసినవారు ప్రజలు.

ఈ అధికార పెనుగులాటవల్ల కాంగ్రెస్ పరువు మంటకలసింది. కేంద్రంలో కూడా రాష్ట్రం పలుకుబడి సన్నగిలుతుంది. ఈ తగాదా ద్వారా రాష్ట్రానికిగాని, ప్రజలకుగాని సేవచేస్తున్నామనుకోవడం పొరపాటు. పరిస్థితి ఇంకా దిగజారకుండా కామరాజ్‌గారు సామరస్యానికి గట్టిగా ప్రయత్నించడం అవసరం. రాబోవు ఎన్నికలలో ఇరువర్గములు ఐక్యతతో పనిచేయకుంటే 1952 చరిత్ర పునరావృతం కాకమానదు. ఆరు మాసాలక్రితం ఆంధ్రలో కాంగ్రెస్‌కుఅడ్డులేదనుకున్నారు. ఇప్పుడు ఆంధ్రలో కాంగ్రెస్ పాలన ఆరు మాసాలే అనుకొనే విధంగా వ్యవహరిస్తున్నారు. భవిష్యత్తునుగూర్చి రెండు వర్గములవారు మనస్సుకు తెచ్చుకోవడం మంచిది; ఆలోచించడం అవసరం.

వెంకటగిరి —ఒక ఎం. ఏ.

పెన్న రైల్వే క్రాసింగు—అండర్ బ్రిడ్జి ఆవశ్యకత

నెల్లూరునుండి ఉత్తరము, పడమర ప్రాంతాలకువెళ్లే బస్సులు, బండ్లు, లారీలు, కార్లు పెన్నబ్రిడ్జి దాటిన వెంటనే రైల్వే లెవల్ క్రాసింగును దాటవలసివుంది. దూరప్రాంతాలైన కడప, కర్నూలు, అనంతపురం, విజయవాడ, శ్రీశైలం, ఒంగోలులకేగాక; ఆత్మకూరు, కోవూరు తాలూకాలలోని అనేకగ్రామాలకు బస్సులేకాక; లారీలు, బండ్లు, రిక్షాలుకూడా వందలాదిగా ఈ దారిన పోవలసివుంటుంది. రోజుకు ప్యాసింజరు రైళ్లుగాని, గూడ్సు బండ్లుగాని 35 కు పైగా ఈ లైనుమీద రాకపోకలు సాగిస్తుంటాయి.

రైల్వేలైనుమీద నడిచే రైళ్లసంఖ్య ఎక్కువ కాబట్టి, రోజులో ఎక్కువ సమయం గేట్లు మూసివేసి వుంటాయి కాబట్టి; రోడ్డు మీద రాకపోకలు నిల్చిపోతాయి. ఒక్కోసారి గంటసేపుకూడా గేట్లుతీయరు. రైల్వే క్రాసింగ్‌కు ఇటు అటు పర్లాంగు దూరం బస్సులు వగైరా వాహనాలు నిల్చిపోతుంటాయి. గేట్లు తీసినప్పుడు వృధా అయిన కాలాన్ని పూడ్చుకోవాలనే తాపత్రయంతో ఈ వాహనాలవారు వడే తొందరచూస్తే, ప్రమాదాలు తప్పవనిపిస్తుంది. ఈ రద్దీనుండి తప్పించుకోవడ మంటే పద్మవ్యూహంనుండి బయట పడడంగానే వుంటుంది.

నెల్లూరుకు ఎన్నో అత్యవసర పనులమీద, ముఖ్యంగా వైద్యానికి, చుట్టుపక్క గ్రామాలనుండి వచ్చేవారు వందలు వేలమందివుంటారు. ప్రమాదస్థితిలోవుండి, తక్షణం చికిత్స జరగవలసినప్పుడు, ఈ లెవల్ క్రాసింగుమూత ప్రాణాపాయకరంగా పరిణమిస్తుంది. కోర్టులు, ఆఫీసులు, రైళ్లకుపోయేవారి అవస్థలు, నష్టాలు చెప్పలవిలేదు.

ఇది జాతీయ రహదారులలోవున్న లెవల్‌క్రాసింగు. జిల్లాకేంద్రం రాకపోకలకు అయువుపట్టువంటిది. ఇలాంటి రహదారిమీదవున్న లెవల్‌క్రాసింగుకు అండర్ బ్రిడ్జికాని, ఓవర్‌బ్రిడ్జికాని నిర్మించడం అవసరం. జిల్లాపరిషత్తు, లేక పంచాయితీ సమితో ఈ విషయంలో చొరవదీసుకొని, కృషిచేసి, ప్రభుత్వంచేత ఈపని చేయించవలసిందిగా కోరుతున్నాము. పెన్నబ్రిడ్జి తీర్చిన ప్రయాణీకుల బాధలను, ఈ లెవల్ క్రాసింగు పునరుద్ధరిస్తున్నది.

దామరమడుగు —రాజారాం

ప్రకటన

* * *

నా కుమారుడు మురారిశెట్టి వెంకటసుబ్బయ్య చెడ్డమార్గములకులోనై అప్పులు చేయుచున్నాడు. కుటుంబఆస్తి నా స్వార్జితము. నా కుమారునికి అందులో యేలాటి హక్కులేదు. అతను చేయు అప్పులకు, కుటుంబ ఆస్తులను యే విధముగానైనను బద్ధగించటాలవు.

మురారిశెట్టి చెంచయ్యశెట్టి,

పెదపుత్తేడుగ్రామము.

ఆగస్టు 15

(5 వ పేజి తరువాత)

చిన్న టీ పార్టీచేసి, చిన్న సభ చేసివుంటే ఎంత బాగుండేది? చంద్రశేఖరరెడ్డిగారు ఇలాంటి రాజకీయాలనుకూడా కొంత వంట బట్టించుకోడం అవసరమే!

* * *

ఇక గ్రామాలలో స్వాతంత్ర్యదినోత్సవ సభలవార్తావళి సంక్షిప్తంగా నివేదిస్తాము— ఆలస్యానికి క్షమాపణకోరుతూ.

జలదంకి: జి. వ. హైస్కూలులో స్వాతంత్ర్యవీరుడైన సర్పంచ్ శ్రీ తిప్పారెడ్డి రామరెడ్డి అధ్యక్షతనజరిగిన సభలో ఉపాధ్యాయులు కె. జయరామరెడ్డి, బి. జ్వాలాపతిరావు, పి. రాజగోపాలరావు, కుమారి ఎ. సౌభాగ్యలక్ష్మిగారలు వుపన్యసించారు. హెడ్మాస్టరు శ్రీ సి. చక్రపాణి వందనసమర్పణంచేశారు.

— పి. మాలకొండయ్య

పొదలకూరు: సమితి కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీ కాకాణి రమణారెడ్డి జండా ఎగురవేసి సభకు అధ్యక్షత వహించారు. బి. డి. ఓ. శ్రీ వి. రాధాకృష్ణమూర్తి, మెడికల్‌ఆఫీసరు డాక్టరు సి. శేఖర్‌రెడ్డి, ఎస్. ఇ. ఓ. శ్రీ ఎం. వి. రమణయ్య వుపన్యసించారు. స్వాతంత్ర్య దినఫలంగా పిల్లలకు మిఠాయి పెట్టారు.

దాచూరు: హైస్కూలులో ప్రాథమిక పాఠశాలవారుకూడా హాజరై జరుపుకున్నారు. ఎలిమెంటరీస్కూలు హెడ్మాస్టరు శ్రీ రామలింగయ్య పతాకాన్ని ఆవిష్కరించగా, హైస్కూలు హెచ్. ఎం. శ్రీ టి. వి. సుబ్రహ్మణ్యం వుపన్యసించారు.

—కృష్ణయ్య

జయంపు: హైస్కూలులో కమిటీ అధ్యక్షుడు శ్రీ గూడూరు రాఘవరెడ్డి పతాకావిష్కరణం జరిపారు. సర్పంచ్ శ్రీ మల్లు రమణారెడ్డి అధ్యక్షించిన సభలో వుపాధ్యక్షుడు శ్రీ వి. రామచంద్రయ్య, విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడారు. హెడ్మాస్టరు శ్రీ ఎస్. ఓ. జాఫర్‌సాహెబు వందన సమర్పణంజేస్తూ కనీసవసతులైనా ఏర్పాటు చేయనిదే స్కూలును నడపడం కష్టమని, ఇప్పుడు మూడు క్లాసులు చెట్ల నీడన వుంటున్నవని, పూరిపాకలైనా వేయించవలసిందిగా విజ్ఞప్తిజేసి, కమిటీ అధ్యక్షుని నుండి వాగ్దానం పొందారు. శ్రీ మల్లు రమణారెడ్డి అచ్చటికప్పుడు 100లు విరాళమిచ్చారు. — గోపాలకృష్ణమూర్తి

పాకల: హైస్కూలు ఆవరణం అత్యంత రమ్యంగా అలంకరింపబడింది. యూనిఫారాలలో వచ్చిన విద్యార్థులు చూడ ముచ్చటగా వుండినారు. శ్రీ పూనూరు రమణారెడ్డి జండా నెగురవేశారు. పెద్ద వూరేగింపుజరిగింది. వుత్సవానంతరం ఏర్పాటైన సభకు సర్పంచ్ శ్రీ గోళ్ళమూడి కొండారెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థి సంఘాధ్యక్షుడు చిరంజీవి కె. రామరాఘవులు స్వాగతం పలికారు. విద్యార్థులైన ఆనందరావు, సోములు ప్రసంగించారు. పోటీలలో ఎజ. సరోజిని (9 వ తరగతి), జి. కాంతమ్మ (8 వ తరగతి), ఆర్. ఆనందరావు (9 వ తరగతి), పి. జె. ప్రభాకరరావు (9 వ తరగతి) బహుమతులు పొందారు. హెడ్మాస్టరు శ్రీ సి. వి. ఎస్. శర్మ ధన్యవాదములు చెప్పారు.

15 తేది గ్రామస్థులు పార్టీలు, పనులు మరచిపోయి ఆబాలగోపాలం ఈ కార్యక్రమంలో పాల్గొనడం పేర్కొనదగిన, ప్రశంసించదగిన విశేషం. హెడ్మాస్టరు శ్రీ శర్మ ముందురోజే ఇల్లిల్లుతిరిగి, అందరినీపిలిచి, ఈ వుత్సవాన్ని యింత విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం.

సైదాపురం: హైస్కూలులో డాక్టరు డి. అప్పారావు అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. శ్రీ ఇ. పి. నాగభూషణం సంఘ విద్రోహశక్తులకు దూరంగా వుండవలసిందిగా విద్యార్థులకు హితవుచెప్పారు. హెడ్మాస్టరు శ్రీ డి రామకృష్ణయ్య విద్యార్థులచేత దేశభక్తి ప్రతిజ్ఞ చేయించి, వందన సమర్పణ చేశారు.

—శ్రీధర్‌బాబు

వీరూరు: ఉన్నత పాఠశాలలో వయోవృద్ధులైన గ్రామ పెద్ద శ్రీ గొట్టిగుండాల వెంకటరామరెడ్డి పతాకోత్సవం జరుపగా; స్కూలుకమిటీ ప్రెసిడెంటు శ్రీ కొల్లి దశరథరామరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. జి. వేణుగోపాలరెడ్డి, జి. విశ్వనాథరావుగారలు వుపన్యసించారు. హెడ్మాస్టరు శ్రీ ఎం. రామరెడ్డి పాఠశాల భవన నిర్మాణానికి తోడ్పడవలసిందిగా గ్రామస్థులకు విజ్ఞప్తిజేశారు. శ్రీ వి. వెంకటేశ్వర్లు అభివందనములు తెల్పారు.

నలదలపూరు: జి. వ. హైస్కూలులో ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. కామేశ్వరరావు పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ సాంబశివరావు, శ్రీ కృష్ణమూర్తి వుపన్యసించారు.

చిన్నచెరుకూరు: హైస్కూలు, ఎలిమెంటరీస్కూలు ఉపాధ్యాయ, విద్యార్థి బృందం మహోల్లాసంగా స్వతంత్రదినం జరిపారు. గ్రామముఖంలోవున్న హైస్కూలు ఆవరణంలో సర్పంచ్ శ్రీ వేమారెడ్డి కోదండరామరెడ్డి జండా నెగురవేశారు. శ్రీ సి. జి. కృష్ణరావు వుపన్యసించారు. సాయంకాలం హాస్టలువద్ద సభ, వినోద కార్యక్రమాలు; నాటిక-ఏకపాత్రాభినయ ప్రదర్శనలు; బుర్రకథ, నృత్య విన్యాసాలు వుత్సాహంగా జరిగాయి.

— కె. వెంకటేశ్వర్లు.

లింగసముద్రం: జాతిపిత, స్వాతంత్ర్యప్రదాత బాపూజీ నిలువెత్తు విగ్రహానికి శ్రీ బి. కోటారెడ్డి అద్దరు మాలవేసి స్మరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అడపా వెంకటస్వామి పతాకావిష్కరణం జరిపారు తర్వాత జయ జయధ్వానాలతో వుత్సవము, పిల్లలకు తినుబండారాల పంపకము జరిగాయి.

తడ: ఉన్నత పాఠశాల కమిటీ అధ్యక్షుడు, సర్పంచ్ అయిన శ్రీ ఎ. వి. కృష్ణయ్య జండానెగురవేశారు. విద్యార్థులు, విద్యార్థినులు స్వాతంత్ర్యగీతాలు ఆలపించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎజ. నటరాజజ, పి. చెంచురామయ్య, టి. సుబ్రహ్మణ్యం, కె. సదాశివరావుగారలు ప్రసంగించారు.

కరటంపాడు: హైస్కూలు సారస్వతసంఘం ఆధ్వర్యాన జరిగింది. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వేమన పాపయ్య నాయుడు పతాకాన్ని ఆవిష్కరించారు. సభకు హెడ్మాస్టరు శ్రీ కె. హనుమంతరావు అధ్యక్షతవహించారు; పి. కృష్ణయ్య వందన సమర్పణం చేశారు.

చంద్రశేఖరపురం: హైస్కూలులో స్వతంత్రదినోత్సవసభ, వూరేగింపు జరిగాయి. హెడ్మాస్టరు శ్రీ టి. కనకేశ్వరరావు చక్కని ప్రసంగంచేశారు.

— షేక్ ఇస్మాయిల్

కోట: అల్లారెడ్డి వెంకటకృష్ణారెడ్డి జి. వ. హైస్కూలులో డాక్టరు కె. కొండారెడ్డిగారు పతాకావిష్కరణం జరిపారు. హెడ్మాస్టరు శ్రీ సి. రామమూర్తి అధ్యక్షతన సభజరిగింది. శ్రీయుతులు సి. వి. పురుషోత్తం, ఎ. రాజగోపాల్; చిరంజీవులు కె. సరోజ, జి. స్నేహలత, ఎం. వీరేశ్వరరావు, ఎజ. హరనాథరెడ్డి, బి. వెంకటరెడ్డి, సి. కోదండరామ్, ఎం. కోటయ్య, జి. జయరామయ్య వుపన్యసించారు.

పొదిలి: హైస్కూలులో సమితి అధ్యక్షుడు శ్రీ మొల్లల రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ సభలో బి. డి. ఓ. శ్రీ జి. రఘురాం వుపన్యసించారు. హెడ్మాస్టరు శ్రీ వై. రాధాకృష్ణశర్మ జండా నెగురవేశారు. కుమారి వెంపటి నాగేశ్వరి నృత్యం సదస్యుల మోదాన్ని పొందింది.

కనిగిరి: హయ్యర్ సెకండరీ స్కూలులో డాక్టరు సి. సుబ్బరాయుడు గారి అధ్యక్షతన సభజరిగింది. విద్యార్థులలో చిరంజీవి ఎజ. శేఖర్ ముచ్చటగా వుపన్యాసం చేశాడు. ఆటలపోటీలు జరిగాయి. నాగేశ్వరరావు అను విద్యార్థి పతకాన్ని పొందాడు.

—ఓలేటి రాధాకృష్ణమూర్తి.

కావలి సదస్సు

(4 వ పేజి తరువాత)

హాజరై, చర్చలలో పాల్గొన్నారు; తమ తమ అనుభవాలను వివరించారు. రైతు లెదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను చర్చించి, వాటి నివారణ మార్గాలలో చించి, ఎక్కువ ఫలితాన్నిచ్చే ధాన్యపు రకాలు సాగుచేయుటకు రైతులను ప్రోత్సహించి, అధికాహారోత్పత్తికి దోహదమివ్వడమే ఈ సదస్సు వుద్దేశ్యం.

కలెక్టరు శ్రీ మురళీధరరావుగారు విలువైన సలహాలనిచ్చారు. తైచుంగ్‌నేటివ్-1 వంటి విదేశీరకాలతో ఉగ్గులాడడంకంటే, వాటిని మన పరిస్థితులకు వాతావరణానికి అనుగుణంగా సమన్వయించి, కొత్తరకాలను తయారు చేయడం మంచిదని సూచించారు. వ్యవసాయ విస్తరణాధికారులు ఆఫీసుల్లో పడివుండకుండా, తమకాలంలో ఎక్కువభాగాన్ని పొలాలలో, రైతులమధ్య గడపాలని సలహాయిచ్చారు. ప్రతి పంచాయతీ సంవత్సరానికి 50 టన్నుల కంపోస్టునైనా తయారు చేయించాలన్నారు.

ఫీఫ్టుటాకో ఎక్స్‌పర్ట్ మాట్లాడుతూ కనిగిరి-కందుకూరు – కావలి-ఉదయగిరి తాలూకాలనుచేర్చి ప్రభుత్వం ఒక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని; దీని అసిస్టెంటు ప్రాజెక్టు ఆఫీసరు కనిగిరిలో వుంటాడని; ముగ్గురు అసిస్టెంట్లు మూడు తాలూకా కేంద్రాలలోను వుంటారని; సిగరెట్ పొగాకును ఈ సంవత్సరం 500 ఎకరాలలోను వచ్చే సంవత్సరం 5000 ఎకరాలలోను సాగు చేయించి, క్రమంగా విస్తరింపచేయ సంకల్పించామని వెల్లడించారు.

జిల్లా ఫుడ్‌కార్పొరేషన్ మేనేజరు శ్రీ షేక్ హుసేన్ తన అమెరికా అనుభవాలను వివరిస్తూ, అమెరికా వ్యవసాయాన్ని-మన వ్యవసాయంతో పోల్చుతూ, అది మన కెంతవరకు అనుసరణీయమో పరిశీలించాలన్నారు. మెట్ట పైర్లకు పొటాష్ ఎరువులను వుపయోగించినయెడల వాతావరణంలోని ఒడిదుడుకులకు పైర్లు తట్టుకొని నిల్వగలవని చెప్పారు.

నెల్లూరు అసిస్టెంటు రైస్‌స్పెషలిస్టు వుపన్యసిస్తూ నెల్లూరుజిల్లా కనువగు అత్యధిక దిగుబడినిచ్చు వరిరకం కొరకు పరిశోధన జరుగుతున్నదని; 6522 అనబడు దొంగనంబరును, తైచుంగ్‌నేటివ్-1 తో క్రాస్‌చేసి, సంకరజాతి విత్తనాన్ని సాధించుటకు నెల్లూరు పరిశోధనా స్థానంలోను వుత్సాహవంతులైన రైతుల వ్యవసాయ క్షేత్రాలలోను కృషిజరుగుతున్నదని; ఈ విషయంలో త్వరలో విజయం లభించగలదని ఆశిస్తున్నామని వెల్లడించారు.

కడప ప్రాంతీయ కంపోస్టు అధికారి ప్రసంగిస్తూ మన ప్రాంతంలో తయారు చేయబడిన కంపోస్టు నమూనాలు బాపట్ల కేంద్రంలో పరిశీలింపబడగా నత్రజని .37 మొదలు .87 శాతంవరకు వున్నట్లు తేలిందని, ఆ శాతాన్ని 1.5 నుండి 2.0 వరకు అభివృద్ధి చేయవలసిందిగా కోరారు.

జిల్లా సజ్జప్లమేటర్ స్పెషలిస్టు శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు ముఖ్యంగా ఎక్కువ దిగుబడినిచ్చు రకముల పథకం క్రింద మన జిల్లాకు హి. ఎస్. హెచ్-1 కి 280 ఎకరాలు, హెచ్. బి-1 కు 135 ఎకరాలు టార్గెట్ నిర్ణయించి వున్నారని, ఇందులో తయారయ్యే విత్తనం మనజిల్లావాడుకకే వినియోగించుకోవచ్చునని, పై విత్తనముల వుత్పత్తికి అవసరమైన అడమగ విత్తనములు వ్యవసాయశాఖ సరఫరా చేస్తుందని, దీనివల్ల ఎకరాకు రూ 2000 లు నికరాదాయం వస్తుందని, కావున ప్రయత్నించవలసిందిగా రైతులను కోరారు.

జిల్లా సస్యరక్షణాధికారి శ్రీ మాలె కొండయ్య తైచుంగ్, సంకరజాతి జొన్న సజ్జపైర్లనాశించు చీడలు, తెగుళ్ల (బ్లయిట్, గాల్‌ఫ్లయ్, లీఫ్‌ఓవర్) నివారణకు తీసుకోవలసిన చర్యలనుగూర్చి సమగ్రంగా వివరించారు. తైచుంగ్ నేటివ్-1 కు ప్రామార్ చల్లగూడదని, సెవిన్ 50% వుపయోగించాలని సలహాయిచ్చారు. జొన్నకు ఆశించు మోము పిప్పి నివారణకు పోరేట్, టిమ్మర్ అను క్రొత్తమందులను వుపయోగించమని చెప్పారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగావరిపైరుకు పెంటామిడ్‌బగ్ అనుపురుగు విశేషనష్టాన్ని కల్గిస్తున్నదని,దాని నిర్మూలనకు డెమిక్రాన్ 100% మందును ఒకచెంచా 20 గాలన్ల నీటిలో కలిపి చల్లవలసిందిగా సూచించారు.

శ్రీ అల్లూరు కోటారెడ్డి మాట్లాడుతూ సంకరజాతి జొన్న-సజ్జలలో మన జిల్లాకు నష్టమేమీలేదని; రసాయనికవుయెరువులు ఎక్కువకావాలనేది తప్ప మిగతా అన్ని విషయాల్లో వరిసేద్యంకన్న, వీటిసేద్యం సులభమని, లాభదాయకమని, పంటను సులభంగా అమ్ముకొనే వీలుంటుందని చెప్తూ సంకరజాతి జొన్న-సజ్జ సాగును బహుళవ్యాప్తికి తీసుకరావాలని కోరారు. తక్కువ విస్తీర్ణంలో సంకరజాతి సజ్జను సాగుచేయునపుడు కయ్యలకన్న, బోదెల మీద సాళ్లలో వేయడం మేలని, సాళ్లను తూర్పు పడమరలుగా వేసినయెడల సూర్యరశ్మి, గాలి బాగతగిలి, ఎక్కువపంట వచ్చుటకు దోహదకారిగా వుండగలదన్నారు. తడిపిడున్నుట,దుక్కిలో అమ్మోనియం ఫాస్ఫేటువేయుట,మిరపకువలె నారుమడిని తయారుచేయుట, 15 మొదలు 20 రోజుల నారును నాటుట, మరునాడు అంటుతడి వేయుట ముఖ్యమని శ్రీ కోటారెడ్డి వివరించారు.

కోటారెడ్డి తన వుపన్యాసాన్ని కొనసాగిస్తూ వ్యవసాయ పరికరాలకు సంబంధించి తానెరిగినప్పటినుండి మార్పే లేదన్నారు. భూసారపరీక్ష, మేలురకపు విత్తనాలను వాడుట, సంకరజాతి పైర్లు పెట్టుట మున్నగు అన్ని కార్యములకు ఒక గ్రామాన్ని ఎన్నుకొని, ఆదర్శంగా నిర్వహించడం మంచిదని సలహాయిచ్చారు. సంకరజాతి విత్తనాలు దొరకనప్పుడు అథమం మరుసటిసాలు (Generation) కు మాత్రం పండిన విత్తనాలను ఎందుకు వుపయోగించకూడదని శ్రీ కోటారెడ్డి నిపుణులను ప్రశ్నించారు.

శ్రీ ఎజ. శంకరయ్యగారు వుపన్యసిస్తూ వ్యవసాయశాఖ సిబ్బంది ఆచరణ యోగ్యమైన సలహాలనిచ్చి, క్రియాత్మకంగా సహాయపడితే అధికోత్పత్తి ఎంతైనా సాధ్యమని వెలిబుచ్చారు.

జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ బి. నరసారెడ్డి వ్యవసాయ విషయాలను ఎన్నో చెప్పి వందన సమర్పణం జేశారు.

మొత్తానికి కావలి సదస్సు విజయవంతమైంది. ఇలాంటి సదస్సు గ్రామీణప్రాంతాలలో రైతులమధ్య ఎక్కువగా జరిగితే ఎక్కువ ప్రయోజనాల్ని చేకూర్చగలవు.

—— —మా ప్ర వి.

నెల్లూరు ప్రిన్సిపల్ మునసబ్ మేజస్ట్రేటువారి కోర్టులో

S. C. S. No. 340 of 1966.

పుచ్చలపల్లి రామిరెడ్డి —వాది.

దండిగుంట లక్ష్మీనరసయ్యనాయుడు, నారికేళ్ళపల్లి —ప్రతివాది.

వాది, ప్రతివాదివలన ప్రాంశరీనోటు బాకీ రూ. 291-17 పై. రాబట్టుకొనుటకుగా దాఖలుచేసిన యీదావా ప్రతివాదికి నోటీసుకుగా 24-9-66 తేదికి వాయిదా వేయబడియున్నది. యీ దావాకు ప్రతివాదికి ఏదేని ఆక్షేపణ ఉన్నయెడల ఆరోజు పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—మేనకూరు మోహనరామరెడ్డి, వాది అడ్వకేటు.

తెనాలి డి॥ ము॥ కోర్టులో

E P. 38 of 66. O. S. 120 of 61.

పి. వి. రామానుజరెడ్డి —డిక్రీహోల్డరు.

బట్టా హుశేనసాబువగైరా— జె. డెట్టర్లు.

పై నెంబరు డిక్రీమొత్తమును రాబట్టుకొనుటకై వాది, ప్రతివాది బట్టా హుశేనసాబు తాః ఈ క్రింది ఆస్తిని పైకోర్టుద్వారా 8-9-66 తేదిన వేలము వేయబడును.

పత్తికొండ తాః, పత్తికొండ గ్రామము మండ్లోలు పేటలో కల్లుపెంటవీధిలో డోర్ నె. 28 రుగల యిల్లు: [తూ-ప] 9 గజములు [ఉ-ద] 7 గజములు. పడమర తలవాకిలి, వాకిలిముందువుండే మిద్దె పడసాలసహా:- [తూ] కొండ [ప] రస్తా [ఉ] కటారుకొండ కాజాహుసేన యిల్లు [ద] బయలు. ఈ మధ్యగలది.

—సర్కారుసవాలు రూ. 400/- లు.

—టి. కృష్ణమూర్తిరావు అడ్వకేటు.

తెనాలి డి॥ ము॥ కోర్టులో

O. S. 141 of 64. E P 206 of 66

The Tenali Municipal Council represented by its special officer and Secretary —D. H. R.

Dontaraju Seshagirirao—J.D.

పై నెంబరు డిక్రీబాకీ వసూలునిమిత్తం డిక్రీషెడ్యూలు దాఖలా డి. హో. కు వస్తు దార్లిగల ఈ దిగువ వుదహరించిన ఆస్తిని పై కోర్టువారు 24-10-66 తేదిన పగలు 11 గంటలకు బహిరంగముగా యేలము వేయబడును. షెడ్యూలు:-

గుంటూరు డిః తెనాలి సబు డి. తెనాలి టవున, కొత్తపేట, మోటువల్లివారి వీధిలో T. S. నె. 101 రు, వార్డు నె. 6 రు, బ్లాకు నె. 2 రులో మున్సిపల్ Asst నె. 8164 గల వేలము కావలసిన ఆస్తికి హద్దులు:- [తూ] మోటువల్లివారివీధి [ద] కర్ణపాలెం ఉపేంద్రరావు [ప] సంకా వీరసుబ్రహ్మణ్యం వగైరాల గూడౌన్ [ఉ] కోడూరు సుబ్బారావు. ఈ హద్దులమధ్య 1050 చ॥ అ॥ యిండ్ల స్థలమున్నూ, అందులోని బిల్డింగుతో సహా. సర్కారు పాట రూ. 6000/- లు.

—ఎల్. వి. ఎస్. హనుమంతరావు, డిక్రీహోల్డరు అడ్వకేటు.

తెనాలి డి॥ ము॥ కోర్టులో

O.S. 228 of 60 E. P. 217 of 66

The Tenali municipal Council represented by its Special officer and secretary—D.H.R.

Smt. Fathimabi —J D. R.

శ్రీమతి ఫతిమాబీగారికి - తెనాలి.

పై నెంబరున డిక్రీబాకీ వసూలునిమిత్తం డిక్రీ షెడ్యూలు దాఖలా డి. హో. కు వస్తు దార్లిగల ఆస్తిని వేలంనిమిత్తం పిటీషను దాఖలు చేసినందున ఈ విషయమై మీకు ఆక్షేపణ ఉన్నయెడల 27-9-66 తేదిన పగలు 11 గంటలకు ఖుద్దునగాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలయును.

—ఎల్. వి. ఎస్. హనుమంతరావు, డిక్రీహోల్డరు అడ్వకేటు.

పల్లెలు

(5 వ పేజి కొరవ)

మీద దాడిచేసి, 8 మంది స్త్రీలను అరెస్టు చేసి, 21 తేది వెంకటగిరికోర్టుకు హాజరు పెట్టారు.

27 తేది మీజారులో శ్రీ సుబ్రహ్మణ్యం రెడ్డిగారికి చెందిన 18 పుట్ల ధాన్యాన్ని సూళ్ళూరు పేట రైస్ కంపెనీవాళ్లకొని లారీమీద తోలుకొస్తుకుంటుంటే కోట పోలారులో ఒకరైతు అడ్డగించి, వాటిని నిలిపివేసి గూడూరు సబ్‌కలెక్టరుకు ఫోను చేయగా, పార్థసారధిగారు వచ్చి వాటిని స్వాధీనపరచుకొని, సూళ్ళూరుపేటలోని ఒక గిడ్డంగిలో నిల్వచేసి సీలువేసికొని మద్రాసుకు పోయారు. రైతు అడ్డగించి నప్పుడు ధాన్యం కొనుగోలు ఓచరు చూపారని; సబ్‌కలెక్టరుగారికికూడా కాళంగి రాజగోపాలు, ఆ రైస్ కంపెనీవాళ్ళు యధార్థం చెప్పారని; ధాన్యం అమ్మిన సుబ్రహ్మణ్యంరెడ్డిగారుకూడా తాను అమ్మింది వాస్తవమేనని, ఇంకా 10 పుట్లు కూడా వారికి ఇస్తానని స్టేట్‌మెంటు యిచ్చారని; ఏమిచేసినా ధాన్యం పట్టుకోవడం జరిగిందని తెలుస్తున్నది.

శ్రీనివాస రైస్‌కంపెనీవాళ్ళు రెండేళ్ల నుండి బియ్యం వ్యాపారంచేస్తుంటే,ఎవ్వరూ చెడ్డపేరు తెచ్చుకోలేదు. ఇప్పుడూ ఈ ధాన్యంకూడా దొంగతనంగా కొన్నది కాదు; లెక్కలోకి రానిదికాదు. ఓచరు చూపించినా, వాస్తవం చెప్పినా ఆ ధాన్యాన్ని పట్టుకోవడం ఆశ్చర్యం.

—మా. వి.

పొదిలి స్టేట్ బ్యాంకి

పొదిలిలో స్టేట్‌బ్యాంకిబ్రాంచి నెలకొల్ప బడి, అగస్టు 26 తేది కందుకూరు ఆర్. డి. ఓ. శ్రీ కె. సుబ్రహ్మణ్యేశ్వరరావు గారిచే ప్రారంభోత్సవం జరుపబడింది.

కనిగిరి స్టేట్‌బ్యాంకు ఏజంటు శ్రీ ఎస్. నాగనాథన్ అహూతులకు స్వాగతం చెప్పారు. పొదిలి ఏజంటు శ్రీ సుబ్రహ్మణ్యం వందన సమర్పణంచేస్తూ ఈ బ్రాంచి స్థాపనకు విశేషంగా కృషిచేసిన శ్రీ నాగనాథన్‌కు కృతజ్ఞత వెల్లడించారు.

ఈ సందర్భంలో అల్పాహార విందు కూడా జరిగింది. —ఒ. వి.

బూడిదలవాగు సభ

కోటమండలానికి బూడిదలవాగు గ్రామంలో నెలకొల్పిన ఏకోపాధ్యాయ పాఠశాలకు 28 తేది జి. వ. చేర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు.

ఇది కేవలం ఒకస్కూలు ప్రారంభోత్సవమైతే అంత విశేషంలేదు. ఈ సభలో స్థానిక రాజకీయాలు కాస్త ప్రస్తావనకు వచ్చాయి కాబట్టి, స్థానికంగా ఈవార్త కొంత ప్రాధాన్యం వహిస్తుంది.

ఈసభకు అధ్యక్షత వహించిన శ్రీ తిరుమూరు వెంకటరమణారెడ్డి (గంగన పాళెం) మాట్లాడుతూ ఇలా అన్నారు—''నేను ఇటీవల చంద్రశేఖర రెడ్డిగారికి దూరంగా వుండినది రాజకీయ కారణాలతో కాదు. ఏలాగైనా తూపిలి చెరువుకు ముక్తి కల్గించాలనే వుద్దేశ్యంతోనే. పైగా నేను చంద్రశేఖరరెడ్డిగారితోచెప్పి, వారి అనుమతి తీసుకొని తూపిలి చెరువుకొరకు ప్రత్యర్థి వర్గంతో కలిశాను. రాజకీయంగా చంద్రశేఖర రెడ్డిగారితో నాకెలాంటి విభేదాలులేవు. ఇప్పుడు తూపిలి చెరువు ముఖ్యమంత్రి చేతిలోపని. శ్రీ చంద్రశేఖర రెడ్డి ఫోనుచేస్తే పనిఅయిపోతుంది. చంద్రశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రికిచెప్పి తూపిలి చెరువుకు నీటివసతి కల్గించాలని కోరుతున్నాను. అందలమాల కాలువకు ఇంజన్లు పెట్టి కాలిరెడ్డిపాళెం, బుర్లావారిపాళెంలకు చెందిన పెద్దరైతులు నీరుతోడేస్తున్నారు. దానిని నివారించి అందలమాల రైతులకు న్యాయం కల్పించవలసిందిగాకూడా కోరుతున్నాను''

—ఇదీ రమణారెడ్డిగారి వుపన్యాసం. ఈ రమణారెడ్డి మొదట చంద్రశేఖరరెడ్డి అనుయాయుడు. మొదటంటే జిల్లా కాంగ్రెస్ విప్లవం వరకు అన్నమాట. తర్వాత అసంవారితోటే వుంటున్నాడు. అ వుండడం తూపిలి చెరువు కోసమేనని వారు చెప్తున్నారు. ఇప్పుడు ఆ చెరువుకోసమే, వి. సి. సుబ్బారెడ్డిగారినుండి ఇరిగేషన్ శాఖ పోయింది కాబట్టి, మళ్ళీ ముఖ్యమంత్రికి ముఖ్యుడైన చంద్రశేఖరరెడ్డిగారి దగ్గరకు చేరానంటున్నాడు. రమణారెడ్డి గారివైఖరి సహృదయంతో అర్థంచేసుకుంటే సముచితంగానేవుంది. కాని రాజకీయంగామాత్రం దీనినే అవకాశవాదం అంటారు. ఆ అవకాశవాదాన్ని అంతరంగికంగానే వుంచుకుంటే ఆక్షేపణలురావు; కాని ఈవిధంగా బయటపడితేనే చిక్కు! వ్రతంచెడినా ఫలితం దక్కితే సంతోషమే. కాని రమణారెడ్డిగారికి వ్రతమేమో చెడింది కాని (బాహ్యవైఖరులనుబట్టి), ఫలితం మాత్రం అందలేదు. అందువల్ల అధికారంతో పాటు మారడం నిరుపయోగమని, అందువల్ల పనులవుతాయనుకోవడం పొరపాటని రుజువవుతుంది. రమణారెడ్డిగారిని విమర్శించడం కాని, ఆక్షేపించడంకాని మా వుద్దేశ్యంకాదు. వాస్తవాన్ని వుల్లేఖించకుండా వుండలేక పోవడమే మాలోపం.

ఇక బూడిదలవాగు సభలో మిగతా ప్రసంగాలు—

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా మలబడి, మన నాయకులనుకునే వారిచేతకూడా చేయించుకోలేకపోయిన సమస్య తూపిలి చెరువు అని; అది ఫోనుచేస్తే అయ్యేది కాదని; రైతులందరూ ఒక రాయబారంగా పోయి చెప్పుకుంటే ముఖ్యమంత్రి తప్పక చేయగలడనే విశ్వాసం తనకుందని; హైదరాబాదుకు పోవుటకు సిద్ధం కావలసిందని కోరారు. తూపిలిచెరువు బాగుపడితే తనకంటే ముందు సంతోషించే వారు లేరనికూడా శ్రీ చంద్రశేఖరరెడ్డి గారన్నారు. అందలమాల రైతులకుకూడా న్యాయం కలగాలనే తాను కోరుతున్నానన్నారు. తనను అపార్థం చేసుకోవద్దని, దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తిచేశారు. గంగనపాళెం, వాలమేడు గ్రామాలకు విద్యుచ్ఛక్తి మంజూరైనదని, కొండూరుకు కూడా పరిశీలన జరుగుతున్నదని శ్రీ చంద్రశేఖరరెడ్డి వెల్లడించారు.

శ్రీయుతులు నల్లపరెడ్డిశ్రీనివాసులురెడ్డి, కొండూరు సర్‌పంచ్ శ్రీ పెళ్ళూరు సుందరరామరెడ్డి, వాలమేడు ప్రెసిడెంటు శ్రీ యరగాటువల్లి కృష్ణారెడ్డి, పిసిసి సభ్యుడు శ్రీ తూపిలి రామరాఘవరెడ్డిగారలు వుపన్యసించారు. గ్రామస్తుల పక్షంగా శ్రీ రాధాకృష్ణారెడ్డి ధన్యవాదములు చెప్పారు.

—ఒ. వి.

కోట ఔదార్యం

సమితి కేంద్రంగా కోట హైకోర్టు తీర్పుతో ధృవపడిపోయినందున, సమితి కార్యాలయ, సిబ్బందివసతిగృహాలనిర్మాణ ప్రయత్నం చురుగ్గా జరుగుతున్నది. దీనికిగా విద్యానగర్—కోటమధ్యలో మూడెకరాల భూమిని శ్రీ అల్లారెడ్డి శ్యామసుందర రెడ్డిగారు వుచితంగా యిచ్చారు. ఈ భూదానం తన పినతండ్రి స్వర్గీయ అల్లారెడ్డి రాధాకృష్ణారెడ్డిగారి జ్ఞాపకార్థం చేశారుకాబట్టి, ఈ ప్రదేశానికి 'రాధాకృష్ణనగర్' అని పేరుపెట్టుటకు సమితి అధికారులు నిర్ణయించుకున్నారు.

శ్యామసుందరరెడ్డిగారు మూడెకరాలు భూదానం చేయడమేకాక; కోట గరల్స్ హైస్కూలుకు పదివేల రూపాయల విరాళంకూడా వాగ్దానం చేశారట. శ్యామసుందరరెడ్డిగారి విశాలహృదయ బిహిత ఔదార్యానికి అభినందనలు తెల్పుతున్నాము.

—మా. వి.

కలిచేడు నీటికఱవు

కరవులో అధిమాసమన్నట్లుగావుంది కలిచేడు మంచినీటిసమస్య. ఏ సంవత్సరమూ ఎరుగని నీటికఱవు ఈసిడు ఏర్పడింది. గ్రామానికంతా మూడు బావులు ఆధారమైతే అందులో ఒకటి కూలిపోయింది, ఇంకొటి ఎండిపోయింది;మూడవది ఎంతమందికి చాలుతుంది? హాస్టలు పిల్లలు తదితరులు రెండు మూడు రోజుల కొకసారికూడా స్నానం చేయలేకున్నారు. ఉపాధ్యాయులు దురవస్థల పాలవుతున్నారు. గ్రామంలో ఒకటి రెండు చోట్ల మంచినీటివసదే ప్రదేశాలున్నాయట. ప్రభుత్వం సహాయపడి త్రవ్విస్తే రెండవ ఎండలకాలంలోనైనా ఇబ్బందిలేకుండా పోతుంది; లేకుంటే కలిచేడు గ్రామస్తుల గతి దుర్గతే!

ఒక హృదయవిదారమైన విషయం: నిన్న మొన్నటివరకు మలవిసర్జన శుద్ధికార్యక్రమాలకు వుపయోగింపబడుతుండిన నాగవుగుంటనీరు ఇప్పుడు వాడుకనీరుగా వుపయోగిస్తున్నారు. అంటువ్యాధులు రాకుండా ఎట్లావుంటాయి? మందులో మాకులోకొట్టి ఆ గుంటలోని నీటిని శుభ్రపరిపించవలసిందిగా కోరుతున్నాను.

—— —ఒ. వి.

లోకసంచారి

(3 వ పేజి కొరవ)

గుర్రు రష్యా మీద తనకు వున్నప్పటికీ, చుట్టుపట్ల రేవుల, దీవుల ప్రాంతాలలో జలపుష్పాల సేకరణలో ఉభయరాజ్యాలు తమ గంగాపుత్రులకు రక్షణనిచ్చే ఒప్పందానికి జపాన్ సిద్ధమైనది.

వీత్‌నాం పరిష్కారానికి ఆసియా దేశాల సభను రప్పించమని జపాన్ కోరింది. అమెరికా దానిని అంగీకరించింది. రష్యాకూడా అంగీకరిస్తే మంచిదని అంటున్నారు. ఇదిగాక, మలేషియా, ఫిలిప్పైన్స్, తాయ్‌లాండ్ సీమలద్వారా జరిగే శాంతి ప్రయత్నానికి జపాన్ ఆశీస్సులిచ్చింది. (మలేషియా మనపట్ల స్నేహాన్ని, చైనా-పాక్‌సీమలపట్ల బద్ధ విరోధాన్ని ప్రకటిస్తూవున్నా, మలేషియా బలపరచిన శాంతి యత్నానికి మనం తోడ్పాటునివ్వక వెంగళప్పలమైనాము. మన రాజనీతి విశారదత్వానికి ఇదొక దృష్టాంతం కాబోలు).

చైనా అణుశస్త్ర సంపాదనకు జపాన్ జవాబుచెప్పదలచింది. రహస్యంగా తానొక అణుశస్త్ర రాజ్యం కావలెనని సంకల్పించింది; చర్యకూడా ఆరంభమైనట్లే. అవి వేరే మహాశయులైన అమెరికన్ వృత్తాంతశేఖరులు కొందరు దీనిని వేనోళ్ళచాటడం ఆరంభించేసరికి, 'అబ్బే! అదంతాహుళక్కి!' అని జపాన్ ప్రభుత్వం బహిరంగాంగా మాత్రం ప్రకటించింది.

మొత్తాన మనదేశానికి, అలీన విధానాన్ని చాకచక్యంతో నడిపినందువలన రావలసిన మహోన్నత స్థితి జపానుకు దక్కింది. అమెరికా — రష్యాలకు మనం వంతెనకాగల మహదవకాశాన్ని మనం జారవిడచినాము. అలీనవిధానంలేకుండానే జపాన్ వంతెన వేసింది. చరిత్ర దానికి అనుకూలించింది. స్వయంశక్తి, సమయ సందర్భశుద్ధిగల రాజనీతిచతురత సాయపడినది.

దీని గుణపాఠం: ఏవిధానం అవలంబించినా శక్తిగలవాడు ప్రతిభను వినియోగించి పైకిరాగలడు.

——

కాలం... కాలం...

శ్రీకృష్ణమూర్తి

(3 వ పేజి కొరవ)

ప్రభుత్వాభిప్రాయంలో కాశ్మీర్ విషయంలో నేరం లేనేలేదని చెప్పడంలో అర్థమేమిటి? దడవస్తే వున్న మతికాస్తా పోయిందట!

——

ఈరోజు విశేషాలు

(మొదటిపేజీకొరవ)

పిండాలని ముఖ్యమంత్రి చాలావట్టుదలగావున్నాడు. కాని అంతా కామరాజ్ చేతిలోవున్నది.

♣ పిసిసి సభ్యుల్లెవలనుగూర్చిన ఆక్షేపణలను సాదిక్‌అలీ పరిశీలనచేసినా వాటిపై తీర్పు కామరాజుగారే ఇస్తారట. అందువల్ల కామరాజ్ ఢిల్లీకి చేరినతర్వాతగాని పరిష్కారమూ తేలదు.

——

రెండు దున్నపోతుల పోబడి

రెండు గొర్ర దున్నపోతులు తప్పించుకొనివచ్చి నాలుగు మాసములనుండి మా వద్ద నున్నవి. స్వంతదారులు క్రింది అడ్రస్ వారిని కలుసుకొని తోలుకొనిపోవలసినది

ఒలిపి చిన్నయ్య,

ఈదగాలిపోస్టు,

నెల్లూరు తా॥ (నెల్లూరుజిల్లా.)

జీవమిత్ర

ఇది పాలమిస్రి; సఫేదమిస్రి; రూమమస్తికి అనేక మూలికలతో తయారుచేయబడినది. ఇది విడువక మూడు డబ్బీలు సేవించవలెను. నరముల బలహీనత, దుర్బలత్వము,పాలుమాలిక, నిస్సారక, నిసత్తువ, రక్తక్షీణత, అహారము జీర్ణముగాక యుండుట; విరేచన బద్ధకము మొదలగునని హరించి, శరీరమునకు మంచి బలము కల్గించును. 20 తుం డబ్బి 1-కి రు. 5/-

యన్. వి. శాస్త్రి అండ్ సన్సు,

ముప్పవరం పోస్టు - నెల్లూరుజిల్లా.



సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

విజయవాడ—సికిందరాబాదు—మధుర, బరహంపురం—బెంగుళూరు.

నెల్లూరు అడిషనల్ సబ్ కోర్టులో

ఈ. పి. నెం. 72 / 1965 రు.

అసలు దావా నెం. 69 / 1962 రు.

ఇండియన్ బ్యాంకి లిమిటెడ్ .... —పిటీషనరు.

కె. శ్రీనివాసాచారి వగైరాలు .... —రెస్పాండెంట్లు.

యీ నెంబరు డిక్రి బాకీగాను రెస్పాండెంట్లు అడుమానముంచిన యీ దిగువ స్థిరాస్తిని 5-9-66తేదిన పగలు 11 గం॥ నుండి పై కోర్టువద్ద వేలము వేయబడును.

(1) నెల్లూరు నవాబుపేట వార్డు నె. 2 రు, డోర్ నెం. 18 రు గల 32 అంకణముల మిద్దెయిల్లు - 50 అంకణముల ఖాళీస్థలం.

పిటీషనరు ధర రూ. 20,000/- లు.

అమీనా ధర రూ. 40,000/- లు.

(2) నెల్లూరు నవాబుపేట తడికలబజారు వార్డు నెం. 4 రు, డోర్ నెం. 93 రు గల 12 అంకణముల మిద్దెయిల్లు - 25 అంకణముల ఖాళీస్థలం.

పిటీషనరు ధర రూ. 15,000/- లు.

అమీనా ధర రూ. 35,000/- లు.

—మేనకూరు ఆదిశేషారెడ్డి, పిటీషనరు అడ్వకేటు.

క్రొత్త క్రొత్త రకాలు!

కంచి	సాదా రవికెయా
ధర్మవరం	2×2 డిజైన్ వాయిల్సు
బెనారస్	గ్లామర్ క్రేప్ శారీస్
బెంగుళూరు	క్రిస్టల్ వాయిల్ ప్రింట్సు

టెర్లిన్ సూటింగ్సు

2X2 కోటింగ్సు

టెరికాట్సు - టెరీవూల్సు

ఎన్నెన్నోరకాలు — ఏవేవో డిజైన్లు

శ్రీ

సీతాలక్ష్మి హాల్

ట్రంకురోడ్డు (Tel: 568) నెల్లూరు.

Edited, Printed and Published dy N. Sree Ramamurthy at The Zamin Ryot Fress, 170, Thipparajuvari Street, Nellore, (A. P.)